ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం  fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 15 పేజీలు: 8+16 వెల: 6.50

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు..! 5లో

కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

## ప్రతి హామీని విధిగా అమలు చేస్తాం

### ఎవరికీ ఎటువంటి అపోహలూ వద్దు: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని విధిగా అమలు చేసి తీరతామని ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదని, తమకు చిత్తశుద్ధి ఉందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ చర్చ సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ సభ్యుల అనుమానాలను నివృత్తి చేస్తూ తాము అధికారంలోకి వచ్చిన మూడో రోజునే హామీలను ఎందుకు అమలు చేయలేదని అడగడం సరికాదని, వారికి ఆ అర్హత లేదన్నారు. ప్రజలకు ఏం చేయవద్దనే విధంగా బిఆర్ఎస్ చెబుతోందని విమర్శించారు. ప్రజల్లో అనుమానాలు తెచ్చే ప్రయత్నం ప్రతిపక్షం చేస్తోందని ఆరోపించారు. హామీల అమలులో ఆర్థిక క్రమశిక్షణతో నిధుల సమస్యను అధిగమిస్తామని తేల్చిచెప్పారు. ఇప్పటికే రెండు హామీలు అమలు చేశామని, త్వరలో మరో రెంటిని అమలు చేస్తామన్నారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం ఓట్ అన్ అకౌంట్ మాత్రమేనని, మరోసారి పూర్తి స్థాయి బడ్జెట్ పెడతామని తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాల్లో 9 అంశాలకు సంబంధించి 53,196 కోట్ల రూపాయల మేర కేటాయింపులు కేవలం ప్రాథమిక అంచనాయేనని చెప్పారు. ప్రతీ పథకానికి విధివిధానాల రూపకల్పన తప్పనిసరి అని అయినంత మాత్రాన అమలు చేయరనడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక ప్రణాళిక ప్రకారం హామీలన్నింటిని అమలు చేస్తామని, దానిపై అపోహలొద్దన్నారు. అలాగే దావోస్ తదితర దేశాల పర్యటనల్లో 40 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో గత ప్రభుత్వం చేసుకున్న కంపెనీలు కూడా ఉన్నాయని అయితే అప్పట్లో రూపాయి పెట్టుబడి పెట్టేందుక ఒప్పందం చేసుకోగా, వాటితో సంబంధం లేకుండా తాము దాన్ని 10 రూపాయలకు పెంచేలా మరిన్ని ఒప్పందాలు చేసుకున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పెట్టుబడుల్లో ఒక్క రూపాయిని కూడా ఇప్పుడు తాము చూపించ లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి విధానపరమైన నిర్ణయం ఏదైనా తీసుకుని ఉన్నట్లయితే దాన్ని తమ ప్రభుత్వం కూడా ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఇలా పక్కదారి పట్టించే మాటలు మాట్లాడటం వల్ల రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల విషయంలో నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. అలాగే తాము మహిళలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామంటే, బిఆర్ఎస్ 3 వేల రూపాయలు, చేయూతకు 4 వేల రూపాయలు పెంచుతామంటే, దాని కంటే ఎక్కువ ఇస్తామని ఇలా బిఆర్ఎస్ నేతలు వనరులను అంచనా వేయకుండా ఎందుకు హామీలు ఇచ్చారని నిలదీశారు.

# పదేళ్లు నేనే సీఎం

## ప్రజలు ఆమోదిస్తే మరో పదేళ్లు కూడా..

### కెసిఆర్ ఎలా వస్తారో చూస్తా...

### మాజీ సిఎం వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్



### ఎంపికైన పోలీసు అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

### రెండు లక్షల ఉద్యోగుల భర్తీకి కట్టుబడి ఉన్నాం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి14:** ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పుడు తనకు ఎంత ఆనందం కలిగిందో,నేడో ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్నప్పుడు అంతే సంతోషం కలుగుతోందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరు అడ్డుపడ్డా, కెసిఆర్, హరీశ్‌రావు చొక్కా లాగు చించుకున్నా ఇచ్చిన మాట ప్రకారం,అనుకున్న సమయానికి అన్ని నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ నియామకాల్లో ఎంపికైన 13,444 మంది అభ్యర్థులకు హైదరాబాద్ ఎల్బీస్టేడియం వేదికగా రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందించారు. పదేళ్ల ఈ బాధ్యతతోనే ఉండి మీకోసం 24 గంటలు కష్టపడి పనిచేస్తా, ప్రజల ఆశీర్వాదం ఉంటే పదేళ్ల తానే సిఎంగా ఉంటానని తెలిపారు. పదేళ్ల కాదు,ప్రజలు ఆమోదిస్తే మరో 20 ఏళ్ల ప్రజా ప్రభుత్వం ఉంటుందన్నారు. కెసిఆర్‌కు సూటిగా సవాల్ విసురుతున్నా పదేళ్ల వెంట్రుక కూడా పీకలేవ్ అనివ్యాఖ్యానించారు. నిరుద్యోగులను ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నుంచి బయట పడేయాలనే మా ప్రయత్నమన్నారు. ఆనాటి పాలకులు తమ కుటుంబం కోసం ఆలోచించారు తప్ప నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. మా కుటుంబం 4 కోట్ల తెలంగాణ ప్రజలు అని, అందుకే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తీసుకున్నామన్నారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు. మీ రేవంతన్నగా నిరుద్యోగ యువకులకు నేను అండగా ఉంటానన్నారు. ఈ ప్రభుత్వం మీది, ఇది పేదల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు. >>2

**నీకు చేతకాకుంటే దిగిపో.. నేనే సిఎంగా చేసి చూపిస్తా: హరీష్** 7లో



అబుదాబిలో బుధవారం బిఏపిఎస్ హిందూ ఆలయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

## అబుదాబిలో అద్భుతమైన 'మహా' మందిరం

### ప్రారంభించిన ప్రధానమంత్రి మోడీ

### 1200 ఆలయాల్లో ఏకకాలంలో నిర్వహించిన 'ప్రపంచ హారతి'లో పాల్గొన్న ప్రధాని

### రూ. 700 కోట్లతో నిర్మించిన స్వామినారాయణ్ మందిరం

**అబూదాబి, ఫిబ్రవరి 14:** ఎమిరేట్స్ రాజధాని అబూదాబిలో 27 ఎకరాల విస్తీర్ణంలో 700 కోట్ల వ్యయంతో నిర్మించిన బిపిఎస్ హిందూ మందిర్‌ను ప్రధానిమోడీ బుధవారం ప్రారంభించారు. బోచాసన్వాసి అక్షర్‌పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ (బిఎపిఎస్) మందిరం పరంగా ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయంగా నిలిచింది. మందిరంలో మొట్టమొదటి గ్లోబల్ హారతిని ఇవ్వడంద్వారా ప్రధానమంత్రి ఈప్రాంతంలోని హిందూ సంస్కృతి >>2

### కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులుగా

## రేణుకాచౌదరి, అనిల్ యాదవ్

**హైదారబాద్,ఫిబ్రవరి14,ప్రభాతవార్త:** కాంగ్రెస్ అభ్యర్థులుగా తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే ఇద్దరు అభ్యర్థులను ప్రకటించారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో కమ్మ సామాజికవర్గంకు యాదవ సామాజికవర్గంకు ప్రాధాన్యత కల్పించారు. ఖమ్మం జిల్లా రేణుకచౌదరి,సికిందరాబాద్ అనిల్‌కుమార్ యాదవ్ పేర్లను కాంగ్రెస్ ప్రకటించింది. మల్లికార్జునఖర్గే రాజ్యసభ అభ్యర్థులను ఖరారుచేస్తూ తీసుకున్న నిర్ణయంను పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లలో వారి అభ్యర్థులు గెలిపించుకొనే అవకాశం వుంది. కర్ణాటకలో ఖాళీ అవుతున్న 3 స్థానాల నుంచి అజయ్ మాకెన్, సయ్యద్ నాసిర్ హుస్సేన్, జిసి చంద్రశేఖర్ మధ్యప్రదేశ్ నుంచి అశోక్‌సింగ్ పోటీ చేయనున్నారు. నామినేషన్‌లను గురువారం లోగా దాఖలు చేయాల్సి వుంటుంది.

## బిఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా రవిచంద్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి14:** తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది.బిఆర్ఎస్ కూడా తన అభ్యర్థిని ప్రకటించింది.వద్దిరాజు రవిచంద్రను రాజ్యసభ అభ్యర్థిగా ఖరారు చేస్తూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో ఉన్న బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు రెండు, బిఆర్ఎస్‌కు ఒక రాజ్యసభ సీటుదక్కనున్నాయి. ఈనెల 15తో నామినేషన్ల గడువు ముగియనుంది. వద్దిరాజు గురువారం నామినేషన్ వేయనున్నారు. వద్దిరాజు వరుసగా రెండోసారి రాజ్యసభ సభ్యుడిగా కెసిఆర్ అవకాశం కల్పించారు. 2022లో ఆయనకు తొలిసారి రాజ్యసభ అవకాశం దక్కింది. తొలి దఫాలో ఆయన రెండేళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. రెండోసారి ఇప్పుడు పూర్తికాలం పాటు పదవిలో కొనసాగబోతున్నారు.

## మార్కెట్ యార్డుల కమిటీల రద్దు

### నూతన పాలకవర్గాల ఏర్పాటుకు చర్యలు: మంత్రి తుమ్మల 2లో



## రూ.2 లక్షల రుణాలు ఒకే దఫా మాఫీ!

### తిరిగి రూ.3 లక్షల దాకా వడ్డీ లేని రుణాలు

### త్వరలో అమలుకు సర్కార్ సన్నాహాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీ నిమిత్తం రేవంత్‌రెడ్డి సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. త్వరలోనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ అమలుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఏక కాలంలో 2 లక్షల రూపాయల వరకూ ఉన్న రుణాలను మాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా రైతుల అప్పుల వివరాలను బ్యాంకుల నుండి సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. ఈ వివరాలు వచ్చిన వెంటనే రుణ మాఫీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. మరోపక్క వీలైనంత త్వరిత గతిన రుణాలను మాఫీ చేయడంతో పాటు, 3 లక్షల రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలను రైతులు తీసుకునేందుకు వెసులుబాటు కల్పించనుంది. ఇప్పటి వరకూ రైతులు చెల్లించే 25 పైసల వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించడం ద్వారా రైతాంగానికి వడ్డీ లేని రుణాలు తీసుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది. కాగా వ్యవసాయ రుణాల మాఫీకి సంబంధించి రైతు రుణ మాఫీ నిమిత్తం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ కార్పొరేషన్ ద్వారా రైతుల రుణాలను మాఫీ చేయనుంది. అంతేకాకుండా రుణ మాఫీ నిమిత్తం అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా రుణంగా తీసుకునేందుకు ఇప్పటికే బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. రైతుల రుణ మాఫీకి అవసమైన నిధుల మొత్తాన్ని ప్రత్యేక కార్పొరేషన్ >>2

# కాళేశ్వరంపై మళ్లీ కాగిన అసెంబ్లీ

### లేఖ ఇవ్వండి.. సిబిఐ వస్తుంది: బిజెపి

### వస్తే వద్దన్నామా?: కాంగ్రెస్ ఎదురుదాడి

### మీరంటే మీరే బిఆర్ఎస్‌తో దోస్తీ అంటూ వాదోపవాదాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, సీబీఐ విచారణపై శాసనసభ అట్టుడికింది. అధికార కాంగ్రెస్, బీజేపీసభ్యుల మధ్య ఈ అంశం తీవ్ర వాదోపవాదాలకు దారితీసింది. సీఎం రేవంత్‌రెడ్డి గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నసమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కేంద్రానికి ఆధారాలు ఇస్తానని, లేకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పిన ఆయన ఇప్పుడెందుకు మౌనం దాలుస్తున్నాడని బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. దీంతో సభలో అధికార, బీజేపీల మధ్య మాటలు యుద్ధంతో సభలో తీవ్ర అలజడి చెలరేగింది. గత బీఆర్ఎస్‌కు బీజేపీ మిత్రపక్షంగా ఉందని కాంగ్రెస్ సభ్యులు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సంసారం చేస్తున్నాయని బీజేపీ కౌంటర్లు వేసింది. తమమిత్రులను కాపాడుకునేందుకే కాంగ్రెస్ జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటూ డ్రామాలకు తెరలేపిందని, సీబీఐకి ఒక్క లేఖ ఇస్తే 24గంటల్లో విచారణ ప్రారంభమయ్యేలా చూస్తామని మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. ఉదయం శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై సాధారణ చర్చలో భాగంగా బీజేపీ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సభ నిబంధనల ప్రకారం నడపడంలేదని, రెండో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా సభ ఏం నడుపుతున్నారని ప్రశ్నిస్తూ ప్రసంగం మొదలు పెట్టారు.దీంతో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జోక్యంచేసుకొని కరెక్టుగా సభ జరుగుతోందని తెలిపారు. తరాలు మారినా బీసీల తలరాతలు మారలేదని, బగుడు బలహీన వర్గాలకు ఈ బడ్జెట్‌లో న్యాయం జరగలేదని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. వాళ్లు(బీఆర్ఎస్) రాష్ట్రాన్ని పూర్తిగా ధ్వంసం చేశారనే ప్రజలు వారిని ఓడించారని తెలిపారు. మీరైనా హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడేలా ఉండాల్సిన సభలో హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 412 హామీలు, 6 గ్యారెంటీలు ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. రూ. 20,100కోట్ల పన్నుల రాబడి అంచనాలను పెంచి ప్రజలపై భారం మోపాలని చూస్తున్నారని >>2

## మే 26న ప్రిలిమినరీ.. అక్టోబర్ 19న మెయిన్స్

### యూపిఎస్‌సి సివిల్స్-2024 నోటిఫికేషన్ జారీ

### మార్చి 5 దాకా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దేశంలో అత్యున్నత ఉద్యోగాలైన ఐఎఎస్, ఐపిఎస్, ఐఆర్ఎస్ ఉద్యోగాల భర్తీకోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) నిర్వహించే సివిల్స్-2024 నోటిఫికేషన్‌ను యూపీఎస్‌సీ జారీ చేసింది. మార్చి 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అఖిల భారత సర్వీసుల్లో 1056 పోస్టులకు సివిల్స్-2024ను జారీ చేశారు. ఇప్పటికే గతంలో యూపీఎస్‌సీ జారీ చేసిన క్యాలెండర్ ప్రకారమే షెడ్యూల్‌ను జారీ చేశారు. ప్రిలిమినరీ పరీక్షను మే 26న నిర్వహిస్తారు. మెయిన్స్ పరీక్షను అక్టోబర్ 19న నిర్వహించనున్నారు. సివిల్స్-2024 కాకుండా 150 ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 పోస్టులకు విడిగా నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అభ్యర్థుల వయస్సు 21 నుంచి 32 సంవత్సరాలు ఉండాల్సి ఉంటుంది. రిజర్వేషన్ల ఆధారంగా ఉండే మినహాయింపులను >>2




జస్టిస్ మౌషమీ భట్టాచార్య, జస్టిస్ సుజయ్ పాల్

## హైకోర్టుకు ఇద్దరు జడ్జిలు బదలీ

### జస్టిస్ మౌషమీ భట్టాచార్య, జస్టిస్ సుజయ్ పాల్‌తో 29కి చేరిన జడ్జిల సంఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు బదలీ అయ్యారు. కొల్‌కత్తా హైకోర్టు నుంచి మౌషమి భట్టాచార్య, మధ్యప్రదేశ్ హైకోర్టు నుంచి న్యాయమూర్తి జస్టిస్ సుజాయ్ పాల్ ఇక్కడికి బదలీ అయ్యారు. ఇద్దరి బదలీలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్ ,జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అనిరుద్ధ బోస్‌తో కూడిన కొలీజియం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇద్దరి చేరికతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి >>2

## రైతు హోరుతో దద్దరిల్లిన ఢిల్లీ

### బ్యారికేడ్లు, సిమెంటు దిమ్మెలను దాటుకుంటూ ముందుకు..

### రైతులను నేరస్తులుగా చూడొద్దన్న స్వామినాథన్ కుమార్తె

### కొత్త డిమాండ్లు ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించిన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** తమ డిమాండ్ల కోసం రైతులు మరోసారి నిరసనలు, ఆందోళనలకు దిగారు. అయితే వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. రైతులను ఢిల్లీలోకి రానీయకుండా బారికేడ్లు, సిమెంట్‌కాంక్రీటు దిమ్మెలతో అడ్డంకులు ఏర్పాటుచేసినా రైతులు వాటన్నింటినీ దాటుకుని మరీ వచ్చారు. ఇందుకు ధీటుగా ఢిల్లీపోలీసులు డ్రోన్ల ద్వారా వారిపై భాష్పవాయు ప్రయోగంచేయాలనిచూస్తే కొన్ని విడుదలయిన తర్వాత రైతు ప్రతినిధులు కూడా అందుకు ధీటైన వ్యూహాలు అమలుచేసారు. పతంగులనుఎగురవేయడంద్వారా డ్రోన్లను కూల్చివేసే పనిపెట్టారు. దీనితో డ్రోన్లద్వారా వేసే ప్రక్రియకు సైతం స్వస్తిచెప్పాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే కనీస గిట్టుబాటుధర చట్టరూపంలో రానంతవరకూ తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని రైతునేత రాకేష్ టికాయిత్ కేంద్రాన్ని హెచ్చరించారు. ఢిల్లీకి సరిహద్దుల్లో ఉన్న ఘాజిపూర్; సింగ్రూ వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోలీసులు మొహరించడంతో రైతులు రైతే సంఘాలు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్యుద్ధం జరిగింది. రైతు ఆందోళనల అణిచివేతపై భారతరత్న అవార్డు గ్రహీత ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర స్వామినాథన్ దీనిపై స్పందించారు. రైతులు అన్నదాతలని, వారిని నేరస్తులుగా పరిగణించలేమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ >>2



బుధవారం రాజస్థాన్ నుంచి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా గాంధీ. చిత్రంలో రాహుల్ గాంధీ, ప్రియాంక, రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లాట్ తదితరులు

# రాజ్యసభకు సోనియా నామినేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు బుధవారం నాడు నామినేషన్ వేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలి లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజ్యసభకు నామినేషన్ వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గాంధీలకు కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలి నుంచి సోనియాగాంధీ స్థానంలో ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి లోక్‌సభకు పోటీ చేయనున్నట్టు సమాచారం. సోనియా గాంధీ రాజ్యసభకు నామినేషన్ వేసిన సందర్భంగా ఆమె వెంట రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, పీసీసీ చీఫ్ గోవింద్ సింగ్ డోట్రస్, అసెంబ్లీలో విపక్ష నేత టికారం జులీ తదితరులు హాజరయ్యారు. నామినేషన్ వేయడానికి ముందు పార్టీ ఎమ్మెల్యేలతో అసెంబ్లీలోని విపక్ష లాబీలో సోనియా గాంధీ సమావేశమయ్యారు. మాజీ ప్రధాని మన్మోహన్ సిర్ ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుండటంతో సోనియాగాంధీ ఆ స్థానంలో పోటీ చేస్తున్నారు. ఆమె ఇప్పటి వరకు ఐదుసార్లు లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించగా 77 వయసున్న సోనియా గాంధీ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపలేదు.

# రూ.2 లక్షల రుణాలు ఒకే దఫా మాఫీ!

>> ద్వారా బ్యాంకుల నుండి తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఉండనుంది. ఈవిధంగా తీసుకున్న మొత్తం రుణాలను ఒకే సారి కాకుండా దఫ దఫాలుగా బ్యాంకులకు ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా తిరిగి తెల్లించనుంది. రైతులకు మాఫీ చేయాల్సిన వ్యవసాయ రుణాలు 25 వేల కోట్ల రూపాయలు అయితే ఈ మొత్తాన్ని 50 నెలల పాటు నెలకు 500 కోట్ల రూపాయల వడ్డీతో కలిపి దాదాపు 575 కోట్ల రూపాయల వరకూ బ్యాంకులకు కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏక కాలంలో రైతులకు ఉన్న అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసేందుకు వ్యవసాయ అధికారులు కసరత్తు చేస్తున్నారు. కాగా రాష్ట్రంలో సుమారు 39 లక్షల మంది రైతులు వాణిజ్య, సహకార బ్యాంకుల్లో వ్యవసాయ

రుణాలు తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాధమిక అంచనా వేశారు. ఇందులో అర్హత కలిగిన రైతులకు సంబంధించి వ్యవసాయ రుణ మాఫీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు 25 వేల కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. రాష్ట్రం మొత్తం మీద వివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలు దాదాపు 35 వేల కోట్ల రూపాయల నుండి 38 వేల కోట్ల రూపాయలుగా ఉంటుందని బ్యాంకర్లు నుండి వ్యవసాయ శాఖ అధికారులు సేకరించిన సమాచారం మేరకు తెలుస్తోంది.

ఈ మొత్తం అప్పుల్లో సుమారు 23 నుండి 25 వేల కోట్ల రూపాయల వరకూ పూర్తిగా రైతులకు రుణ మాఫీ చేయాల్సి వస్తుందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ఈ మొత్తాన్ని ఏక కాలంలో మాఫీ చేయాలని నిర్ణయించింది. దీంతో అసలుతో పాటు, వడ్డీ కూడా కలిపి మొత్తంగా రెండు లక్షల రూపాయల వరకూ రైతులకు ఉన్న వ్యవసాయ రుణాల నుండిఒకే సారి విముక్తి కలుగనుంది.

# మార్కెట్ యార్డుల కమిటీల రద్దు

## నూతన పాలకవర్గాల ఏర్పాటుకు చర్యలు మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డులకు ప్రస్తుతం ఉన్న పాలకవర్గాలను రద్దు చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 123 మార్కెట్ యార్డులకు ప్రస్తుతం ఉన్న కమిటీలను రద్దు చేసినట్లు చెప్పారు. అలాగే వీటితో కలిపి మొత్తం 197 యార్డులకు నూతన కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయంలో నిరాదరణకు గురైన మార్కెట్ యార్డులను పునర్వైభవం తెచ్చే దిశగా ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు కాబోయే కమిటీలకు సహాయ, సహకారాలను అందిస్తుందని స్పష్టం చేశారు. కొత్తగాఏర్పాటు అయ్యే కమిటీల కార్యవర్గాల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో కలిపి 18 మంది సభ్యులు ఉంటారని వివరించారు. ఇందులో 12 మంది నామినేటెడ్ సభ్యులు, ఇద్దరు అధీకృత వ్యాపారస్తులు, మిగిలిన నలుగురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారని వెల్లడించారు.

# రైతు హోరుతో దద్దరిల్లిన ఢిల్లీ

>> స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించిన సందర్భంగా ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మధుర మాట్లాడారు. పంజాబ్ రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్నారు. వార్తా పత్రికల కథనం ప్రకారం, హర్యానాలో వారి కోసం జైళ్లు సిద్ధం చేశారు. రైతులను నిరోధించేందుకు బారికేడ్లతో పాటు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. వారు రైతులు, నేరస్తులు కాదు అని అన్నారు. అయితే రైతుల నిరసనపై కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్ స్పందించారు. కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిన్న నేపథ్యంలో రాష్ట్రాలతో చర్చించేందుకు సమయం కావాలన్నారు. రైతు నాయకులు వచ్చి ప్రభుత్వంతో చర్చలు జరపాలని సూచించారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించేందుకు, రైతుల సంక్షేమానికి మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో అనేక చర్యలు తీసుకుందన్నారు. రైతులు డిమాండ్ల నేపథ్యంలో ప్రభుత్వం నాయకులను పంపి చర్చలు కొనసాగించిందన్నారు. నిన్న చండీగఢ్‌లో సమావేశం జరిగిందనిఇందులో చర్చిద్దామని చెబుతుండగానే రైతు నాయకులు లేచి వెళ్లిపోయారన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:14/02/24

DAY - SINGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 254349
2nd Prize Rs.7000/- 02324
3rd Prize Rs.3500/-
03121 11070 34354 41346 68928
72857 76839 78371 91086 98251
4th Prize Rs.200/-
0875 1329 2150 2600 4025 5687 8029
9016 9101 9342
5th Prize Rs.100/-
2159 2644 3364 3836 4442 4598 5021
5796 6053 9020
6th Prize Rs.50/-
0127 1646 2925 4172 5849 7018 8740
0142 1683 2927 4181 5885 7077 8850
0233 1849 3098 4221 5993 7352 9329
0373 1886 3433 4288 6106 7400 9334
0792 1933 3498 4472 6198 7446 9588
1037 2005 3589 4500 6350 7483 9781
1247 2058 3599 4505 6397 7618 9810
1250 2097 3640 4808 6567 7677 9859
1275 2101 3900 4943 6759 7715 9863
1276 2119 3947 5480 6774 7731 9971
1372 2214 3959 5513 6795 7810
1421 2416 3969 5516 6869 7821
1446 2573 3970 5827 6935 8072
1531 2607 3979 5834 6980 8201
1607 2706 4101 5836 6986 8438

DAY - KUIL SERIES Dr No:226
1st Prize Rs.100000/- 533608
2nd Prize Rs.7000/- 98610
3rd Prize Rs.3500/-
02590 21101 26440 44375 45190
52932 62789 63091 71265 80795
4th Prize Rs.200/-
0122 0613 0938 4276 4488 4632 5245
5880 7142 7198
5th Prize Rs.100/-
1732 1786 2843 5080 5125 5660 7971
8105 8186 9367
6th Prize Rs.50/-
0172 2078 4268 5481 6693 8117 9316
0336 2101 4269 5497 6971 8245 9471
0356 2158 4419 5616 7057 8317 9486
0451 2220 4438 5728 7149 8350 9499
0458 2251 4552 5776 7155 8384 9535
0579 2372 4669 5782 7258 8528 9550
0793 2452 4752 6210 7328 8573 9666
1056 2681 5048 6227 7435 8621 9753
1212 3016 5069 6340 7529 8694 9899
1426 3174 5115 6378 7617 8772 9910
1533 3345 5139 6406 7692 8822
1576 3459 5191 6470 7717 8825
1700 3706 5357 6530 7776 8917
1710 3724 5453 6642 7876 9070
1730 4213 5469 6652 8098 9111

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:14/02/24

DAY - ROSA SERIES Dr No:226
1st Prize Rs.100000/- 898885
2nd Prize Rs.7000/- 07410
3rd Prize Rs.3500/-
03257 10803 23228 31329 36043
50723 55144 69577 84856 98243
4th Prize Rs.200/-
0579 1012 3638 4491 4650 4988 5453
7675 7823 8006
5th Prize Rs.100/-
1341 1526 2540 3037 3377 3963 4834
6471 7519 8749
6th Prize Rs.50/-
0100 1844 3495 4509 6713 7751 8972
0179 2260 3589 4772 6729 7977 9250
0338 2302 3665 4839 6793 8008 9261
0429 2413 3693 5108 6795 8077 9378
0606 2421 3779 5181 6811 8146 9500
0776 2470 3808 5325 6834 8237 9605
0816 2691 3879 5392 6905 8517 9606
1094 2742 3942 5575 7006 8562 9696
1117 2964 4024 5940 7097 8671 9762
1121 3002 4025 6118 7168 8708 9772
1505 3023 4044 6393 7180 8781
1589 3053 4059 6399 7215 8934
1616 3110 4236 6407 7339 8937
1671 3221 4446 6512 7669 8963
1722 3344 4498 6553 7703 8971

DAY - DEAR SERIES Dr No:226
1st Prize Rs.100000/- 986519
2nd Prize Rs.7000/- 08079
3rd Prize Rs.3500/-
21266 31350 41999 64579 72587
75705 78699 87264 94993 98056
4th Prize Rs.200/-
0392 1484 2604 3290 4041 4551 7086
7479 7914 9025
5th Prize Rs.100/-
1469 2423 3991 4152 4870 5924 6466
8200 8560 9683
6th Prize Rs.50/-
0045 1304 3284 4737 6394 7774 8888
0056 1381 3425 4739 6461 7822 9029
0246 1705 3550 4751 6491 7830 9187
0359 1836 3621 4856 6522 8050 9194
0362 1915 3693 4883 6788 8143 9200
0387 2072 3708 5202 6799 8246 9627
0450 2079 3861 5518 6946 8263 9743
0509 2227 4024 5530 7033 8273 9744
0628 2237 4093 5535 7177 8282 9865
0768 2277 4132 5853 7262 8493 9903
0814 2342 4138 5866 7308 8547
1026 2351 4409 6160 7519 8700
1032 2453 4471 6185 7559 8714
1055 2813 4587 6210 7635 8753
1133 2840 4727 6377 7710 8848

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:14/02/24

DAY - THANGAM SERIES Dr No:226
1st Prize Rs.100000/- 367172
2nd Prize Rs.7000/- 61386
3rd Prize Rs.3500/-
07487 27235 31231 39866 47632
48751 50059 51517 54926 72501
4th Prize Rs.200/-
0551 0572 1515 1870 4091 4179 5293
6358 7130 9220
5th Prize Rs.100/-
0050 0078 1272 2712 4119 4884 6840
8740 9675 9708
6th Prize Rs.50/-
0036 1325 3029 5071 6343 7772 9027
0220 1339 3144 5097 6499 7858 9152
0222 1605 3155 5111 6540 7884 9205
0279 1681 3365 5284 6644 7965 9537
0296 1794 3745 5323 6660 8001 9538
0304 1893 3803 5329 6981 8033 9655
0386 1953 3823 5436 7075 8150 9706
0443 2177 3917 5471 7129 8169 9842
0468 2201 3925 5675 7163 8276 9847
0587 2255 4110 5685 7167 8391 9950
0713 2479 4426 5990 7187 8707
0745 2552 4449 6145 7340 8747
0969 2781 4620 6208 7361 8753
1253 2823 4657 6306 7422 8769
1292 3024 4903 6318 7434 8806

DAY - VAIRAM SERIES Dr No:85
1st Prize Rs.50000/- 725465
2nd Prize Rs.7000/- 65449
3rd Prize Rs.3500/-
13352 18544 24991 28284 35168
36295 47023 51864 65063 96859
4th Prize Rs.200/-
0478 1762 2879 2983 5752 6256 6643
6907 8523 8651
5th Prize Rs.100/-
0668 0712 0926 4508 4693 5623 7052
7621 8150 9649
6th Prize Rs.50/-
0084 1841 3665 4771 6160 7754 8788
0102 2001 3727 4844 6219 7798 9012
0227 2354 3744 5098 6242 7847 9182
0325 2701 3941 5138 6465 7907 9280
0690 2711 4016 5205 6692 7953 9367
0785 2731 4086 5369 6804 8035 9651
0834 2799 4234 5549 6816 8070 9747
0845 2839 4263 5588 7015 8165 9783
0856 2850 4429 5707 7267 8280 9864
1254 2874 4489 5741 7320 8296 9875
1329 3196 4496 5833 7385 8303
1391 3276 4558 5884 7449 8322
1653 3529 4627 5990 7727 8363
1709 3549 4688 6012 7743 8368
1719 3651 4737 6066 7752 8485

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:14/02/24

DAY - NALLANERAM SERIES Dr No:226
1st Prize Rs.50000/- 417415
2nd Prize Rs.7000/- 18688
3rd Prize Rs.3500/-
17542 20613 31598 48917 56838
72194 76640 80615 85816 98692
4th Prize Rs.200/-
0147 1942 2052 2587 2898 3011 5776
7631 8338 8891
5th Prize Rs.100/-
0188 0309 1766 1946 3042 3274 3435
5300 7334 8429
6th Prize Rs.50/-
0075 1859 3427 4699 6313 7503 8943
0587 1892 3488 4737 6562 7522 8950
0739 1915 3579 4776 6675 7945 9015
0749 2133 3783 4781 6690 8015 9055
0799 2193 3884 4945 6693 8119 9071
1382 2232 3896 4989 7027 8191 9312
1395 2303 3900 4995 7032 8228 9345
1430 2312 3912 5255 7163 8445 9380
1436 2450 3968 5312 7210 8447 9673
1440 2574 4150 5324 7314 8613 9684
1532 2947 4241 5370 7356 8672
1576 3077 4313 5471 7440 8685
1629 3099 4342 5949 7456 8734
1805 3204 4373 6250 7463 8747
1854 3339 4608 6300 7484 8865

DAY - MANI SERIES Dr No:85
1st Prize Rs.50000/- 169872
2nd Prize Rs.7000/- 08199
3rd Prize Rs.3500/-
19074 25279 31313 55242 57484
58909 71159 86534 96197 98870
4th Prize Rs.200/-
0266 1876 4965 5609 7334 7644 7940
8694 9342 9463
5th Prize Rs.100/-
0386 1631 1926 4014 4936 5750 6124
6315 7460 7766
6th Prize Rs.50/-
0025 1415 3263 4664 6047 7975 9114
0053 1518 3418 4915 6144 8089 9258
0058 1660 3432 5057 6247 8147 9286
0070 1767 3443 5112 6363 8286 9294
0115 1814 3460 5129 6365 8296 9321
0145 1855 3550 5131 6468 8401 9349
0348 2241 3586 5250 6527 8543 9611
0610 2279 3733 5296 6933 8672 9712
0681 2403 3795 5403 7001 8712 9754
0774 2495 4135 5502 7490 8749 9937
0800 2942 4151 5518 7646 8751
0998 3049 4331 5626 7656 8854
1015 3066 4425 5687 7694 8948
1032 3197 4455 5709 7758 9034
1215 3239 4486 5951 7829 9059

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:14/02/24

DAY - KUMARAN SERIES Dr No:226
1st Prize Rs.50000/- 624993
2nd Prize Rs.7000/- 74701
3rd Prize Rs.3500/-
22117 25110 53113 56573 78400
83093 84221 87204 98576 98750
4th Prize Rs.200/-
0248 0622 0750 3986 4042 5063 6109
6340 6890 9996
5th Prize Rs.100/-
0028 1924 1938 2701 4949 7189 7632
7921 9455 9933
6th Prize Rs.50/-
0027 1336 3193 4348 5602 7006 8890
0121 1539 3381 4362 5610 7129 9088
0149 1658 3393 4462 5832 7137 9106
0160 1674 3458 4469 5863 7209 9256
0183 1820 3622 4473 5962 7211 9454
0296 1902 3713 4523 5965 7264 9538
0300 1978 3789 4574 6079 7299 9771
0444 2089 3825 4632 6132 7383 9874
0507 2233 3874 4671 6317 7769 9917
0576 2243 3961 4708 6385 8113 9940
0594 2284 4041 4859 6496 8270
0665 2537 4057 4944 6641 8288
0751 2678 4111 4950 6680 8458
1062 2877 4264 5096 6703 8767
1089 3041 4289 5507 6985 8814

DAY - VISHNU SERIES Dr No:226
1st Prize Rs.50000/- 236132
2nd Prize Rs.7000/- 63984
3rd Prize Rs.3500/-
01531 16528 23903 26929 54462
62115 70954 77437 86281 97009
4th Prize Rs.200/-
0615 2283 3711 4784 5461 5766 6065
6263 6935 9017
5th Prize Rs.100/-
0057 0994 1940 3315 4109 4778 6060
7083 7696 7701
6th Prize Rs.50/-
0192 1998 3427 4924 6412 8061 9112
0222 2089 3580 4930 6536 8149 9219
0246 2297 3625 5168 6659 8185 9292
0347 2340 3634 5202 6701 8296 9386
0454 2355 3642 5238 6732 8396 9469
0507 2558 3700 5254 6743 8561 9539
0640 2643 4030 5559 6830 8578 9621
0870 2720 4076 5744 6843 8618 9772
0872 2722 4241 5885 7555 8664 9788
0898 2731 4314 5889 7560 8767 9821
1249 2756 4328 5941 7585 8776
1378 3013 4658 6178 7591 8779
1487 3330 4745 6216 7867 8800
1621 3376 4750 6308 7982 8965
1874 3420 4906 6349 8038 9096

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:14/02/24

SWARNALAXMI SERIES Dr No:226
1st Prize Rs.50000/- 948641
2nd Prize Rs.7000/- 61322
3rd Prize Rs.3500/-
15284 15740 26771 48159 48368
59120 71871 72848 83695 94255
4th Prize Rs.200/-
0158 0258 1276 1935 2719 2986 3646
4666 6291 6901
5th Prize Rs.100/-
0234 0301 1143 1391 3107 4513 5222
7132 7452 8071
6th Prize Rs.50/-
0151 1661 3443 4256 6128 7304 9136
0330 1719 3464 4275 6331 7485 9393
0626 1748 3487 4442 6517 7682 9412
0749 1757 3554 4448 6571 7692 9640
0895 1844 3570 4656 6601 7798 9659
1018 1868 3623 4772 6616 7925 9661
1024 1912 3699 4805 6641 8168 9732
1072 2106 3718 4944 6684 8308 9840
1187 2182 3763 5062 6708 8501 9931
1257 2207 3768 5374 6712 8524 9938
1386 2522 3885 5553 6832 8581
1408 3054 3921 5595 6949 8666
1463 3102 4166 5833 7020 8838
1474 3127 4193 6101 7106 8978
1576 3432 4238 6110 7258 9048

DAY - LION SERIES Dr No:85
1st Prize Rs.50000/- 725814
2nd Prize Rs.7000/- 58766
3rd Prize Rs.3500/-
14856 25104 36162 47758 58231
69687 71787 82462 93114 93836
4th Prize Rs.200/-
0024 4011 4290 4519 6702 6924 8021
8277 9488 9918
5th Prize Rs.100/-
0751 0926 1077 2063 2219 3006 3226
3498 5791 7935
6th Prize Rs.50/-
0193 2259 3304 4644 5539 7144 8719
0493 2269 3434 4750 5562 7185 8729
0527 2357 3448 4807 5647 7369 8822
0545 2412 3536 4894 5751 7541 8863
0816 2523 3736 4992 5796 7612 8878
0919 2623 3808 5054 5808 7672 9247
1061 2692 3899 5112 5908 7722 9557
1289 2763 3917 5145 6040 7789 9625
1512 2890 4066 5206 6271 7954 9858
1806 2939 4124 5266 6344 8325 9883
1950 2993 4183 5351 6452 8378
2084 3021 4211 5359 6531 8519
2137 3057 4230 5442 6827 8645
2156 3094 4537 5529 6886 8699
2169 3159 4609 5538 7065 8705

# కాళేశ్వరంపై మళ్లీ కాగిన అసెంబ్లీ

>> ధ్వజమెత్తారు. రుణాలను రూ. 65000కోట్లను అంచనా వేశారని, రీ పేమెంట్ ఎలా చేస్తారో చెప్పాలని నిలదీశారు. మీరు, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నారు. మీదంతా నాటకం వాళ్లు చేసినట్లే మోసం, అన్యాయం వీళ్లూ చేస్తున్నారు. ఇదో మోసపూరిత బడ్జెట్ అని ఆరోపించారు. వ్యవసాయ రుణమాఫీకి నిధులు లేవని, రైతుబంధుకు కేటాయింపుల్లేవని తీవ్రస్థాయిలో నిరసించిన ఆయన ప్రజలను మోసం, దగా, మాయ చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 52శాతం ఉన్న బీజీలకు ఐదేళ్లలో లక్ష కోట్లు అని చెప్పి ఈ బడ్జెట్‌లో రూ. 8వేల కోట్లే కేటాయించారని తప్పుపట్టారు. పీఎం ఆవాస్ యోజనకు నిధులు వాడుకుంటున్న ప్రభుత్వం గృహనిర్మాణ పథకానికి వాజ్‌పేయి పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీలను అవమానించారని, దళితబంధుకు నిధులేవని నిలదీశారు. బీఆర్ఎస్‌ను కాపీ కొట్టి బడ్జెట్ రూపొందించారని, వీళ్లూ వాళ్లూ కలిసి బడ్జెట్ తయారు చేశారని పేర్కొన్నారు. వీరిద్దరి మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు.

కాళేశ్వరం టూర్ పేరుతో పిక్నిక్‌కు వెళ్లారని, సీఎం మంచోడు...ఎప్పుడు మూడ్ వస్తే అప్పుడు టూర్‌కు తీసికెళ్తాడని సెటైర్లు వేశారు. లంచ్, డిన్నర్‌లతో కాళేశ్వరం పిక్నిక్ చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు దేశ బడ్జెట్ కూడా సరిపోదన్నారు. ఏబీసీడి వర్గీకరణ చేయాలని, ఆరు గ్యారంటీలకు రూ. 1.5లక్షల కోట్లఉ కావాలని లెక్కలు చెప్పారు. కాళేశ్వరం సందర్శనకు మేం రాకపోతే బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అంటున్నారు. ఎంపీ ఎన్నికలు వస్తున్నాయనే మళ్లీ స్లోగన్ తీసుకొస్తున్నారు. సేం ఫార్ములా మళ్లీ వర్కవుట్ కాదు. బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసిది లేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం పోవడం ఎందుకు..ఇక్కడే ఉండి విచారణ జరిపించొచ్చు అని ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్, విప్ ఆది శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్‌లు భవిష్యత్‌లో కలవబోమని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్, జ్యుడీషియల్ విచారణ జరిపిస్తామని మ్యానిఫెస్టోలోనే వెల్లడించామని, మేము కేంద్రాన్ని ఆపామా...మేం వద్దన్నామా...విచారణ చేసుకోండి. మీ మధ్య లోపాయికారి ఒప్పందం ఉంది. మీకు పూర్తి స్థాయిలో అధికారం ఉన్నా ఎందుకు చేయడంలేదు. కారణాలు చెప్పాలి అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బీజేపీని నిలదీశారు. ఒక్క లెటర్ ఇవ్వండి 48గంటల్లో సీబీఐ వస్తది. లేదంటే రాజకీయ సన్యాసం చేస్తా అని మహేశ్వర్‌రెడ్డి అనడంతో మాటల యుద్ధం మొదలైంది. యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈడీ , ఐటీ దాడులకు ఎవరి అనుమతి అవసరంలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఎలా దాడులు చేశారో చెప్పాలన్నారు. నల్లధనం వెనుకకు తెస్తానన్న ప్రధాని మోడీ ఎందుకు తేలేదని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వ అనుమతిలేకుండా సీబీఐ విచారణ జరగదని, తీర్మానం ఇసేనత 24 గంటల్లో విచారణ జరుగుతుందని మహేశ్వర్‌రెడ్డి సూచించారు. మీరెందుకు భయపడుతున్నారు..మీ వాళ్ల పేర్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఇదో డొల్ల బడ్జెట్...హామీలు నెరవేర్చలేని బడ్జెట్ అని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి యూట్న్ తీసుకుంటున్నారని ఎమ్మెల్యేలు బాధపడుతున్నారని చెప్పారు.

# అబుదాబిలో అద్భుతమైన 'మహా' మందిరం

>> సాంప్రదాయాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నామన్న సంకేతాలిచ్చారు. 2017లో భూమిపూజనిర్వహించిన ఈ మందిరనిర్మాణానికి యుఎఇ అధనయక్షుడు షేక్ మహ్మద్‌బిన్ జాయేద్ అల్‌నహ్యాన్‌కూడా పూరినత సహకారం అందించారని ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ పాల్గొన్న గ్లోబల్ హారతి సమయంలోనే ప్రపంచంలో ఉన్న మొత్తం 1200 బిఎపిఎస్ హిందూమందిరాల్లో ఏకకాలంలో హారతినిచ్చారు. ఆలయ మందిరం ప్రారంభోత్సవంలో బిఎపిఎస్ సంస్థాన్ మతగురువులు పీఠాధిపతులు పాల్గొన్నారు. గులాబిరంగు సిల్క్‌ధోతి కుర్తాతోపాటు జాకెట్‌రంగుకూడా పింక్‌శాండ్ కలర్‌లోనే ధరించినన రపధానిమోడీ దేవాలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని పూజాకార్యక్రమాలునిర్వహించారు. అంతకుముందు ప్రధానిమోడీ వివిధ ఆధ్యాత్మికమతగురువులను కలుసుకుని మందిర నిర్మాణంలో వారు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మందిరం ప్రారంభోత్సవానికి ముందు పవిత్ర గంగా, యమునా నదీజలాలను తెచ్చి మందిరంలో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగానే సంస్థాన్ ప్రధాన అధిపతి ప్రధానికి తిలకం దిద్ది చేతికి కంకణం ధరింపచేసారు. అనంతరం జరిగిన గ్లోబల్ హారితో సంస్థాన్ అధిపతులతోకలిసి ప్రధానిమోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా మందిర అధిపతులు నిర్మాణ వివరాలనుఅందచేసారు. 700 కోట్లవ్యయంతో 27 ఎకరాల విస్తీర్ణంలో ఈ దేవాలయ నిర్మాణంచేసారు. శిల్ప,స్తపతి శాస్త్రాలకు అనుగుణంగా హిందూ శిల్పకళా నైపుణ్యం ఉట్టిపడేలా నిరానమణాలుచేసారు. 300 హైటెక్ సెన్సార్లను ఏర్పాటుచేసారు. బిఎపిఎస్ అంతర్జాతీయ వనయవహారాల అధిపతి స్వామి బ్రహ్మవిహారీదాస్ మాట్లాడుతూ నిర్మాణంలో ఖనిజాన్ని వాడలేదని, ఫ్లైయాష్‌ను వినియోగించామని, కాంక్రిట్‌మిక్స్‌లో కూడా 55శాతం సిమెంట్‌ఋ మార్చి కర్బన ఉద్గారాలు తగ్గేవిధంగా నిర్మాణంజరిగిందన్నారు. మందిర నిర్మాణమేనేజర్ మధుసూధన్ పటేల్‌మాట్లాడుతూ శాస్త్రీయపరిజ్ఞానాన్ని జోడించి నానో టైల్స్, హెవీగ్లాస్ ప్యానెళ్లను వినియోగించామన్నారు. 18 లక్షల ఇటుకలు, ఏడు లక్షల పనిగంటలతో 1.8 లక్షల క్యూబిక్ మీటర్ల శాండ్‌స్టోన్‌వినియోగించామన్నారు. నగారా శైలిలో దేవాలయాలునిర్మించామన్నారు. దేవాలయంలోని వలంటీర్ ఉమేష్‌రాజా మాట్లాడుతూ 20 వేల టన్నుల శాండ్‌స్టోన్ రాజస్థాన్‌నుంచి వచ్చాయని, 700 కంటైనర్లలో రప్పించామన్నారు. అలాగే ఇటలీనుంచి తెచ్చిన తెల్లనాపరాయిని నేరుగారాజస్థాన్‌పంపించి అక్కడ చెక్కించిన తర్వాత నేరుగా యుఎఇకి రప్పించినట్లు తెలిపాడు.



ఎంపికైన అభ్యర్థులకు బుధవారం హైదరాబాద్‌లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు తుమ్మల, పొన్నం, జూపల్లి, డిజిపి తదితరులు

# పదేళ్లు నేనే సిఎం

>> ఆనాటి ప్రభుత్వం వేసిన చిక్కుముడులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. నర్సింగ్ ఆఫీసర్స్, సింగరేణి ఉద్యోగాల్లో చిక్కుముడులు విప్పి నియామకాలు పూర్తి చేశామన్నారు. మాట ఇచ్చినట్లుగానే 15 రోజుల్లో కానిస్టేబుల్స్‌కు నియామకపత్రాలు అందిస్తున్నామన్నారు. కెసిఆర్ తన బంధువులకు, కుటుంబ సభ్యులకు పదవులు లేకపోతే వంద రోజులు కూడా ఆగలేకపోయారు. కానీ కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న నిరుద్యోగుల గురించి ఆలోచించలేదన్నారు. గత బిఆర్ఎస్ సర్కారు తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కెసిఆర్ సర్కారు తీసుకున్న నిర్ణయం, ఒక్క సంతకంతో కెసిఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారని, కృష్ణా జలాలకు మరణ శాపంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. అది మేడిగడ్డ కాదు. మేడిపండు పొట్ట విప్పితే పురుగులు బయటపడతాయనే నల్లగొండలో సభ పెట్టారన్నారు. వారి తప్పును కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ సర్కార్‌పై ఎదురుదాడికి దిగుతున్నారని మండిపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధికోసమే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌తో కలిసి కెసిఆర్ కొత్తనాటకానికి తెర తీశారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర న్యాయమైన హక్కుల కోసం ఢిల్లీలో కొట్లాడుతామంటే ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్‌ను అసెంబ్లీకి రమ్మంటే రాలే, నీళ్ల మీద చర్చ అంటే రాలే కానీ నల్లగొండకు పోయి బీరాలు పలుకుతున్నారన్నారు. పాలిచ్చే బర్రెను ఇంటికి పంపి, దున్నపోతును తెచ్చుకున్నారని పొంకనాలు పలుకుతున్నారన్నారని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో అటెండర్ ఒకాయన ఎదురుపడి, ఒకమాట చెప్పిండు కంచర గాడిదను ఇంటికి పంపి-రేసు గుర్రాన్ని తెచ్చుకున్నామని చెప్పమన్నారు. ఏ రేసుకు వెళ్లినా గుర్రాలదే గెలుపు, కంచెర గాడిదలకు అధికారం ఇక కలగానే మిగులుతుందన్నారు. నన్ను చంపుతారా అని కెసిఆర్ అంటుండు, చచ్చిన పామును ఎవరైనా చంపుతారా? కెసిఆర్ నీ పని అయిపోయింది... ఖేత్ ఖతం దుఖాన్ బంద్, ఆయనంట మళ్లీ వస్తారంట, ఎట్లా వస్తారు నడవనీకే చక్కగా అవ్వటం లేదు. ఈ తెలంగాణను మీ కుటుంబం కోసమే బలిచ్చిన మిమ్మల్ని పిల్లలు పోలీసులై లాఠీలతో కొట్టి లాకప్‌లో వేస్తారు' అని రేవంత్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి బయటకు తీస్తుండటంతో ప్రజలను పక్కదారి పట్టించుకునేందుకు మరోసారి నీళ్లదారి పట్టారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అందులో భాగంగానే నల్లగొండలో సభ పెట్టి ప్రభుత్వంపై విమర్శలు చేశారని మండిపడ్డారు.

మరోసారి సిఎం అవుతానంటూ ప్రగల్బాలు పలుకుతున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ సర్కార్ పదేళ్ల పాలనలో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారన్న సిఎం రేవంత్‌రెడ్డి, జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఏ తప్పు లేకుండా ఎవరికి నష్టం జరగకుండా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. పంజాబ్ తరహాలో రాష్ట్రాన్ని మార్చేందుకు మత్తుపదార్థాలు ముఠాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయన్న రేవంత్‌రెడ్డి, వారిపై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. గంజాయి మొక్కలు ఉండొద్దన్న ఆయన, మత్తు పదార్థాలను సమూలంగా నాశనం చేస్తామని ప్రతినబూనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, డిజిపి రవిగుప్తా సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
షష్ఠి ఉ.10.13, అశ్విని ఉ.9.25
వ.సా.6.45-8.19, దు.ఉ.10.34-11.20
2) మ.3.11-3.57, ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.5.00-6.10
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు అనుకూలంగా వుండును. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మిథునం:** ఉద్యోగులకు మంచి గుర్తింపు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కర్కాటకం:** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** బంధువులలో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**కన్య:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులు తొలగును.

**తుల:** కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు.

**వృశ్చికం:** పాత బాకీలు వసూలవుతాయి. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** ఇంటా బయటా అనుకూలంగా వుండును. శ్రమ పెరుగుతుంది. వాహనయోగం.

**కుంభం:** సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం:** సంతానం నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మే 26న ప్రిలిమినరీ.. అక్టోబర్ 19న మెయిన్స్

>> అమలు చేస్తారు. ఓబీసీతోపాటు ఇతరులకు ఫీజు రూ. 100. ఫీజు నుంచి మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు మినహాయింపు ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాలను విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, హైదరాబాద్, వరంగల్ లో ఏర్పాటు చేశారు. ఇక అక్టోబర్‌లో నిర్వహించే మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్, విజయవాడలో మాత్రమే కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# హైకోర్టుకు ఇద్దరు జడ్జిలు బదలీ

>> చేరింది. జస్టిస్ మౌషమీ భట్టాచార్య అభ్యర్థన మేరకు ఆమెను తెలంగాణ హైకోర్టుకు బదలీచేశారు. తనను కోల్‌కత్తా హైకోర్టు నుంచి ఎక్కడికైనా బదలీ చేయాలని ఈ నెల 12 న ఆమె అభ్యర్థించారు. ఆమె అభ్యర్థనను పరిశీలించిన కొలీజియం బదలీని ఆమోదించింది. జస్టిస్ మౌషమీ భట్టాచార్య 1967 వ సంవత్సరం అక్టోబర్ 27 న జన్మించారు. 1997 నవంబర్ 19 న న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. కోల్‌కత్తాతో పాటు ఢిల్లీ, పాట్నా, హైదరాబాద్ హైకోర్టులు, సుప్రీంకోర్టులలో ప్రాక్టీస్ చేశారు. సివిల్, కంపెనీ, రాజ్యాంగం, మధ్యవర్తిత్వం కేసులను వాదించడంలో దిట్టగా పేరుగడించారు. 2017 సెప్టెంబర్ 21 న కోల్‌కత్తా హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2019 సెప్టెంబర్ 16 న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

**కోడుకు ఒకే కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నందున బదలీ కోరిన జస్టిస్ పాల్ ....**

తెలంగాణ హైకోర్టుకు బదలీపై వచ్చిన జస్టిస్ సుజాయ్ పాల్ మధ్యప్రదేశ్‌కు చెందిన వారు. 1964 జూన్ 21 న జన్మించారు. 1990 లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. మధ్యప్రదేశ్ హైకోర్టులో సివిల్, రాజ్యాంగం. సర్వీస్ కేసులను వాదించారు. 2011 మే 27 న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 ఏప్రిల్ 14 న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జస్టిస్ సుజాయ్ పాల్ కొడుకు మధ్యప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నందున తనను వేరే హైకోర్టుకు బదలీ చేయాలని ఈ నెల 12 న సుప్రీంకోర్టు సిజేను అభ్యర్థించారు. ఆయన అభ్యర్థనను చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం పరిశీలించి జస్టిస్ పాల్ బదలీకి ఆమోదం తెలిపింది.

# వ్యవసాయ యార్డుల్లో పసుపు ధరలు ఆశాజనకం

## క్వింటాలు రూ.13 వేలు దాటిన రేటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పసుపు ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉండటంతో మార్కెట్లకు వాటి రాక పెరిగింది. తెలంగాణలోని ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పసుపునకు మంచి ధరలు పలుకుతున్నాయి. ప్రధానంగా తెలంగాణలోనే పసుపు కొనుగోళ్లకు కీలకమైన నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు గత కొన్ని రోజులుగా పసుపు ఉత్పత్తులు కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. నాణ్యతను బట్టి వ్యాపారులు క్వింటాలుకు 9 వేల రూపాయల నుండి 13 వేల రూపాయలకు పైగా కొనుగోలు చేస్తున్నారు. క్వింటాలు పసుపు ధర 10 వేల రూపాయలు, బల్బు, ఫింగర్ వెరైటీలను ఎండిన, పరిశుభ్రమైన పరిస్థితుల్లో మంచి ధరలు పలుకుతున్నాయి. బుధవారం రోజున మార్కెట్‌కు 4,675 క్వింటాళ్ల పసుపు ఫింగర్ వెరైటీ రాగా క్వింటాలుకు గరిష్టంగా 13,212 రూపాయలు, కనిష్టంగా 8,030 రూపాయలు పలికింది. టెర్మరిక్ బల్బ్ 2,580 క్వింటాళ్లు రాగా క్వింటాలుకు గరిష్టంగా 11,413 రూపాయలు, కనిష్టంగా 7,006 రూపాయలు, టెర్మరిక్ చూర 623 క్వింటాళ్లు రాగా, క్వింటాలుకు గరిష్టంగా 10,999 రూపాయలు, కనిష్టంగా 8 వేల రూపాయల చొప్పున ధరలు పలికాయి. ఈ విధంగా ధరల పెరుగుదల దృష్ట్యా రైతులు పంటను అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకువస్తున్నారు. నిజామాబాద్ మార్కెట్ యార్డుకు నిర్మల్, జగిత్యాల తదితర జిల్లాలతో పాటు, ఆర్మూర్ తదితర ప్రాంతాల నుండి రోజుకు నాలుగు వేల క్వింటాళ్ల చొప్పున పసుపు రావడం విశేషం.

# కమలం గుర్తుకు ఓటేస్తే రాముడికి వేసినట్లే

## మోడీని మళ్లీ ప్రధానమంత్రిని చేస్తేనే న్యాయం

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



ప్రజాహితయాత్ర మాట్లాడుతున్న బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రాముడికి వేసినట్లేనని అందరు ఒక దిక్కే ఓటు వేయాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పిలుపునిచ్చారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజాహితయాత్ర రాజన్న సిరిసిల్ల జిల్లాలో కొనసాగుతోంది. బుధవారం జిల్లాలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని ఈసారి అందరు పువ్వు గుర్తుకు ఓటు వేస్తే రామునికి వేసినట్లేనని పేర్కొన్నారు. రాముడి గుడి కట్టినా నరేంద్ర మోడీ కావాలా...? గుడి కడితే పోనీ కాంగ్రెస్ పార్టీ కావాలా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు ఓటు వేస్తే మోరిలో వేసినట్టేన్నారు. కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం అసెంబ్లీ ఎన్నికలకు ముందే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించి నివేదిక రూపొందించి చర్యలు తీసుకోవాలని కోరినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్ష కోట్ల ప్రజాదనాన్ని వృదా చేసిన కెసిఆర్ సహ బాధ్యులను అరెస్ట్ చేయడం లేదని వారి ఆస్తులు ఎందుకు జప్తు చేయడం లేదో సమాధానం చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి గెలుపు ఖాయమని తేలడంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కాళేశ్వరం, కృష్ణా నీటి పం పకాల పేరుతో పరస్పరం దూషించు కుంటూ డ్రామలాడుతున్నాయని మండ పడ్డారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరిపిస్తామని చెప్పిన మాట ఎందుకు తప్పుతున్నారో ప్రజలకు తెలుపాలని బండి డిమాండ్ చేశారు. టిక్కెట్ కోసం కన్నకొడుకు పేరునే మార్చేసిన ఘనుడు కెసిఆర్ అని కెటిఆర్ అసలు పేరు కల్వకుంట్ల అజయ్‌రావు అని ఎన్‌టిఆర్ పేరు పెట్టుకుని టిక్కెట్ తెచ్చుకున్న మోసగాడు కెసిఆరని ఆరోపించారు. అబద్ధాలు చెప్పడంలో కెటిఆర్ అయ్యను మించిపోయాడని విమర్శించారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి రాణి రుద్రమ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే లాస్యను పరామర్శించిన మాజీ మంత్రి కెటిఆర్



కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందితను పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నల్లగొండలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే లాస్య నందిత స్వల్ప గాయాలకు గురైంది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) పరామ ర్శించారు. ప్రమాదం జరిగిన పూర్వ పరాలను, లాస్య ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే లాస్య త్వరగా కోలుకోవాలని కేటీఆర్ అకాం క్షించారు. ఆయనతోపాటు మల్కాజిగిరి ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత తదితరులు పాల్గొన్నారు.

# శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో మరోమలుపు

## నిందితుడి డ్రైవర్, అటెండర్ అరెస్టు..

## ముగ్గురు బినామీల సుదీర్ఘ విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ డైరక్టర్, రెరా మాజీ కార్యదర్శి శివబాల కృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో బుధవారం నాడు మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో శివబాలకృష్ణ వద్ద అటెండర్‌గా పనిచేసిన హబీబ్, డ్రైవర్‌గా పనిచేసిన గోపిలను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. శివబాలకృష్ణ వసూలు చేసిన లంచాల వ్యవహారంలో వీరిద్దరు కీలకంగా వ్యవహరించినట్లు ఎసిబి విచారణలో తేలడంతో ఇ ద్దరిని అరెస్టు చేశారని తెలిసింది. శివబాలకృష్ణ లంచాలన్నీ వీరిద్దరు దగ్గరుండి వసూలు చేసేవారని ఎసిబి తేల్చింది.

ఈ క్రమంలోనే హబీబ్, గోపిలకు శివబాలకృష్ణ ఆ స్తులు సమకూర్చినట్లు, ఖరీదైన కార్లను గిఫ్టలుగా ఇచ్చినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలోనే శివ బాలకృష్ణ బినామీ ఆస్తుల్లో అనేకం వీరిద్దరి వద్ద వుందని అ నుమానిస్తున్న ఎసిబి ఇద్దరిని అరెస్టుచేసి విచారణ చేయసాగింది. శివబాలకృష్ణ కేసును విచారిస్తున్న ఎసిబి జాయింట్ డైరక్టర్ సుధీంద్ర దీనిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**బినామీల సుదీర్ఘ విచారణ**

ఇదిలావుండగా శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో కీలకంగా వున్న అత ని బినామీలు ముగ్గురిని ఎసిబి అధికారులు బుధవారం నాడు సుధీర్ఘంగా విచా రించారు. శివబాలకృష్ణ బినామీలుగా అనేక మంది వున్నట్లు గుర్తించిన ఎసిబి అ ధికారులు ఇందులో నలుగురు కీలకంగా వున్నారని తేల్చింది.

వీరిలో సత్యనా రాయణ, భరత్, భరణిలకు ఎసిబి అధికారులు మంగళవారం నోటీసులు ఇవ్వడం తెలిసిందే.

వీరు బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎసిబి కార్యాలయానికి విచారణ నిమిత్తం రాగా ఏడు గంటలకు పైగా ఎసిబి అధికారులు విచారించారు. విచారణ సందర్భంగా ముగ్గరిని శివబాలకృష్ణ బినామీ ఆస్తుల గురించి ప్రశ్నించినట్లు సమాచారం. శివబాలకృష్ణ బినామీలుగా ఈ ముగ్గరు ఎప్పటి నుంచి వున్నారనే దానిపైనా ఎసిబి ఆరా తీసింది.

# మార్చి మొదటివారంలో రాష్ట్రానికి ప్రధాని?

## హైదరాబాద్‌లో భారీ బహిరంగసభకు ప్లాన్

## బిజెపి విజయ సంకల్పయాత్రలకు సర్వంసిద్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖచ్చితంగా పది పార్లమెంటు స్థానాలను గెలుపొందడమే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతుంది. అందులో భాగంగానే బస్సు యాత్రలు, బహిరంగ సభలు నిర్వహించనున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలలో సిట్టింగ్ స్థానాల్లో ఉన్న నేతలు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే నియోజకవర్గాలలో యాత్రలను ప్రారంభించి ప్రచారం చేపడుతున్నారు. రాష్ట్రంలో తాము ఒంటరిగానే పోటీ చేస్తామని బిజెపి అగ్రనేతలతో పాటు, రాష్ట్ర నేతలు ఇప్పటికే ప్రకటించారు. 17 పార్లమెంటు స్థానాలలో పోటీ చేస్తామని అందులో ఖచ్చితంగా 10 స్థానాలు గెలిచి తీరుతామని రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రచారం ముమ్మరం చేసేందుకు విజయసంకల్పయాత్ర పేరుతో బస్సు యాత్రలకు సిద్దమయ్యారు. మొత్తం 17 పార్లమెంటు స్థానాలను ఐదు విభాగాలు విభజించారు.

ఈ 17 పార్లమెంటు స్థానాలలో ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటనకు సంబంధించిన ప్రణాళికను సిద్దం చేశారు. విజయసంకల్ప యాత్రను ఈనెల 20వ తేది నుంచి మార్చ 1వ తేది వరకు కొనసాగనుంది. ఐదు క్లస్టర్లలోని జరగనున్న ఈ యాత్రంలో రెండు క్లస్టర్‌లలో యాత్ర రెండు రోజులు పొడగించే అవకాశం ఉంది. మార్చి 1వ తేదీ బదులు 3, 4 తేదీలలో ముగిసే అవకాశం ఉంది. ఈ ఐదు యాత్రలన్ని హైదరాబాద్‌లో ముగిసే విధంగా ప్రణాళిక సిద్దం చేశారు. అన్ని యాత్రలను గడువులోగా ముగించాలని, అనివార్యమైతే తప్ప పొడగించవద్దని నేతలకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సూచనలు చేశారు. యాత్రలన్ని ముగిసిన తరువాత భారీ బహిరంగ సభను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ బహిరంగ సభకు ప్రధాన మంత్రి నరేంద్రమోడి రానున్నారు. మార్చి 3వ తేది గానీ, 4వ తేదిగానీ ప్రధాని రాష్ట్రానికి రానున్నారు. మొత్తం ఈ యాత్ర 4238 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది.

# బైక్‌ను కారు ఢీకొన్న ఘటనలో ఎక్సైజ్ సిఐ మృతి.. ఎస్సైకి గాయాలు



సాదిక్‌అలీ (ఫైల్)

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాంగ్‌రూట్‌లో అతివేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొన్న సంఘటనలో ఎక్సైజ్ సీఐ మృతిచెందగా... ఎస్సై తీవ్రంగా గాయపడ్డాడు. ఎల్.బి.నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... చార్మినార్ ఎక్సైజ్ సీఐ సాదిక్‌అలీ(40), నారాయణగూడ ఎక్సైజ్ ఎస్సై కాజావల్లి మొహినుద్దిన్ ముసారాంబాగ్ ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఉంటున్నారు. మంగళ వారం రాత్రి ఇద్దరు కలిసి ఎల్.బి.నగర్ సమీపంలో ఒక ఫంక్షన్‌కు హాజరై రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(టిఎస్ 11 ఇయు 5317)పై తిరిగి మలక్‌పేట వైపు వెళ్తున్నారు. అర్థరాత్రి 12.30 గంటల సమయంలో సరూర్‌నగర్ స్టేడియం సమీపంలోని పెట్రోల్‌బంక్ వద్దకు చేరుకోగా వారి వైక్‌ఙు ఎదురుగా రాంగ్‌రూట్‌లో వచ్చిన టాటా నెక్సాన్ కారు(టిఎస్ 08 జెవి 1709) ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇరువురిని పోలీసులు కామినేని ఆసుపత్రికి తరలించగా.. తీవ్రగా గాయపడిన సాదిక్‌అలీ అప్పటికే మృతిచెందనట్లుగా వైద్యులు తెలిపారు. కాజావల్లి మొహినుద్దిన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యువతలో స్ఫూర్తి నింపేందుకే రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు

## సచివాలయానికి ఎదురుగా సిఎం రేవంత్ శంకుస్థాపన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** యువతలో స్పూర్తి నింపేందుకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటుకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, పలువురు ఇతర నేతలు పాల్గొన్నారు. నాటి రాజీవ్‌గాంధీ పాలనలో తీసుకున్న నిర్ణయాలు దేశంలో ఐటి రంగానికి బలమైన పునాదులు వేశాయని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకున్నామంటే దానికి రాజీవ్‌గాంధీ పాలన సంస్కరణలే అని వెల్లడించారు.



సచివాలయం ఎదురుగా బుధవారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు

దేశ యువతకు రాజీవ్‌గాంధీ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. ఓ వైపు సచివాలయం, మరోవైపు అమరవీరుల స్థూపం,ట్యాంక్‌బండ్‌పైఎందరో త్యాగమూర్తుల విగ్రహాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఒక పక్క అంబేద్కర్,మరోపక్క ఇందిరాగాంధీ,పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి విగ్రహాలు ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్నాయని, ఇక్కడ రాజీవ్‌గాంధీ విగ్రహం లేని చోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహానేత రాజీవ్‌గాంధీ, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని స్పష్టం చేశారు. ఆ ఆదర్శ నాయకుడి విగ్రహం సచివాలయం పరిసరాల్లో లేకపోవడం లోటుగా కనిపించిందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ లోటును తీర్చడానికి భారీ స్థాయిలో రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. ఆయన విగ్రహం కేవలం జయంతి,వర్ధంతులకు దండలు వేసి దండాలు పెట్టడానికి కాదని పేర్కొన్నారు. మహానుభావుల విగ్రహాలు చూసినప్పుడు వారి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్న భావన మనకు కలగాలన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే సందర్భమన్నారు. సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం ఉన్నన్ని రోజులు ఈ సందర్భంగా గుర్తుంటుం దన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. సోనియాగాంధీ చేతుల మీదుగా రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణ భారీ స్థాయిలో చేయనున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో విగ్రహ తయారీపై దృష్టి సారించాలని సిఎం సూచించారు.

# రాచకొండ కొత్వాల్‌గా తరుణ్‌జోషి బాధ్యతల స్వీకారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** శివార్లలోని రాచకొండ పోలీసు కమిషనరేట్ కొత్వాల్‌గా డాక్టర్ తరుణ్ జోషి బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించా రు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన గొట్టె సుధీర్ బాబు తెలంగాణ మల్టీ జోన్ 2 ఐజిగా బదిలీ అవడం తెలిసిందే. సుధీర్ బాబు నుంచి కొత్త పోలీసు కమిషనర్ డా క్టర్ తరుణ్ జోషి బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషన రేట్‌కు చెందిన పలువురు డిసిపిలు, ఇతర అధికా రులు పాల్గొన్నారు. కాగా 2004 బ్యాచ్‌కు చెందిన ఐపిఎస్ అధికారి డాక్టర్ తరుణ్ జోషి ఎంబిబిఎస్ పట్టభద్రుడు. పంజాబ్‌కు చెందిన ఆయన ఉమ్మడి ఎపి హయాంలో ఎపి కేడర్‌కు ఎంపికయా ్యరు. రాష్ట్రంలోని పలుచోట్ల పనిచేసిన ఆయన దక్షిణ మండల డిసిపిగానూ, సిటీ స్పెషల్ బ్రాంచి జాయింట్ సిపిగానూ, వరంగల్ కమిషనర్‌గానూ, పోలీసు శిక్షణా విభా గం ఐజిగానూ పని చేసి సమర్థుడైన అధికారిగా పేరొందారు. ఇక్కడకు రాకముందు మల్టీ జోన్ 2 ఐజిగా విధులు నిర్వహించారు.

**తూర్పు మండల డిసిపిగా బాధ్యతలు చేబట్టిన గిరిధర్**

ఇదిలా ఉండగా నగర పోలీసు విభాగంలోని తూర్పు మండల డిసిపిగా గిరిధర్ బుధవారం బాధ్యతలు చేబట్టారు. ఇంతకుముందు ఆయన మల్కాజిగిరి ఎస్ఓటి డిసి పిగా పనిచేశారు. గ్రూప్ వన్ అధికారిగా నేరుగా డిఎస్‌పిగా పోలీసు శాఖలో చేరిన గిరిధర్ అంచలంచలుగా పదోన్నతులు అందుకుని ఎస్‌పి వరకు ఎదిగారు. ఇంతకుముందు ఆయన సుల్తాన్‌బజార్ ఎసిపిగా కొంతకాలం పనిచేశారు.

# గల్ఫ్‌లో ఆగిన గుండె..

## 85 రోజులకు గ్రామానికి మృతదేహం

**బెజ్జంకి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** జీవనోపాధి నిమిత్తం పొట్ట చేతిలో పట్టుకుని భార్య,పిల్లలను వదిలి గల్ఫ్ బాట పట్టిన కుటుంబ పెద్ద గుండెపోటుతో విదేశంలో మరణించడంతో ఆ కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మూడు నెలలుగా తమ తండ్రి మృతదేహం కోసం ఎదురు చూస్తున్న పిల్లల ఆశలు బుధవారం కొమురయ్య మృతదేహం ఇంటికి చేరింది. బెజ్జంకి మండలంలోని బేగంపేటకు చెందిన విలుముల కొమురయ్య జీవనోపాధి నిమ్మిత్తం గల్ఫ్ బాటపట్టి విసా గడువు పూర్తి కావడంతో తిరిగి ఇంటికి ప్రయాణమవుతుండగా గల్ఫ్ కంపెనీ యజమాని పొరపాటు వల్ల జైలు శిక్షకు గురై గత నవంబరు 19న ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో గుండెపోటుతో మరణించినట్లు తెలుస్తోంది.

# గుండె పోటుతో ఆటోడ్రైవర్ మృతి



శివకుమార్ (ఫైల్)

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** గుండె పోటుతో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండల పరిధి జంగరాయి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన శివకుమార్(39), ఆటోను నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి ఆటోలో ఎవరూ ఎక్కకుండా ఉచితంగా బస్సులో ప్రయాణిస్తున్నారు. గత కొంత కాలంగా ఆటోలో ఎవరూ ఎక్కడం లేదని, గిరాకి కూడ సరిగ్గా కావడం లేదని మనోవేదనకు లోనయ్యాడు. మూడు రోజుల క్రితం ఆనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరినప్పటికి ఆరోగ్యం కుదుటపడలేదు. మంగళవారం సాయంత్రం ఇంటికి వచ్చి, ఆటో గిరాకి సరిగ్గా కాక పోవడంతో ఆటో పైన ఉన్న ఫైనాన్స్ ఎలా కట్టాలో సతమతమ య్యేవాడని శివకుమార్ భార్య తెలిపారు. ప్రభుత్వం వల్లె తన భర్త మృతి చెందాడని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధానపాత్ర

## 12 పార్లమెంట్ స్థానాలను గెలుస్తాం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం. సునీతారావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో మహిళలదే ప్రధాన పాత్ర అని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎం. సునితరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మండల, బ్లాక్, బూత్, గ్రామస్థాయిల్లో మహిళా కాంగ్రెస్‌ను పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 12కిపైగా పార్లమెంట్ స్థానాలను గెలుపే లక్ష్యంగా పార్లమెంటరీ స్థాయి మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఓటు బ్యాంకు కీలకమైనదని, మహిళలతోనే విజయం సాధ్యమైందన్నారు. నామినేటెడ్ పదవుల్లో మహిళ కాంగ్రెస్‌కు 33 శాతం ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు.

# కేంద్రం వైఫల్యాలకు నిరసనగా రేపు బంద్

## కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌కు

## వామపక్షాల సంపూర్ణ మద్దతు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు కార్పొరేట్, మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాల వేదిక సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) సంయుక్తంగా దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చాయి. ఈ ఆందోళనకు తెలంగాణ రాష్ట్రంలోని వామపక్షాలు సంపూర్ణ మద్ధతు తెలియజేశాయి. తమ్మినేని వీరభద్రం(సీపీఎం), కూనంనేని సాంబశివరావు(సీపీఐ), పోటు రంగారావు(సీపీఐఎంఎల్ ప్రజాపంథా), చలపతిరావు(సీపీఐఎం న్యూడెమోక్రసీ), గాదగోని రవి(ఎంసీపీఐయు), సీహెచ్ మురహరి(ఎస్‌యూసీఐయు), సాధినేని వెంకటేశ్వరరావు(సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), జానకి రాములు(ఆర్ఎస్‌పీ), బి సురేందర్‌రెడ్డి(ఫార్వర్డ్ బ్లాక్), ఎం రమేష్‌రాజా(సీపీఐఎంఎల్ లిబరేషన్), ప్రసాదన్న(సీపీఐఎంఎల్) నాయకులు ఈ నెల 16న జరగనున్న సమ్మెకు సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తున్నట్టు ప్రకటించారు. దేశ రాజధాని ఢిల్లీ నగరానికి ఇప్పటికే రైతులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారని నాయకులు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతుల ప్రదర్శన మీద తీవ్ర నిర్బంధ ప్రయోగిస్తుందని మండిపడ్డారు.

## బిఆర్ఎస్ హయాంలో..

# ఒక్క కుటుంబానికే పరిమితమైన బంగారు తెలంగాణ

## మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో అరాచక పాలన సాగిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2014 నుంచి మాజీ సీఎం కేసీఆర్ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కారని విమర్శించారు. బుధవారం శాసన మండలిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని ప్రగల్భాలు పలికిందనీ, అయితే, ఆ బంగారు తెలంగాణ కేవలం ఒక్క కుటుంబానికే పరిమితమైందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో పూర్తిగా రాచరిక పాలన సాగిందనీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిరుద్యో గులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా లక్షన్నర ఉద్యోగాలు ఇచ్చి తీరతామని స్పష్టం చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక ఆయన వాడిన భాష కారణంగా చట్ట సభల స్థాయి జరిగిందన్నారు.

# వరంగల్ జిల్లాను సిఎం రేవంత్ దత్తత తీసుకోవాలి: ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** అన్ని విషయాల్లో వరంగల్ పేరును వాడుకున్న కెసిఆర్ ఎందుకో జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరిం చారని, జిల్లాను అభివృద్ధి చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి దత్తత తీసుకోవాలని కాంగ్రెస్ సభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. బుధవారం శాసన సభలో 2024 -25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు.

**నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించాలి: అనిల్‌కుమార్‌రెడ్డి**

నియోజకవర్గాలకు సమాన ప్రాతిపదికన నిధుల కేటాయించాలని కాంగ్రెస్ సభ్యుడు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. మూసి రివర్ డెవలప్‌మెంట్‌కు రూ.1000 కోట్లు కేటాయించినందుకు హర్షం వ్యక్తంచేశారు. తమ నియోజకవర్గంలో వలిగొండ మండలం నుంచి మూసి నది ప్రవహిస్తోందని, ఇక కాలుష్యం బారి నుంచి తమకు విముక్తి కలుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

**ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టండి : పాయల శంకర్**

అన్ని విధాలుగా వెనుకబడి ఉన్న అదిలాబాద్ జిల్లాను సాగునీటిపరంగా ఆదుకునేందుకు ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును చేపట్టాలని బిజెపి సభ్యుడు పాయల్ శంకర్ కోరారు.

# రైతు రుణమాఫీపై మాటతప్పిన ప్రభుత్వం

## శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుకు ఈ బడ్జెట్‌లో అడుగులు పడలేదని ఎమ్మెల్సీ కవిత విమ ర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రోజే అమలు చేస్తామన్న రైతు రుణ మాఫీ ఏమైందని ప్రశ్నించారు. బుధవారం మండలిలో ఔటాన్ అకౌంట్ బడ్జెటపై చర్చ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడ్జెట్‌లో మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మస్తుతి, పరనింద అన్న విధంగా ఉందని పేర్కొన్నారు. సీఎం ప్రజా వాణిని వినడం లేదు ఢిల్లీ వాణినే వింటున్నారని ఆమె అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU డివిజన్, నల్గొండ
సంక్షిప్త టెండర్ ప్రకటన
Lr. నెం. D3/Tenders/17/2023-24/DPRENLG తేది: 10.02.2024
నల్గొండ జిల్లాలో PIU నల్గొండ డివిజన్ యొక్క నల్గొండ, నార్కెట్‌పల్లి, చిట్యాల మరియు నక్రేకల్ మండలాలలో మొత్తం అంచనా ధర రూ.69.90 లక్షలతో (1) సంఖ్య పనుల కొరకు దిగువ సంతకందారు టెండర్ కోరుతున్నారు. దరఖాస్తు చివరి తేది: 21.02.2024. టెండర్ షెడ్యూల్స్: 22.02.2024 తేదీన జారీ చేయబడతాయి. టెండర్ స్వీకరణ మరియు తెరచు తేది: 23.02.2024. తదుపరి వివరాల కొరకు DPRE PIU నల్గొండ యొక్క కార్యాలయం (ZPP కాంప్లెక్స్, 2వ అంతస్తు) మునిసిపల్ కార్యాలయం ఎదుట, నల్గొండ పట్టణం సంప్రదించండి.
సం/-. జిల్లా P.R. ఇంజనీర్ PIU, నల్గొండ.
DIPR.No.2710-DP/CL/Advt/1/2023-24 తేది: 14.02.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
NOTICE INVITNG TENDER (NIT)
REQUEST FOR PROPOSAL (RFP)
Tender Notice No:03/2023-24/CE(GVMC)/SE(P-I)/EE(PD-II)/Dt: 13-02-2024 (Item No.2)
GVMC desires to invite RFP for "Selection of The Vendor for Procurement of Horses and Development of Amenity Building with Changing Rooms, Toilets, Waiting, Café and Fitness Room at Mudasarlova Park, Visakhapatnam, Andhra Pradesh.".The details can be downloaded from website of www.apeprocurement.gov.in.
1. Download starting date : 15/02/2024 @ 5:00 PM
2. Download ending date : 22/02/2024 @ 3:00 PM
3. Last date of submission of bids : 22/02/2024 @ 4:00 PM
email : eepd2_gvmc@yahoo.co.in
Mobile No : 85019 49467
Sd/- Commissioner, GVMC

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ప్రమాదాలకు అంతం లేదా?

ఒకరు కాదు, ఇద్దరు కాదు, పదులు, వందల్లో కాదు. వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో ప్రజలు అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని ప్రభుత్వం ఎంత చెబుతున్నా ఎన్ని సమీక్షా సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఏమాత్రం తగ్గడం లేదు. రోడ్డెక్కిన మనిషి సురక్షితంగా ఇంటికి తిరిగివస్తాడన్న భరోసా లేదు. అభివృద్ధికి సోపానాలుగా వర్ధిల్లాల్సిన రహదారులు, వికలాంగమో, వీరస్వర్గమో అన్నట్లుగా దాపురిస్తున్నాయి. దేశవ్యాప్తంగా చూసినా ప్రమాదాలు భారీగానే జరుగుతున్నాయి. కేంద్ర రోడ్డురవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగు లక్షల అరవైఒక్కవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఆ ప్రమాదాల్లో లక్షా అరవైఎనిమిదివేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగు లక్షల నలభైమూడువేల మంది గాయపడ్డారు. అంతకుముందు యేడాది 2021తో పోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం,మరణాలు తొమ్మిదిన్నర శాతం మేర పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్రప్రభుత్వ లెక్కల ప్రకారం సగటున రోజూ పన్నెండు వందలకుపైగా రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటుంటే వాటిలో రోజూ నాలుగువందల అరవై రెండుమంది ప్రాణాలు వదులుతున్నారు. 2022లో 33శాతం రహదారి ప్రమాదాలు జాతీయ రహదారులపైనే జరుగుతున్నాయి. వాటిలో 36 శాతం మరణాలు ఆ రహదారులపైనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 2022లో 72శాతం రహదారి దుర్ఘటనలు జరగ్గా వాటిలో 75శాతం వ్యక్తుల మరణాలకు అతివేగమే కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవైశాతం వరకు 35ఏళ్లలోపు వయసు వారే. ఇక ప్రమాదాలకు గురవుతున్న వాటిలో మూడోవంతు ద్విచక్రవాహనాలే కారణం కావడం, హెల్మెట్లు ధరించకపోవడం వల్ల మరణించేవారే ఎక్కువ మందిఉంటున్నారు. ఆటోరిక్షాల కారణంగా కూడా సంభవిస్తున్న ప్రమాదాల్లో పాతికశాతంపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి యేటా పదిహేనువేల మందికిపైగా మరణిస్తుండగా అరవై వేల మంది గాయపడుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో యాభైవేల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా మూడు లక్షల మంది క్షతగాత్రులయ్యారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఐదేళ్లలో ఆసంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది. భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాలు పడిన, పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన ఆ అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటును తీర్చలేం, పూడ్చలేం. ప్రమాదాలకు గురై అసువులు బాసిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థిక స్తోమత లేక బంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోనివారు ఎందరో ఉన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే బయటకు వెళ్లిన మనిషి తిరిగి వచ్చేవరకు నమ్మకంలేని పరిస్థితులు దాపురించాయి. పెరుగుతున్న ఈ ప్రమాదాల్లో బలైపోతున్న అమాయకుల విషయం పాలకులకు తెలియంది కాదు. వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదనిపిస్తున్నది. సమీక్షలు,సమావేశాలకు కొరతలేదు. అధ్యయన కమిటీలు, నివేదికలు పరిశీలించి నిర్దిష్టమైన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేసినా కానీ అవి అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ఎన్నో ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇప్పుడే కాదు ఎన్నో ఏళ్ల నుంచి అటు రాష్ట్ర ప్రభుత్వాలు, ఇటు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నాయి. దేశస్థాయిలో రోడ్డు భద్రత ట్రాఫిక్ నిర్వహణపై ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ కార్యదర్శి అధ్యక్షతన 2005లో కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డు భద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ రోడ్డు భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేస్తూ 2007 ఫిబ్రవరిలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆ మేరకు కేంద్ర కేబినెట్ 2010 జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని ఆమోదించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఇటీవల కేంద్రం నిర్ణయించింది. రోడ్ల డిజైన్, నిర్మాణ ప్రణాళికలో భద్రతను అంతర్భాగం చేయాలని నిబంధనలను అతిక్రమించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. వాస్తవంగా 2024 నాటికే రోడ్డు ప్రమాదాల మరణాలను సగానికి తగ్గించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నా అది సాధ్యంకాదనే వాస్తవాన్ని గ్రహించి లక్ష్యాన్ని 2030 నాటికి పొడిగించింది. అప్పటికీ లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితులు కన్పించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మృతుల సంఖ్య ఊహించని రీతిలో పెరిగే అవకాశాలున్నాయి. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్సు ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. మద్యం సేవించి మరణాలకు కారకులైన వాహన చోదకులను జీవితంలో స్టీరింగ్ పట్టుకునే అవకాశం లేకుండా చేయడం లాంటి చర్యలు చేపట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

మనకు ఉన్న సంపదతో సంతృప్తి పడటం ఉత్తమం. మనకి ఉన్న జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

# ప్రజావాక్కు



## కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేక రకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీ ఉండదు. పేషెంట్ ప్రాణాలు కాపాడుకోవడానికి ఆ కుటుంబ సభ్యులు పడే బాధ వర్ణనాతీతం. ముఖ్యంగా కేన్సర్ బారినపడిన వ్యక్తులు కేన్సర్ వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగు పరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం. వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.

-ఎన్.రాజేష్‌కుమార్, నల్గొండ

## ట్రాఫిక్ స్నిగల్ ఏర్పాటు చేయాలి

హన్మకొండ జిల్లా గోపాల్‌పూర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్‌లో నాలుగు బాటల మధ్య ట్రాఫిక్ స్నిగల్ లేకపోవడం చేత నిత్యం అనేక ప్రమాదాలు జరిగి అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈరోడ్డుగుండా వేలాది స్కూల్ బస్సులు నడుస్తాయి. ఎవరు ఎలా వస్తారో తెలియదు. ఎటు పోతారో తెలియదు. విపరీతమైన వేగంతో రావడం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి అనేక మంది క్షతగాత్రులు అవుతూ ఉన్నారు. పోలీసు ట్రాఫిక్ శాఖ స్పందించి తక్షణమే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి.

-కె.సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

## గెలుపోటములు

పాలకులు ఎంత మంచివారయినా ప్రజలకు ఉపయోగపడే పనులు ఎన్ని చేసినా ఓడటం అనేది సహజం. ఓడిన వారు మరోసారి గెలవటమూ సహజమే. కొన్ని రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకి ఇలా జరుగుతూ ఉంది. అధికారమార్పిడి అనివార్యమవుతుంది. 2018లో ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా గెలవలేకపోయిన బిజెపి 2023లో అవే ఐదు రాష్ట్రాల్లో మూడింట్లో గెలిచి అధికారంలోకి రాగలిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## పథకం అమలులో జాప్యమెందుకు?

కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన పిఎం మిత్ర పథకం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,గుజరాత్ తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడుల్లో ఏడుపార్కుల ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు. దేశంలో 35 లక్షల చేనేత కార్మికులు జీడీపీలో నాలుగు శాతం వాటా కలిగి ఉన్న ఈ రంగంపైన మరింత శ్రద్ధతో పని చేయవలసి ఉంది. అంతేకాదు ఈ పార్కుల ఏర్పాటు ప్రారంభం అయితే దేశం ప్రపంచ టెక్స్‌టైల్ హబ్‌గా మారే అవకాశం ఉన్నది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 70వేల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## 'మహాలక్ష్మి'తో ఇబ్బందులు

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పేరిట ఆర్టీసీ బస్సులలో మహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈసౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయంరావడం లేదని ఆర్టీసీ బస్సులను రద్దు చేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయాణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

-అనుపమా, హైదరాబాద్

## నాణ్యమైన మందులు ఇవ్వండి

గంపెడు ఆశతో పేదలు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికిపోతే మరణపు కోరల్లో చిక్కుకుంటున్నారు. నాణ్యమైన మందులు లేకపోవడం, అరకొర సౌకర్యాలు, సమయానికి డాక్టర్లు అందుబాటులో లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొనే ప్రభుత్వంనాణ్యమైన మందులు సరఫరా చేసి పేదల ప్రాణాలు కాపాడగలరు. నాణ్యమైన మందులను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-రంగు శశిగౌడ్, సిద్దిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా?

**ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువతలో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజికంగా అభివృద్ధి చెందేవిధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది.**



మేకిరి దామోదర్

భారతదేశంలో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత. దశాబ్దాలు గడిచిపోయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై ఎన్నోనిధులు వెచ్చించినా ఆశించిన స్థాయిలో నాణ్యమైన విద్యను అందించడంలో విఫలమవుతున్నాయి. విద్యనుండి ప్రభుత్వం తప్పుకుంటూ ప్రైవేట్‌పరం చేయడంతో విద్య అంగడిలో సరుకై అందరికీ నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారుతుంది! మనదేశంలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయనే ఉద్దేశంతో భారత రాజ్యాంగంలో ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వాలే అందించాలని చెప్పడం జరిగింది. దానిని విస్మరించి విద్యావ్యాపారం చేయడం ఎంత మాత్రం క్షేమంకాదు. పాలకుల విధానాలతో అందరికీ నాణ్యమైన ఉచిత విద్యాహక్కును కోల్పోతున్నది సమాజం. విద్యాహక్కు పరిరక్షణకై సమాజం సామాజిక బాధ్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడాల్సి ఉంది. ఇదిలా ఉంటే పాఠశాల విద్యపై జాతీయ పరిశోధన శిక్షణ మండలి (ఎన్‌సిఈఆర్‌టీ) ప్రథమ్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. ఈ నివేదికలు పాఠశాల విద్యా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకోవడంలో విధానకర్తలను, విద్యావేత్తలకు తోడ్పడుతాయి. ప్రథమ్ సంస్థ నిర్వహించే వార్షిక విద్యాస్థితి సర్వే ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థుల పఠనాసక్తి, గణిత శాస్త్ర నైపుణ్యాలపై దృష్టి సారిస్తుంది. ఈ సంస్థ ఇటీవల వెలువరించిన నివేదిక దేశంలో పాఠశాల విద్యపై ఆందోళన కరమైన విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో 28 జిల్లాల్లో ప్రథమ్ సర్వే నిర్వహించారు. మన రాష్ట్రంలో 17-18యేళ్ల వయస్సున్న గ్రామీణప్రాంత యువతీ యువకుల్లో 40.10శాతం మంది చదువు మానేస్తున్నారు. అంటే ఇంటర్ తర్వాత వారు డిగ్రీ ఇతర ఉన్నత విద్యకు వెళ్లడం లేదు. ఇక 14-16 సం. వయసు వారిలో 22.10 శాతం మంది అటుపాఠశాలలో గాని, ఇటు కళాశాలలో గాని చేరడం లేదు. చదువుకుంటున్న వారిలోనూ అభ్యసనా సామర్థ్యాలు దారుణంగా ఉన్నాయి. 14-16సం. వయస్సు వారిలో సైతం రెండో తరగతి పాఠం తప్పులు లేకుండా చదవలేని దుస్థితి ఉన్నట్లు 'అసర్ సర్వే 2023' వెల్లడించింది. మన రాష్ట్రంలో అత్యధికంగా 9.8శాతం మంది అబ్బాయిలు పోలీసు, 20శాతం మంది అమ్మాయిలు నర్సులు అవుతామని చెప్పారు. దాదాపు 75శాతం మంది స్మార్ట్ ఫోన్ ఉంది. 91.40 శాతం మంది ఏదో ఒక సామాజిక మాధ్యమాన్ని వినియోగిస్తున్నారు. 14-16 యేళ్ల వయస్సు వారిలో 42.20 శాతం, 17-18ఏళ్ల వయసునవారిలో 50.30 శాతం మందే రెండవ తరగతి పాఠం సరిగ్గా చదవగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలనుసర్వేకు ఎంపికచేశారు. ఈ గ్రామీణ ప్రాంతాల్లో చదివే 14 నుంచి 18 యేళ్ల వయస్సు గల 35 వేలమంది విద్యార్థులతో సర్వేనిర్వహించారు. వీరిలో దాదాపు 20శాతం ప్రాంతీయ భాషల్లో ఉన్న రెండవతరగతి పాఠ్య పుస్తకాల్లోని పదాలు వాక్యాలను చదవలేకపోయారు. ఎన్‌సీఈఆర్‌టి-2017లో నిర్వహించిన సర్వేసైతం ఇదే విషయాన్ని తెలియచేసింది. అంటే దీనినిబట్టి ఆరేళ్లలో విద్యానాణ్యత మెరుగుపడలేదని అర్థమవుతుంది. విద్యార్థుల్లో సగం మంది చిన్నచిన్న భాగాహారాలను చేయలేకపోయారు. దాదాపు ఏడుశాతం విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లకుండా పనులబాట పడుతున్నట్లు నివేదిక వెల్లడించింది. ప్రాంతీయ భాషల్లో చదవడంలో బాలికలు, గణిత శాస్త్ర పరిజ్ఞానంలో



బాలురు మెరుగ్గా ఉన్నారు. తర్వాత కళలు, మానవీయ శాస్త్రాలకు సంబంధించిన కోర్సులను ఎంచుకోవడానికి విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం, సైన్స్‌కోర్సులలో అమ్మాయిల నమోదుశాతం తక్కువగా ఉంది. విద్యావిషయాల్లో వెనుకబడి ఉన్నా స్మార్ట్‌ఫోన్ వినియోగంలో పిల్లలు చురుగ్గా ఉన్నారు. సర్వేలో పాల్గొన్న విద్యార్థుల్లో సగానికిపైగా స్మార్ట్‌ఫోన్లు కలిగి ఉన్నారు. విద్యా సంబంధ అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, బిల్లులు చేయడానికి, బస్సు, రైల్వే టికెట్ బుక్ చేసుకోవడానికి, ఆన్‌లైన్ వీడియోలు చూడటానికి స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నట్లు వారువెల్లడించారు. కొవిడ్ తర్వాత పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగంపెరిగింది. గ్రామీణ, పట్టణప్రాంతాల మధ్య డిజిటల్‌విద్యలో అంతరాయం తగ్గడమే కాకుండా, పల్లె జీవితాలపై సాంకేతికత గణనీయమైన ప్రభావం చూపుతుంది. కావున గ్రామీణ యువతనూతన సాంకేతికతను నేర్చుకుని వినియోగించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితులను బట్టి పల్లె, పట్టణాల్లో నాణ్యమైన డిజిటల్ పాఠశాల విద్యను అందించడానికి ప్రభుత్వాలు పాటుపడాలి. అలాగే ప్రపంచంలో అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన చైనా, సింగపూర్, అమెరికా, ఫిన్లాండ్ తదితర దేశాల ప్రయోగాత్మకత, పరిశీలన వంటి బోధన పద్ధతులను అమలుచేయాలి. విద్యార్థుల సమగ్ర వికాసానికి, నిర్భయంగా తమ కాళ్ల మీద నిలబడేలా తీర్చిదిద్దాల్సి ఉంది. పరీక్షల్లో ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగాన్ని పొందాలనే ఏకైక లక్ష్యంతోనే భారత్‌లో పిల్లలు చదువులు కొనసాగిస్తున్నారు. కానీ తమజీవిత లక్ష్యాల సాధనకు అవసరమైన అసలైన జ్ఞానం వారికి అందడం లేదు. విద్యార్థులలో చదువుపట్ల భయం, ఆందోళన తొలగించేలా పాఠశాల విద్యలో సరైన సంస్కరణలు తేవడం తప్పనిసరి. విద్యార్థులు తమ మేధస్సును పూర్తిస్థాయిలో వినియోగించే విధంగా బోధన, అభ్యసన పద్ధతులు తీర్చిదిద్దాలి. బట్టీ విధానాన్ని తొలగించాలి. కార్పొరేట్ విద్యాసంస్థలు మార్కులే లక్ష్యంగా చేసుకొని బట్టీవిధానాన్ని ప్రోత్సహిస్తూ విద్యార్థుల లోని వినూత్నతకు, సృజనాత్మకతకు మంగళం పాడుతున్నారు. ప్రచార పటాటోపమే తప్ప, విద్యార్థి సమగ్ర వికాసానికి విఘాతం కలుగుతుందనే వాస్తవాన్ని ప్రభుత్వాలు, సమాజం గ్రహించడం లేదు. దీనికితోడు ప్రభుత్వ విద్యలో మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ లోపం, అధికసంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ విద్యలో గత మూడు దశాబ్దాలుగా క్యు.ఐ.పి, సి.ఎల్.ఎ.పి.ఎస్, ఎల్.ఇ.పి, సి.సి.ఇ., 3ఆర్, తొలిమెట్టు, ఉన్నతి లాంటి నిష్ప్రయోజన ప్రయోగాలను ప్రవేశపెట్టి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు తోడు, బోధనలో స్వేచ్ఛ లేకుండా చేస్తున్నారు. జనవరి 2018 సంవత్సరం నుండి నీతి (ఎన్ఐటిఐ) ఆయోగ్ ఆధ్వర్యంలో సస్టెయిన బుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్-ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్ (ఎస్ఏటిహెచ్) ప్రారంభించబడింది. దీనిద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేత విద్య, ఆరోగ్యరంగాలను మార్చాలనేది లక్ష్యం. 2023లో వీరుసర్వే ద్వారా గుర్తించిన అంశాలు. అవి దేశంలో 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పనిచేస్తున్న టీచర్ల పంపిణీ కూడా సమ పద్ధతిలో లేదు. అన్నిరాష్ట్రాలకు ఆర్థికభారం భరించే శక్తిలేదు. కాబట్టి కేంద్ర సహకారం అందించాలి. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో రెండు నుండి ఐదు లక్షల మంది ఉపాధ్యాయులకు సరైన శిక్షణ లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలకు ప్రోత్సహం అవసరం. విద్యారంగానికి భారీ బడ్జెట్‌తో, మేధావులు, విద్యాభిమానులు సూచనలతో నిర్మాణాత్మకమైన చర్యలు అత్యంత అవసరమని వెల్లడించింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా, యువ జనాభా కలిగిన దేశంగా భారత్ వర్ధిల్లుతుంది. కావున విద్యార్థులకు సరైన భవిష్యత్తు నిర్మించడంలో అవసరమైన నాణ్యమైన విద్యానైపుణ్యాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ భారతదేశాన్ని పురోగమింప చేయడానికి నాణ్యమైన విద్యను అందించడం ఒక్కటే సరైన మార్గం. యువత సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడం, యువత లో నాయకత్వ లక్షణాలు, అభివృద్ధి, ఆరోగ్యం, సామాజి కంగా అభివృద్ధి చెందే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వాలపై ఉంది. ●

# తొలి అడుగు బడ్జెట్‌లో సానుకూల ఆశావాదం

**డాక్టర్ తిరునహరి శేషు**

తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తన ఎన్నికల హామీలను నిలబెట్టుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందనే చెప్పాలి. 2024-25 ఆర్థికసంవత్సరానికి 275891 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కొత్త ప్రభుత్వం తన ప్రాధాన్యతలను స్పష్టం చేసిందనే చెప్పాలి. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాల కంటే 51వేల కోట్ల రూపాయల అదనపు బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలను పెంచి ఖర్చుచేయకుండా ప్రజలను మభ్యపెట్టడం అనే హామీ ఇస్తూ బడ్జెట్ కేటాయింపులను పూర్తిస్థాయిలో ఖర్చు చేస్తూ లక్ష్యాలను చేరుకోవడానికి తెలంగాణ ప్రజల కోసం ఏ సాహసం, ఏ త్యాగం చేయాడానికైనా ఎంతటి కష్టమైనా పడటానికి సిద్ధంగా ఉన్నామని బడ్జెట్ ప్రసంగంలో చెప్పటం ప్రజలలో ప్రభుత్వంపై విశ్వాసం కల్పించే ప్రయత్నం చేశారనే చెప్పాలి. వాస్తవిక బడ్జెట్ ప్రతిపాదన చేస్తున్నామనే మాట చెబుతూ గ్రామీణ అభివృద్ధికి నీటిపారుదల రంగాల అభివృద్ధికి కేటాయింపులను పెంచడమే కాకుండా సంక్షేమానికి సంక్షేమ రంగానికి పెద్దపీట వేశారనే చెప్పాలి. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వంగా 53196 కోట్ల రూపాయలను కేటాయించి మాట నిలబెట్టుకునే ప్రయత్నంలో తొలి అడుగు



వేసింది అని చెప్పాలి. మొత్తం బడ్జెట్‌లో ఆరు గ్యారంటీల అమలుకి సింహభాగం కేటాయించారంటే అది ఒక విధంగా సాహసం అనేచెప్పాలి. రైతు భరోసా చేయూత, గృహజ్యోతి, మహాలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు లాంటి గ్యారంటీలను పూర్తిస్థాయిలో సంతృప్తిస్థాయిలో అమలు చేయాలంటే మరొక 20 వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన అవసరం ఉంటుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకానికి 12వేల కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేయలేదు కానీ ఈ బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి 7740 కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ కేటాయింపులతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకమైన ప్రధానమంత్రి రోజ్‌గారి యోజన పథకంతో అనుసంధానం చేసుకోగలిగితే పేదల సొంత ఇంటి కల లక్ష్యాన్ని చేరుకోవచ్చనే నమ్మకాన్ని ఈ ప్రభుత్వమైనా ప్రజలకు కల్పించాలి. విద్యారంగానికి వ్యవసాయ రంగానికి మరింత ఎక్కువ నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తే బాగుండేది. బడ్జెట్‌లో అభివృద్ధికి సహకరించే మూలధన వ్యయం 24వేల కోట్ల రూపాయల నుండి 29వేల కోట్లరూపాయలకు పెంచటం ఆహ్వానించదగిన పరిణామమే. బడ్జెట్ నిధులు పన్నుల ద్వారా లక్షాముప్పై ఎనిమిదివేల కోట్ల రూపాయలు అప్పుల ద్వారా 59వేల కోట్ల రూపాయలను సమకూర్చుకోవాలనే నిర్ణయం భవిష్యత్తులో ప్రజలపై భారంపడే అవకాశం లేకపోలేదు. గత ప్రభుత్వం రెండు లక్షల 90వేల కోట్ల రూపాయలతో బడ్జెట్ ప్రవేశపెట్టినా, ఆ బడ్జెట్ ప్రతిపాదనలు పూర్తిగా ఖర్చు చేయలేకపోయింది. గత సంవత్సరమేకాదు బిఆర్ఎస్ ప్రభుత్వంప్రవేశపెట్టిన 10బడ్జెట్‌లలోని ఏ బడ్జెట్‌లోనూ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిబడ్జెట్ ప్రతిపాదనలు కేటాయింపులు పూర్తిస్థాయిలో ఖర్చుచేయగలిగితే అది ప్రజలకోసం ప్రభుత్వం వేసినతొలిఅడుగులో విజయంసాధించినట్లుగానే భావించాలి. ●

# యాంటి బయాటిక్స్ వాడకం లాభమా!నష్టమా?

**మోటె చిరంజీవి**

దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం రోజురోజుకు పెరుగుతుంది. తరచుగా యాంటీబయాటిక్స్ గురించి ప్రజలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు మొదలుకొని వృద్ధులవరకు ఆందోళన చెందుతున్నారు. చాలా మందికి చిన్నచిన్న వ్యాధులు వచ్చినప్పుడు యాంటీ బయాటిక్స్‌ను వాడుతారు. యాంటీబయాటిక్స్ అనేది యాంటీ మైక్రోబాల్ పదార్థాలు. ఇవి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా చురుకుగా ఉంటాయి. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్‌లకు చికిత్స చేయడానికి ఉపయోగించే అత్యంత సాధారణ యాంటి బాక్టీరియల్ ఏజెంట్‌గా పనిచేస్తాయి. అవి బ్యాక్టీరియాను చంపడం లేదా బ్యాక్టీరియాను పెరగకుండా చేయడం ద్వారా మానవులలో బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు చికిత్స చేసే మందులు అయిప్పటికీ, సాధారణంగా సూచించబడినప్పటికీ, వాటి వినియోగానికి సంబంధించి చాలా ప్రశ్నలు, చాలా గందరగోళం కలిగిస్తున్నాయి. సాధారణంగా దగ్గు, తక్కువస్థాయి జ్వరం లేదా అతిసారం వంటివి వచ్చినప్పుడు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడుతారు. ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం. అంటు వ్యాధులను ఎదుర్కొవడంలో యాంటీబయాటిక్స్ కీలకపాత్ర పోషిస్తుండగా, అవి దుష్ప్రభావాలను కలిగిస్తాయని అర్థం చేసుకోవడం కూడా చాలా అవసరం. ఇవి వికారం, వాంతులు, విరోచనాలు వంటి తేలికపాటి ఉపద్రవాలనుండి అలెర్జీ ప్రతి చర్యలు, యాంటీ బయోటిక్ నిరోధక వంటి మరింత తీవ్రమైన వాటి వరకు ఉంటాయి. కొన్ని యాంటీబయాటిక్స్ అసాధారణ అలసట, మైకములేదా తలనొప్పికి కూడా కారణంకావచ్చు. యాంటీ బయాటిక్స్ తీసుకున్న తర్వాత వాటితో ఏమైనా ఇబ్బంది ఉన్నట్లయితే, ఏవైనా దుష్ప్రభావాలు కలిగితే తక్షణమే వైద్యుల దృష్టికితీసుకెళ్లడం చాలాముఖ్యం. యాంటీబయాటిక్స్ అనేవి బ్యాక్టీరియాను చంపడానికి ఉపయోగించే మందులు. బ్యాక్టీరియాలు అనేవి చాలా చిన్న జీవులు. ఇందులో కొన్ని హానికరంచేస్తే మరికొన్ని సహాయకరంగా పనిచేస్తాయి. ఈ యాంటీబయాటిక్స్‌ను ఏదైనా జీవిలో ప్రవేశపెట్టడానికి ముందు ప్రజలు తరచుగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుండి అనారోగ్యానికి గురవుతారు. ఇప్పుడు అనేక అంటు వ్యాధులను అరికట్టడానికి ఎంతగానో తోడ్పడుతాయి. దేశంలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సంసిద్ధమయింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇకపై ఎవరికి యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దని ఫార్మసిస్ట్ అసోసియేషన్‌లకు పెట్టిన నిబంధనలను జారీ చేసింది. పరిమితికి మించి దేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి ఏ చిన్నరోగానికైనా యాంటీబయాటిక్స్ వాడకం సర్వసాధరణమైపోయింది.



చిన్న పిల్లలకు కూడా ఇష్టరీతిగా వీటిని అందిస్తున్నారు. దీనివల్ల రోగకారక క్రిములు యాంటీ బయాటిక్స్‌ను తట్టుకునే శక్తిని పెంపొందించుకుంటున్న సందర్భాలు ఎదురవుతున్నాయి. రాబోయే కాలంలో యాంటీబయాటిక్స్ పనిచేయకుండాపోతాయి. ఇప్పటికే చాలామందికి యాంటీబయాటిక్స్ పనిచేయడం లేదు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైనటువంటి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఇటీవల కాలంలో ఫార్మసిస్టులకు లేఖలురాసి యాంటీబయాటిక్స్ వాడకంపై కఠిన నిబంధనలు జారీచేసింది. స్టేట్ ఆఫ్ దివరల్డ్‌యాంటీ బయాటిక్స్ 2021 అధ్యయనం ప్రకారం భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం అనూహ్యంగా పెరిగింది. గత దశాబ్దంలో తలసరి వినియోగంలో 30శాతం పెరిగింది. యాంటీబయాటిక్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులు పని చేసినప్పటికీ, వీటి జెర్మ్స్ కొన్ని వ్యాధులకు సంబంధించినటువంటి బ్యాక్టీరియాలను చంపడానికి ఉపయోగించే మందులుగా పనిచేసినప్పటికీ, వీటి జెర్మ్స్ యొక్క కొన్ని సమూహాలు ఈ మందులకు అనుగుణంగా కూడా మారవచ్చు, యాంటీబయాటిక్స్ వాటిని చంపలేని విధంగా మారవచ్చు. దీన్నే యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అంటారు. యాంటీబోటిక్ నిరోధకత ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకర స్థాయిలో పెరుగుతుంది. కొత్త నిరోధక యంత్రాంగాలు ప్రపంచవ్యాప్తంగా పుట్టుకొస్తున్నాయి. వ్యాప్తి చెందుతున్నాయి. ఈ యాంటీ బయాటిక్స్‌లో ముఖ్యంగా యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ గురించి తెలుసుకోవాలి. యాంటీ బయాటిక్స్ దుర్వినియోగం, మితిమీరినటువంటి వినియోగం వలన నిరోధకత, ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఈయాంటీ బయాటిక్స్‌ను ఉపయోగించాలి అన్నప్పుడు ఆరోగ్య నిపుణులను గాని, డాక్టర్లను గాని సంప్రదించాలి. వైరల్ ఇన్ఫెక్షన్ల కోసం వీటిని ఉపయోగించవద్దు. డాక్టర్ మీకు యాంటీబయాటిక్స్ అవసరం లేదనిచెప్తే వాటిని ఎప్పుడూ కూడా డిమాండ్ చేయవద్దు. మిగిలిపోయిన యాంటీబయాటిక్‌లను ఎప్పుడు ఉపయోగించవద్దు. ఆహారాన్ని పరిశుభ్రంగా తయారు చేసుకుని నిల్వ చేయనటువంటి ఆహారాన్ని తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జంతువులలో పెరుగుదలను ప్రోత్సహించడానికి లేదా వ్యాధి నివారణకు యాంటీబయాటిక్స్‌ను ఉపయోగించకుండా ఉత్పత్తి చేయబడిన ఆహారాన్ని తీసుకుంటే వాటి వాడకం అవసరం ఉండదు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ఆరోగ్యానికి ఆహార భద్రతకు, నేటి అభివృద్ధికి అతిపెద్ద సవాల్‌లో ఒకటి. ఎవరైనా, ఏ వయస్సు వారైనా, ఏదేశంలోనైనా ప్రభావితం కావచ్చు. యాంటీ బయాటిక్స్ నిరోధక సహజంగా సంభవిస్తుంది. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి, శుభ్రమైన ఆహారం తీసుకుంటూ, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉంటూ, వారు వాడినటువంటి రేజర్లు, తువ్వాళ్లు, బ్రష్‌ల వంటివి వ్యక్తిగత వస్తువులను వాడకుండా, ఆహారం లేదా పానీయాలను ఇతరులతో పంచుకోకుండా ఉన్నప్పుడే ఈ యాంటీ బయాటిక్స్‌ను వాడే అవసరం ఉండదు. వీటి వాడకంవల్ల అనేక ఆపదలు కలిగినప్పటికీ, అనివార్యమైనటువంటి పరిస్థితుల్లో వీటిని వినియోగిస్తారు. అందుకే అతి తీవ్రమైన బ్యాక్టీరియాల్ ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శక్తివంతమైన సాధనాలుగా వీటిని వినియోగించాలే తప్ప, చిన్న అనారోగ్యాలకు వెళ్లే నివారణగా ఉండకూడదు. అందుకే వీటిని ఎంత పొదుపుగా వాడితే అంత మంచిది. వైద్యుల సలహా మేరకు వీటిని వినియోగించాలి. వీటి అతి వినియోగం ఆరోగ్యానికి హానికరం అవుతుంది. దీనిని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలి. ●

# సందేశ్‌కాళిలో పరిస్థితులు ఉద్రిక్తం

## పోలీస్ వర్సెస్ బిజెపి

### రాష్ట్ర బిజెపి చీఫ్‌కు తీవ్రగాయాలు

### ఆసుపత్రికి తరలింపు




**కోల్‌కత్తా, ఫిబ్రవరి 14:** బెంగాల్‌లోని సందేశ్‌కాళీలో బుధవారం మళ్లీ ఉద్రిక్తతలు చెలరేగాయి. బిజెపి కార్యకర్తలు పోలీసులతో ఘర్షణకు దిగారు. టిఎంసి నేతలు లైంగిక దాడికి పాల్పడ్డారన్న మహిళను, ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నంలో బిజెపి కార్యకర్తలకు, పోలీసులకు తీవ్రస్థాయిలో ఘర్షణ రేగింది. ఎస్పీ కార్యాలయం ఎదుట నిరసనప్రదర్శనకు దిగిన బిజెపి కార్యకర్తలు మధ్య జరిగిన ఘర్షణలోరాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సుకాంత మజుందార్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. పోలీసులతో జరిగిన ఘర్షణలో ఆయన తలకు తీవ్ర గాయాలుకాగా ఆసుపత్రిలో చేర్పించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సందేశ్‌కాలి గ్రామంలో ఈ సంఘటన జరిగినప్పటినుంచి కూడా బిజెపి చీఫ్ మజుందార్ అక్కడే మకాం వేసారు. టిఎంసి నాయకుడు షేక్ షాజహాన్ ఆతడి అనుయాయులు ఇప్పటికే ఈడీ అధికారులపై దాడులకు సంబంధించిన కేసులో పోలీసులకు, ఈడీకి చిక్కకుండా పరారీలో ఉన్నారు. బిజెపిచీఫ్ తన కార్యకర్తలతో కలిసి సందేశ్‌కాలి వెళ్లేందుకు పోలీసులు అనుమతించాలంటే పెద్ద ఎత్తున ఎస్‌పి కార్యాలయం ఎదుట ఘర్షణకు దిగారు. తనను గృహనిర్బంధంలో ఉంచారని, టాకీలో తాను ఒక లాడ్జిలో ఉండాలని నిర్ణయించుకున్నట్లుతెలిపారు. దీనితో తాను సందేశ్‌కాలిని సులువుగా సందర్శించగలనని భావించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సందేశ్‌కాళిలో టిఎంసి కార్యకర్తలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని, వారిని అరెస్టుచేయాలనే తాము ఎప్పీ వద్దకు వచ్చామని, వారిని అరెస్టుచేయని పక్షంలో సందేశ్‌కాలిలో మహిళలకు ఇక రక్షణ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. అంతకుముందు కేంద్ర మంత్రి స్మృతి ఇరాని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తమ పార్టీ నాయకుడిని రక్షిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టిఎంసి కూడా తీవ్రస్థాయిలో స్పందించింది. ఆప్రాంతంలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందకు బిజెపి కుట్రలుచేస్తోందని పార్టీ ప్రతినిధి కునాల్‌ఘోష్ అన్నారు. ఆరోపణలు నిరాధారమని, ఆప్రాంతంలో బిజెపి శాంతికి భగ్నం కలిగిస్తోందన్నారు. కేంద్ర మంత్రి ఇరాని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేయడంతోపాటు, ఆప్రాంతంలో బిజెపి కార్యకర్తలు రాళ్లురువ్వి మరింత ఉద్రిక్తతలు రెచ్చగొట్టారని కునాల్‌ఘోష్ ఆరోపించారు.

ఘర్షణలు, ఉద్రిక్తతలపై సీనియర్ పోలీస్ అధికారి సుమీత్‌కుమార్ మాట్లాడుతూ ఆప్రాంతంలోప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, 144వ సెక్షన్ నిషేధాంక్షలు విధించామని, 19 ప్రాంతాల్లో ఈ ఉత్తర్వులు కొనసాగు తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమకు సహకరిస్తున్నారని తెలిపారు. అదనపు బలగాలను కూడా ఈప్రాంతంలో మొహరించామని పోలీస్ అధికారి తెలిపారు.



## ఒడిశా నుంచి అశ్వినీ వైష్ణవ్..

### ఐదుగురితో బిజెపి రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రాజ్యసభ ఎన్నికల కోసం బిజెపి ఐదుగురు అభ్యర్థులతో 'రెండో జాబితాలను బుధవారం విడుదల చేసింది. ఒడిశా నుంచి కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, మధ్యప్రదేశ్ నుంచి మరో మంత్రి ఎల్.మురుగన్ బరిలో ఉంటారని తెలిపింది. ఈ దఫా ఎన్నికైతే వీరివురు రెండోసారి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. ఒడిశాలో అశ్వినీ వైష్ణవ్‌కి అధికార బిజూ జనతాదళ్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. మధ్యప్రదేశ్ మొత్తం 5 రాజ్యసభ స్థానాలకు పోటీ జరగనుంది. వీటిలో నాలుగు బిజెపి, ఒకటి కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉంది. ఇక్కడి నుంచి మురుగన్‌తో పాటు ఉమేశ్ నాథ్ మహరాజ్, మాయ మరోలియా, బన్సీలాల్ గుర్జార్‌లను బిజెపి అభ్యర్థులుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో ఖాళీ అవుతున్న రెండు స్థానాలకు మాజీ మంత్రి చున్నీలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్‌లు పోటీ చేస్తారని బిజెపి తెలిపింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ల పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనుంది. గత ఆదివారం రాజ్యసభకు 14 మంది అభ్యర్థులతో బిజెపి మొదటి విడత జాబితా విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ (7), బీహార్ (2), ఛత్తీస్‌గఢ్ (1), కర్ణాటక (1), ఉత్తరాఖండ్ (1), పశ్చిమబెంగాల్ (1) రాష్ట్రాలకు సంబంధించిన అభ్యర్థిత్వాలు ఇందులో ఉన్నారు. ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న రాజ్యసభ సభ్యుల్లో సుధాంశు త్రివేదికి మాత్రమే తిరిగి అవకాశం దక్కింది. కేంద్ర మాజీ మంత్రి ఆర్.పి.ఎన్.సింగ్ పేరు కూడా జాబితాలో ఉంది. కొత్తవారికి పార్టీ ప్రాధాన్యం ఇచ్చింది. జాబితాలో లేని పలువురు కేంద్ర మంత్రులు, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని తెలుస్తోంది. 15 రాష్ట్రాల నుంచి ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే.



## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఆరోసారి ఇడి సమన్లు..!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆరోసారి ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లు పంపించారు. ఈనెల 19వ తేదీ ప్రశ్నించేందుకు తమ ముందుకురావాలని ఆయనకు నోటీసుల్లో స్పష్టంచేసారు. గతంలో ఇచ్చిన ఐదుసార్లు సమన్లకు కూడా కేజ్రీవాల్ స్పందించలేదు. ఈడీపై సుప్రీంకోర్టులోనే పిటిషన్లు దాఖలు చేసారు. దీనితో ఒకదశలో అరవింద్‌కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టుచేస్తుందని కూడా తెరపైకి వచ్చింది. ఇపుడు కూడా ఆరోసారి సమన్లకు స్పందించని పక్షంలో ఈడీ తమవిచారణకు సీఎం సహకరించడంలేదన్న వాదనతో అరెస్టుచేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఢిల్లీలోని మద్యంపాలసీ నిర్ణయాలపై కుంభకోణం భారీ ఎత్తున జరిగిందని పేర్కొన్న సిబిఐ ఈడీ అధికారులు వేరువేరు కేసులు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. ఈకేసులో ఇప్పటికే డిప్యూటిసిఎం మనీశ్‌సిసోడియాను అరెస్టుచేసి ప్రస్తుతం తాత్కాలిక బెయిల్ ఇచ్చిన కోర్టుమరికొందరిని కూడా విచారిస్తోంది. అలాగే ఈడీ అధికారులు కూడా ఈకేసులో కీలక సాక్షులుగా ఉన్న వారినిసైతం విచారణ చేసారు. మరికొందరిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## ఆస్తుల సంపాదనపరంగా నేనేమీ తప్పుచేయలేదు..

### కావాలనే యెడియూరప్ప ప్రభుత్వం సిబిఐకి ఇచ్చింది

### కర్ణాటక డిప్యూటీ సీఎం డికెశివకుమార్

**బెంగళూరు, ఫిబ్రవరి 14:** ఆస్తుల సంపాదనపరంగా తానేమీ తప్పుచేయలేదని అడ్వకేట్‌జనరల్ నాకేసును సీబీఐకి అప్పగించలేమని చెప్పినా కూడా నాటి యెడియూరప్ప ప్రభుత్వం కావాలనే తనపై సీబీఐ విచారణకు ఆదేశించిందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్ ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా తాను మొత్తం రికార్డును రప్పించి పరిశీలించానని ఆయన తెలిపారు. అందుకే నేటిప్రభుత్వం సిబిఐకి ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకని లోకాయుక్తకు ఇచ్చిందని అన్నారు. డికెఎస్ అనక్రమాస్తులకేసులో లోకాయుక్తపోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారని, న్యాయపోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం నాపై విచారణకు అనుమతి ఉపసంహరించుకున్న తర్వాత కూడా నాసంస్థలకు నాతో వ్యాపారం చేసినవారికి సిబిఐ వందలసంఖ్యలో నోటీసులు జారీచేస్తోందని డికెశివకుమార్ ఆరోపించారు. ఇలా ఎందుకు ఇస్తున్నారో తెలియడంలేదన్నారు.




శిరతాలూకాలోని 200 చెరువులకు నీరందించాలని ఎమ్మెల్యే టిబి జయచంద్ర సభలో సూచించారని, కొరటగెరె, చిక్కనాయకహళ్లి, జశిర, మధుగిరి తాలూకాల అంతర్‌నీటి అభివృద్ధికి ఇప్పటికే 4.5టిఎంసిల నీటినికేటాయించారని, శిరా తాలూకాలోని సరస్సుల్లో వర్షపునీటిని నిల్వచేయడం కష్టమని ఈభాగం భూగర్భజలాలు పడిపోయాయయన్నారు.

## మోడీ ధరించే సూట్లకు ఆయన జీతానికి పొంతనలేదు!

### మరోసారి ధ్వజమెత్తిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధరించే సూట్లపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానిమోడీ జీతం నెలకు రూ.1.6 లక్షలు అయితే ఆయన నెలకు ధరించే సూట్‌లధరనే రూ.2కోట్లకుపైగా ఉంటుందని, సంపాదించేంది 1.6 లక్షలయితే రూ.3 కోట్ల సూట్ ఎలా కొంటున్నారని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఆయన సంపాదించే,జీతానికి ఆయన ధరించే దుస్తులకు పెట్టే ఖర్చుకు సంబంధం లేదని ఆరోపించారు. ప్రధాని మోడీనిచూస్తే ఉదయం ఒక సూట్ ధరించి ఉంటారని, ఆయన ధరించే ఒక్కోసూట్‌ధర రూ.2 లక్షలనుంచి రూ.3 లక్షలవరకూ ఉంటుందని మళ్లీ సాయంత్రం వరకూ మరో సూట్‌లో శాలువాతో కనిపిస్తారని, ఇక సూట్,శాలువాలు కలిపి నాలుగు లక్షలనుంచి ఐదులక్షల వరకూ ఉంటుందని, జీతానికి మించి



బట్టలకేప్రధాని ఖర్చు ఉందని, అన్ని డబ్బులు ప్రధానికి ఎక్కడినుంచి వస్తున్నాయని రాహుల్ ప్రశ్నలు సంధించారు. ప్రధాని ధరించే దుస్తులను అప్పుడప్పుడూ వేలం కూడా వేస్తారు. అవి భారీ ధరకు అమ్ముడుపోవడం కూడా బయటపడింది. విదేశీపర్యటనల్లో మోడీ ప్రత్యేక దుస్తులు ధరిస్తారు. సూట్‌లు ధరిస్తారని ఈ సూట్‌లకు పెట్టేఖర్చు, ఆయన నెలసరి జీతానికి ఎంతమాత్రం పొంతన ఉండదని అన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారని, ఈ యాత్రను తాతానకలికంగా నిలిపివేసిన రాహుల్‌గాంధీ ఢిల్లీకి పయనం అయ్యారు. కాంగ్రెస్ మాజీ అధ్య క్షురాలు సోనియా గాంధీ రాజస్థాన్‌నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు హస్తం పార్టీ వర్గాలు చెపుతున్నాయి. ఈ క్రమంలోనే రాహుల్ ఢిల్లీకి వెళ్లారు. ఇక మణిపూర్‌లోప్రారంభం అయిన జోడో న్యాయ్ యాత్ర 14 రాష్ట్రాల మీదుగా 6200 కిలోమీటర్లు సాగి ముంబైలో మార్చి 21న ముగు స్తుంది. ఈనెల 16వ తేదీ భారత్‌జోడో న్యాయ్ యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి మళ్లీ ప్రవేశిస్తుంది.

## కాలిఫోర్నియాలో అనుమానాస్పద స్థితిలో భారతీయ కుటుంబం మృతి

**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 14:** అమెరికాలోని కాలిఫోర్నియా శాన్ మాటెయోలో ఓ భారతీయ కుటుంబం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. అలమెడ లాస్ పులగాస్ అనే ప్రాంతంలోని బ్లాక్ నంబర్ 4,100లో ఈ ఘటన చోటు చేసుకొంది. కేరళకు చెందిన ఆనంద్ సుజాత్ హెన్రీ (42), భార్య అలిస్ బెంజిగర్ (40), నాలుగేళ్ల వయసున్న ఇద్దరు పిల్లల మృతదేహాలను గుర్తించారు. కుటుంబ కలహాలే ఈ మరణాలకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. వెల్ఫేర్ చెక్ సమయంలో ఈ ఇంటి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. ఆ ఇంటిలోకి వెళ్లే అన్ని తలుపులు మూసే ఉన్నాయి. కానీ ఒక కిటికీ తెరిచి ఉండడంతో అధికారులు అందులో నుంచి లోపలకు ప్రవేశించారు. వారికి బాత్‌రూమ్‌లో దంపతుల మృతదేహాలు కనిపించాయి. వీరి శరీరంపై తుపాకీతో కాల్చిన గాయాలున్నాయి. సమీపంలో ఒక 9 ఎంఎం తుపాకీ, తూటాలను స్వాధీనం చేసుకొన్నారు. ఇంటి పడకగదిలో ఇద్దరు బాలుర మృతదేహాలు కనిపించాయి. వారి శరీరాలపై ఎటువంటి గాయాలు లేవు. దీంతో ఆ చిన్నారులపై విషప్రయోగం వంటివి చేసి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. కోర్టు రికార్డుల ప్రకారం ఆనంద్ సుజాత్ 2016లో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ ప్రొసీడింగ్స్ పూర్తికాలేదు. గతంతలో ఇదే ఇంటి నుంచి పోలీసులకు ఫోన్‌కాల్ వెళ్లింది. దానికి కారణం ఏమిటో మాత్రం అధికారులు వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో వీరి మరణాలకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆనంద్ సుజాత్ హెన్రీ తొమ్మిదేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నాడు. మెటా, గూగుల్ వంటి ప్రముఖ



సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. మెటాలో రాజీనామా చేశాక, లాగిట్స్ అనే కృత్రిమ మేధ కంపెనీని సొంతంగా ప్రారంభించాడు. కొన్నాళ్ల క్రితమే ఇతడు 2.1 మిలియన్ డాలర్ల విలువైన ఇంటిని కొనుగోలు చేశాడు.

## భారతీయురాలి పట్ల జాతి వివక్ష..

### బాధితురాలికి యూనివర్సిటీ పరిహారం

**లండన్, ఫిబ్రవరి 14:** భారతీయురాలి పట్ల లండన్‌లోని ఓ విశ్వవిద్యాలయం జాతి వివక్ష చూపింది. దీంతో బాధితురాలికి పరిహారం చెల్లించాలని యూనివర్సిటీని ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ ఆదేశించింది. అసలేం జరిగిందంటే.. భారత్‌కు చెందిన కాజల్ శర్మ పోర్ట్‌మౌత్ యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. అయితే ఇది ఐదేళ్ల కాంట్రాక్టు కావడం విశేషం. 2020 డిసెంబరుతో లైన్ మేనేజర్ ప్రొఫెసర్ గారే రీస్ ఆమె పట్ల జాతి వివక్ష చూపించాడు. నియామక ప్రక్రియలో ఎలాంటికారణం చూపకుండా కాజల్ దరఖాస్తును తిరస్కరించాడు. అంతేకా కుండా అనుభవం లేని వారిని ఆ ఉద్యోగంలో భర్తీ చేశాడు. దీనిపై బాధితురాలు ప్రశ్నించగా అతడు స్పందించలేదు. ఆమె ఫిర్యాదుతో సౌతాంప్టన్



ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్ విచారణ చేపట్టింది. కాజల్ నైపుణ్యాలు, ఉద్యోగ అనుభవాన్ని గుర్తించడంలో రీస్ విఫలమయ్యాడని పేర్కొంది. అతడే ఈ నియామక ప్రక్రియ పట్ల పారదర్శకంగా లేడని, ఆమె దరఖాస్తును తిరస్కరించడానికి గల సరైన కారణాలను చూపించలేకపోయాడని గుర్తించింది. దీంతో బాధితురాలికి 4,50,000 పౌండ్లు చెల్లించాలని యూనివర్సిటీని ఆదేశించింది.




## అధ్యక్షుడిగా బైడెన్‌ను తొలగించండి: కమలా హారిస్‌కి అభ్యర్థన

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** జ్ఞాపకశక్తి, వయసుపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దేశ పాలకుడిగా వ్యవహరించడం ఇబ్బందికరమని పశ్చిమ వర్జీనియా అటార్నీ జనరల్ పాట్రిక్ మోరిసే అభిప్రాయపడ్డారు. పదవి నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు లేఖ రాశారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో దేశాల పేర్ల విషయంలో గందరగోళానికి గురికావడాన్ని మోరిసే ఎత్తి చూపారు. 'బైడెన్ జ్ఞాపకశక్తిలో మార్పును అమెరికన్లు చాలా కాలంగా గమనిస్తున్నారు. బహిరంగ సభల్లో, విదేశీ నేతలతో సమావేశాల సమయంలోనూ స్పష్టంగా కనిపించింది. అధ్యక్షుడిగా కొనసాగడానికి ఆయన అర్హులుకారని అర్థం అవుతోంది. సీనియర్ నేతలు కూడా బైడెన్ వయసుపై విమర్శలు గుప్పిస్తున్నారు. 25వ సవరణను అమలు చేసి, ఆయనను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి. అమెరికాకు మానసికంగా దృఢంగా ఉన్న అధ్యక్షుడు అవసరం' అని లేఖలో పేర్కొన్నారు. మాజీ అధ్యక్షుడు కెనడీ హత్య తర్వాత 1965లో కాంగ్రెస్ 25వ సవరణకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం అధ్యక్షుడు శారీరకంగా, మానసికంగా ఫిట్‌గా లేరని వైస్ ప్రెసిడెంట్, కేబినెట్ సభ్యులు భావిస్తే, ఆయనను పదవి నుంచి తొలగించే అధికారం ఉంటుందని మోరిసే గుర్తుచేశారు. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఇటీవల ఓ నివేదిక వెల్లడించిన విషయం విదితమే.

## అమెరికాను తాకిన మంచు తుపాను

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా ఈశాన్య ప్రాంతాన్ని తీవ్ర మంచు తుపాను మంగళవారం తాకింది. దీంతో చాలా చోట్ల భారీగా హిమపాతం నమోదైంది. కొన్ని పట్టణాల్లో దాదాపు అడుగు మందాన మంచు కురిసింది. ఫలితంగా ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. పాఠశాలలు మూతపడ్డాయి. న్యూయార్క్, మస్సాచుసెట్స్, పెన్సిల్వేనియా ప్రాంతాల్లో కేవలం ఆన్‌లైన్ క్లాస్‌లు మాత్రమే నిర్వహిస్తున్నారు. గత రెండేళ్లలో ఇలాంటి మంచు తుఫాన్‌ను చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ తుపాను కారణంగా పెన్సిల్వేనియాలో ఒక స్నోమొబైలర్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ రాష్ట్రంలో 1,50,000 కుటుంబాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. పెన్సిల్వేనియా నుంచి మస్సాచుసెట్స్ వరకు ఉన్న పట్టణాల్లో మంగళవారం ఉదయం నుంచే మంచు భారీగా పడడం మొదలైంది. దాదాపు ఐదు కోట్ల మంది ఇబ్బందిపడుతున్నట్లు



అధికారులు వెల్లడించారు. కనెక్టికట్‌లోని ఫర్మింగ్టన్ పట్టణంలో దాదాపు 15.5 అంగుళాల మేర మంచు కురిసింది. ఈశాన్య అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో భారీ వాహనాలు రోడ్లపై ప్రయాణించడాన్ని నిషేధించారు. న్యూయార్క్, బోస్టన్‌లలో దాదాపు 1,200 విమానాలు రద్దయ్యాయి. మరో 2,700 విమాన సర్వీసుల్లో జాప్యం ఏర్పడింది. న్యూయార్క్ నగరంలో 744 రోజుల తర్వాత మంచుపడింది. ఇక్కడ 2.5 అంగుళాల మేర హిమపాతం నమోదైంది.

## బిజెపిలో చేరిన రెండోరోజే రాజ్యసభ సీటు

### మాజీ సిఎం అశోక్‌చవాన్‌కు బంపర్ ఆఫర్

**ముంబై, ఫిబ్రవరి 14:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్‌కు బంపరాఫర్ తగిలింది. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీతో ఉన్న అశోక్ చవాన్.. ఇటీవలే బిజెపిలో చేరారు. ఈ క్రమంలోనే రెండు రోజులకే అశోక్‌చవాన్‌కు రాజ్యసభ సీటు దక్కింది. తాజాగా రాజ్యసభకు అభ్యర్థులను ఎంపిక చేసే క్రమంలో మహారాష్ట్ర నుంచి అశోక్ చవాన్ పోటీ చేయనున్నట్లు కమలం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన అశోక్ చవాన్.. ఆ తర్వాత కాషాయ గూటికి చేరారు. తాజాగా ఆయనకు రాజ్యసభ సీటు కూడా దక్కడం మహారాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మహారాష్ట్ర నుంచి ఆయనను రాజ్యసభ సభ్యుడిగా బిజెపి ప్రకటించింది. ఇక బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా కూడా మరోసారి రాజ్యసభ సీటును దక్కించుకున్నారు. ఈసారి జెపి నడ్డాను గుజరాత్ నుంచి బిజెపి ఎంపిక చేసింది. తాజాగా బిజెపి విడుదల చేసిన జాబితాలో మహారాష్ట్ర నుంచి అశోక్‌చవాన్, గుజరాత్ నుంచి జెపి నడ్డా పేర్లను ప్రకటించింది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే వారికి నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుంది. ఈ క్రమంలోనే అన్ని పార్టీలు తమ పార్టీ తరఫున రాజ్యసభకు బరిలో ఉండే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి డాక్టర్ ఎల్.మురుగన్,, ఉమేష్‌నాథ్ మహరాజ్, మాయా నరోలియా, బన్సీలాల్ గుర్జర్‌ల పేర్లను అభ్య ర్థులుగా బిజెపి ప్రకటించింది. ఒడిశా




నుంచి కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్‌ను రంగంలోకి దించింది. ఇక రాజస్థాన్ నుంచి చున్నిలాల్ గరాసియా, మదన్ రాథోడ్‌లను రాజ్యసభ సభ్యులుగా సోమవారం బిజెపి రంగంలోకి దింపింది. రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు రాజ్యసభ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనున్నది. కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, బిజెపి నుంచి భూపిందర్‌సింగ్ యాదవ్ రాజ్యసభ సభ్యులుగా ఉండగా.. వారి పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగియనున్నది. 15 రాష్ట్రాల్లో 56 రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరుగనుండగా అదేరోజు ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

ఇక కాంగ్రెస్‌లో 38 యేళ్లపాటు పనిచేసిన అశోక్ చవాన్.. బిజెపిలో చేరిన సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో పొరబడ్డారు. ముంబై బిజెపి చీఫ్ అశిష్ షెలార్‌ను.. ముంబై కాంగ్రెస్ అధ్యక్షుడు అని పొరపాటుగా అశోక్ చవాన్ పిలిచారు.దీంతో ఆ సమయంలో అక్కడే ఉన్న మహారాష్ట్ర డిప్యూటీసిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తోపాటు అంతాఒక్కసారిగా నవ్వుకున్నారు.

## దక్షిణకొరియా అధ్యక్షుడి సిబ్బంది ఇ-మెయిల్ ఖాతా హ్యాక్ చేసిన ఉత్తరకొరియా

**ప్యాంగ్‌యాంగ్, ఫిబ్రవరి 14:** దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ సన్నిహిత సిబ్బందిలో ఒకరి ఈ మెయిల్ ఖాతాను ఉత్తర కొరియా హ్యాక్ చేసింది. గతేడాది నవంబరులో యోల్ యుకె పర్యటన నాటి వరకు దీని నుంచి సమాచారం చౌర్యం కొనసాగుతూనే ఉంది. ఈ విషయాన్ని సియోల్ అధికారులు కూడా ధ్రువీకరించారు. సదరు సిబ్బంది వ్యక్తిగత ఈ మెయిల్‌ను అధికారిక కార్యక్రమాల కోసం వినియోగించాడని వెల్లడించారు. అధ్యక్షుడి పర్యటన వివరాలు మొత్తం ముందుగానే హ్యాకర్లకు చేరినట్లు వెల్లడించారు.

స్థానిక పత్రికలు మాత్రం అధ్యక్షుడు యోల్ పంపించిన రహస్య సందేశాల వివరాలు కూడా హ్యాకర్లు తస్కరించినట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విషయాన్ని అధ్యక్ష కార్యాలయం ధ్రువీకరించలేదు. ఉత్తరకొరియా సైబర్ బృందాలు తొలిసారి ద.కొరియా అధ్యక్ష బృందంలోని కీలక వ్యక్తి వివరాలను దక్కించుకోగలిగాయి. మరోవైపు దీనిపై యోల్ కార్యాలయం స్పందించింది. అధ్యక్ష కార్యాలయ భద్రతా వ్యవస్థ బాగానే పనిచేస్తోందని పేర్కొంది. 'నియమాలను పాటించడంలో సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది. సదరు వ్యక్తి అధికారిక కార్యకలాపాలకు కమర్షియల్ ఈ మెయిల్‌ను వాడాడు' అని ఒక ప్రకటనలో పేర్కొంది. ఉత్తర




కొరియా వద్ద శక్తిమంతమైన సైబర్ బృందాలున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశానికి విదేశీ మారకద్రవ్యం రాక చాలా కష్టం. ఈ నేపథ్యంలో ఇక్కడి హ్యాకర్లు ప్రపంచ వ్యా ప్తంగా సంస్థలు, వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని హ్యాకింగ్‌కు పాల్పడుతుంటారు. ఈ బృందాలు 2016లో ఏకంగా 3 బిలియన్ డాలర్లను చోరీ చేశాయి. ఈ హ్యాకర్లను వాడి ఆయుధ రహ స్యాలను కూడా ఉత్తరకొరియా చోరీ చేస్తుంది. తాజాగా హ్యాక్ కారణంగా తమ దేశాధ్యక్షుడి ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ద.కొరియా అధికారులు చెబుతున్నారు.

## రష్యా వాంటెడ్ లిస్టులో ఎస్టోనియా ప్రధాని

**మాస్కో, ఫిబ్రవరి 14:** ఎస్టోనియా ప్రధానమంత్రి కాజా కల్లాస్‌ను రష్యావాంటెడ్ లిస్టులో చేర్చింది. నేరారోపణలకు సంబంధించి అంతర్గత మంత్రిత్వశాఖ కోరిన వ్యక్తుల రిజిస్టర్‌లో కల్లాస్ పేరు కనిపించింది. సోవియట్ కాలం నాటి రెండో ప్రపంచ యుద్ధ స్మారకాలను తొలగించేందుకు కల్లాస్ ప్రయత్నాల నేపథ్యంలో రష్యా ఈ నిర్ణయం తీసుకున్నది. అంతర్గత మంత్రిత్వశాఖ ఒక విదేశీ నాయకుడి పేరు వాంటెడ్ లిస్టులో పెట్టడం ఇదే తొలిసారి. కల్లాస్ ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా ఉన్నారు. కాగా, ఉక్రెయిన్, రష్యా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కల్లాస్ పేరును వాంటెడ్ లిస్టు పెట్టడం ప్రాధాన్యం సంతరించుకున్నది. ఎస్టోనియా నాటో సభ్యదేశంగా ఉన్న సంగతి తెలిసిందే.



## కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పిన మాజీ ప్రధాని మనవడు

**లక్నో, ఫిబ్రవరి 14:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి మనవడు విభాకర్ శాస్త్రి కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఈ విషయాన్ని ఆయనే ఎక్స్ వేదికగా తెలిపారు. ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ సమక్షంలో కాషాయ కండువా స్వీకరించారు. నా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి బిజెపిలో చేరాను. లాల్‌బహదూర్ నినాదమైన జైజవాన్, జైకిసాన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కాషాయ పార్టీలో భాగమయ్యా. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశానికి నా వంతు కృషి చేస్తా అని విభాకర్ పేర్కొన్నారు. కొద్దికాలంగా కాంగ్రెస్ సీనియర్ నేతలు కాంగ్రెస్ వీడుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి మిలింద్ దేవరా ఇటీవల కాంగ్రెస్‌కు వీడ్కోలు పలికి ఏక్‌నాథ్ శిండే శివసేనలో చేరారు. 48 యేళ్లుగా పార్టీలో ఉన్న బాబా సిద్ధిఖ్ అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి గూటికి చేరారు. సీనియర్ నాయకుడు అశోక్‌చవాన్ కూడా బిజెపి తీర్థంపుచుకున్న విషయం తెలిసిందే.



# ఇందిరమ్మ రాజ్యంపై సభలో వాడి,వేడి చర్చ

## ఉద్యమ నేత కెసిఆర్‌ను మరచిపోయారు: బిఆర్ఎస్
## భయపెడితే భయపడే రకం కాదు: పొన్నం ప్రభాకర్
## కాంగ్రెస్ వల్లే రాష్ట్ర ఏర్పాటు, అభివృద్ధి: ప్రభుత్వం



**హైదరాబాద్, ఫిబ్ర వరి 14, ప్రభాత వార్త:** శాసన సభలో ఇందిరమ్మ రాజ్యంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ సభ్యుల మధ్య వాడీవేడిగా చర్చ జరిగింది. ప్రధానంగా బిఆర్ఎస్ సభ్యుడు కడియం శ్రీహరి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌ల మధ్య వాదనలు జరిగాయి. అసెంబ్లీలో బుధవారం బడ్జెట్‌పై జరిగిన చర్చను శ్రీహరి ప్రారంభిస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నోట్‌లో ఇందిరమ్మ రాజ్యం గురించి పేర్కొనడాన్ని ప్రస్తావించారు. బడ్జెట్ నోట్‌లో సూక్తులు పేర్కొన్నారని, వాటికి సంబంధం ఏమిటన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక, అసమానతలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే ఇందుకు సుదీర్ఘంగా పాలించిన కాంగ్రెస్ బాధ్యత వహించాలన్నారు. కాంగ్రెస్ మొత్తం కుటుంబ పాలన గుర్చి పాటుపడుతున్నారని ఆరోపించారు. అలాగే బడ్జెట్ ప్రవేశపెడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు యుపిఎ ప్రధాని మన్మోహన్, సోనియాకు కృతజ్ఞతలు చెప్పారన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం రావడానికి కారకులైన కేసీఆర్‌ను విస్మరించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. 1969లో తొలిదశలో కోట్లాది మంది పాల్గొనగా, 2001 మలివిడత తెలంగాణ ఉద్యమంలో పాల్గొని రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌ను మరచిపోవడం దురదృష్టకర మన్నారు. తొలి, మలి దశ ఉద్యమాలు జరుగుతున్న సమయంలో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉందని వివరించారు. అయితే తెలంగాణకు కాంగ్రెస్ న్యాయం చేయకపోవడంతోనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వచ్చిందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణలో నీరు, నీళ్లు, నిధులకు అన్యాయం చేసిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. దీనిపై శాసనసభా వ్యవహారాల మంత్రి డి శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుని ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు కావాల్సిన హక్కులు కల్పించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు గౌరవంగా బతుకుతున్నారంటే అది కాంగ్రెస్ వల్లనేనని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలోనే బలహీన వర్గాలకు హక్కులు కల్పించబడ్డాయన్నారు. ఎప్పుడో జరిగిన ఎమర్జెన్సీ వంటి రెండు మూడు అంశాలను ఇప్పుడు ప్రస్తావించడం సరికాదని వ్యాఖ్యానించారు. చివరిగా శ్రీహరి వీటిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ శాసనసభకే పరిమితం అయ్యేలా బడ్జెట్ డాక్యుమెంట్‌ను తయారు చేయాలని సూచించారు.

**మేము పాలేర్లం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్**



ఇందిరమ్మ రాజ్యంపై శ్రీహరి, మంత్రి శ్రీధర్‌బాబు మధ్య వాదోపవాదాలు జరుగుతుండగా, సభల్లో ఇరు పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రత్యవిమర్శలు చేసుకున్నారు. ఇదే సమయంలో మంత్రి పొన్నం ప్రభాకంర్ మాట్లాడుతుండగా, ఆయన్ను కూర్చొమని బిఆర్ఎస్ సభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి రన్నింగ్ కామెంట్రీ చేశారు. దీంతో మంత్రి ఆగ్రహిస్తూ తమను భయపెడితే భయపడే రకం కాదన్నారు. మీరు కూర్చో అనగానే కూర్చోడానికి తాము పాలేర్లం కాదని మండిపడ్డారు. తనకు ఓట్లు వేయకపోతే భార్య పిల్లలతో కలిసి శవయాత్ర చూడాల్సి వస్తుందంటూ ఓటర్లను బెదిరించిన వ్యక్తి తనను కూర్చోమని బెదిరిస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై మాట్లాడమని అవకాశమిస్తే శ్రీహరి సంబంధం లేని అంశాలు మాట్లాడుతున్నారని తప్పుపట్టారు.

# కమీషన్ల కోసమే ప్రాజెక్టులా?

## మండలిలో బిఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రతిపక్షాలు విమర్శిస్తూ మాట్లాడగా.. కేవలం కమీషన్ల కోసమే గత ప్రభుత్వంలో ప్రాజెక్టులను నిర్మించారని అధికార కాంగ్రెస్ సభ్యులు మండిపడ్డారు. ఈ నెల 10న ప్రవేశ పెట్టిన ఓట్-ఆన్- అకౌంట్ బడ్జెట్‌పై బుధవారం శాసనమండలిలో చర్చ జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సభ మొదటగా స్పెషల్ మెన్షన్, పిటిషన్ల ప్రస్తావన అనంతరం 2024-25 ఓట్- ఆన్- అకౌంట్ బడ్జెట్‌పై చర్చించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు.

దీంతో మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి మాట్లాడారు. బడ్జెట్‌లో ప్రభుత్వ హామీల అమలు ఊసే లేదని మధుసూదనాచారి విమర్శించారు. చెప్పిన మాటలకు.. బడ్జెట్ కేటాయింపులకు పొంతన లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనునిత్యం బీఆర్ఎస్ అప్పులు చేసిందని చెబుతోందని.. దేశంలో అప్పులు చేయని రాష్ట్రాలు ఉన్నాయా? కేంద్ర ప్రభుత్వం అప్పు చేయలేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేయబోనని మండలికి హామీ ఇస్తుందా? అని సవాలు విసిరారు. వాస్తవాలు వక్రీకరించి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని నిరసిస్తున్నట్టు తెలిపారు. గత పాలకులపై బురదచల్లుతూ ఎక్కువ కాలం పబ్బం గడప లేదరన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు నుంచి పారిపోవద్దని సూచించారు. బడ్జెట్‌లో ఆంజనేయుడి తోకంతా హామీలుండగా.. కొండెంగా తోకంత ప్రతిపాదనలు, కోతి తోకంత కేటాయింపులు ఉన్నాయని మధు సూదనాచారి విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

# శాసనసభ బిజెపి పక్షనేతగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

## మరో ఇద్దరిని ఉపనేతలుగా నియమిస్తూ కిషన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభలో బిజెపి పక్షనేతగా ఏలేటీ మహేశ్వర్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. శాసనసభ పక్షనేతతో పాటు శాసనమండలికి కూడా పక్ష నేతను ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ ఏవిఎన్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా అసెంబ్లీలో బిజెపి పక్షం తరఫున డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌లుగా ఆదిలాబాద్‌కు చెందిన పాయల్‌శంకర్, కామారెడ్డికి చెందిన వెంకటరమణారెడ్డి నియమితులు అయ్యారు. బిజెఎల్పీ సెక్రటరీగా రామారావు పాటీల్, చీఫ్ విప్‌గా హరీష్‌బాబు, విప్‌గా సూర్య నారాయణగుప్తా, ట్రెజరర్‌గా రాకేష్‌రెడ్డిలను నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత రాంచందర్‌రావు పార్టీ తరుపున ఎల్‌పి నేతగా మహేశ్వర్‌రెడ్డి, ఇతర నియామకాలకు సంబంధించి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఇచ్చిన లేఖను బుధవారం అసెంబ్లీకి వచ్చి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు అందించారు. ఇక నుంచి బిఏసి సమావేశాలకు బిజెపి పక్షాన బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అధికారికంగా హాజరు కానున్నారు.

### రామగుండం మెడికల్ కాలేజీలో

# ర్యాగింగ్‌పై కవిత మండలిలో స్పెషల్ మెన్షన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే స్పెషల్ మెన్షన్లు ప్రస్తావించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభ్యులకు సూచించారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక ప్రస్తావన చేస్తూ.. రామగుండం మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ జరిగిందని.. ఈ అంశంపై గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలతోపాటు ఇంజనీరింగ్ కాలేజీల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలను బలోపేతం చేయాలని కోరారు. సున్నిత మనస్కులైన యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎస్‌సీఈఆర్‌టీలో ప్రభుత్వ ఉపాధ్యాయులను మాత్రమే ఆన్ డ్యూటీకింద తీసుకోవాలని.. గురుకుల సొసైటీలకు చెందిన వారికి అనుమతి ఇవ్వొద్దని పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఏదైనా ఆర్థిక సాయం చేస్తారా? అని ప్రశ్నించారు.

# అసెంబ్లీ సమావేశాలలో సమయ పాలనపై చర్చ

## కోరం లేకపోవడంపై శాసనసభలో ఆసక్తికర పరిణామం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ సమావేశాల సమయ పాలనపై ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. శాసనసభ ప్రారంభానికి సంబం ధించి సమయ పాలన పాటించకపోవడానిని బిఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై ప్రభుత్వం కూడా అదే తరహాలో సమాధానం ఇచ్చింది. బడ్జెట్‌పై చర్చకు ప్రారంభం ముందు శాసనసభ బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, దాదాపు 5 నిముషాల పాటు జాప్యం జరిగింది. సభ ప్రారంభం కాగానే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బడ్జెట్‌పై చర్చను ప్రారంభించారు. ముందుగా బిఆర్ఎస్ సభ్యుడు కడియం శ్రీహరికి మాట్లాడే అవకాశం ఇచ్చారు. అయితే శాసనసభ సమయానికి ప్రారంభం కావడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన సభ ఆ సమయం దాటి 7 నిముషాలు ఆలస్యంగా ప్రారంభించడం తగన్నారు. తరచూ ఇదే తరహాలో జరగుతోందని చెప్పారు. దీనికి శాసనసభ వ్యాహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పందిస్తూ కోరం పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఒకింత జాప్యం జరుగుతోందన్నారు. తమ పార్టీ తరపున సరైన సంఖ్యలో సభ్యులు ఉన్నప్పటికీ బిఆర్ఎస్ సభ్యులు తప్పుడు సంకేతాలు పోయేలా చేయడం సరికాదన్నారు. సభ ప్రారంభం కావాలంటే నూటికి నూరు శాతం కోరం ఉండాలని స్పష్టం చేశారు. కావాలని బిఆర్ఎస్ సభ్యులు సభకు వచ్చి మళ్లీ బయటకు వెళ్లిపోయారని అన్నారు. తమ సభ్యులు సమయానికి వచ్చేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు.

దీనిపై శ్రీహరి మాట్లాడుతూ సభ నడిచేందుకు తమ పార్టీ సభ్యులు సహకరిస్తున్నా మన్నారు. పనికిమాలిన రాజకీయాలు చేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో సభ నుండి బయటకు పోవాలని కూడా లేదని చెప్పారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ శాసనసభ సభ్యులు 119 మందిలో 10 శాతం సభ్యులు వస్తేనే కోరం ఉంటుందన్నారు. మళ్లీ శ్రీహరి ఇందుకు సమాధానం ఇస్తూ అభాసుపాలు చేయాలని ఉంటే మేము ఎందుకు వస్తామన్నారు. సభ సమయ పాలన జరిగే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించామని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో సభ జరిగేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కాగా శాసనసభలో బడ్జెట్‌పై చర్చ జరిగే సమయంలో సభలో ముఖ్యమంత్రి కాని, ఆర్థిక శాఖ మంత్రి కాని లేకపోవడం సభ పట్ల ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందనేది అర్థమవుతోందన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమాధానమిస్తూ కొన్ని కారణాల వల్ల వారు రాలేకపోయారు. అయితే బడ్జెట్ చర్చలో సభ్యుల ప్రశ్నలకు ఆర్థిక మంత్రే వచ్చి సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. ఈ లోపు సభ్యులు మాట్లాడిన, లేవనెత్తిన అనుమానులు, ప్రశ్నలను సభలో ఉన్న మంత్రులు, అధికారులు రికార్డు చేసుకుంటారన్నారు.

# నేడు కొమురవెల్లి రైల్వేస్టేషన్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శంకుస్థాపన

## హాజరుకానున్న మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కొమురవెల్లిలో మల్లన్న భక్తుల సౌకర్యార్థం నిర్మించ తలపెట్టిన రైల్వేస్టేషన్‌కు గురువారం శంకుస్థాపన జరగనుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ఈ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ హాజరు కానున్నారు.

500 సంవత్సరాల నాటి పురాతన శివాలయమైన కొమురవెల్లికి తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. మరీముఖ్యంగా ప్రతి యేటా సంక్రాంతి నుంచి ఉగాది వరకు జరిగే జాతరలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం కొత్త రైల్వేను మంజూరు చేయడంతో పాటు పనులు పూర్తయ్యాయి. దీంతో కొమురవెల్లిలో భక్తుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్ ఉండాలంటూ డిమాండ్ రావడంతో కేంద్ర మంత్రి చొరవ తీసుకుని, రైల్వే మంత్రికి వివరించారు. దీనికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడంతో గురువారం సాయంత్రం శంకుస్థాపన చేయనున్నారు.

# అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్

## సిఎం రేవంత్ వ్యాఖ్యలు, రాజగోపాల్‌రెడ్డి విమర్శలపై ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్‌పై పరుష పదజాలంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడిన మాటలపై బీఆర్ఎస్ పక్ష ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. బుధవారం శాసనసభలో ఓటాన్ అకౌంట్ పద్దుపై సాధారణ చర్చలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుపట్టింది. అదేవిధంగా కాంగ్రెస్ సభ్యుడు రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతుండగా బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలపుతూ లేచి నిల్చుండిపోయారు. కొద్ది సేపటి తర్వాత సభ్యులంతా మూకుమ్మడిగా లేచి బైటికి వెళ్లిపోయారు. అయితే వాకౌట్ చేస్తున్నామని స్పీకర్ దృష్టికి తీసుకురాలేదు. అయినప్పటికీ సభ్యులంతా లేచి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆ తర్వాత కూడా రాజోపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌పై విమర్శలు ఆపలేదు. మాటల తూటలతో తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం



అమ్మవారి నిజరూప దర్శనం

## 1008 కళాశాలతో అమ్మవారికి అభిషేకం
## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**అలంపూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** అష్టాదశ శక్తిపీఠాల్లో ఐదో శక్తిపీఠంగా విరాజిల్లుతున్న గద్వాల జిల్లా అలంపూరు లోని జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం వసంత పంచమి పురస్కరించుకుని అమ్మవారు నిజరూప దర్శనమిచ్చారు. ఉదయం 9 గంటలకు జోగులాంబ అమ్మవారి ఆలయంలోని యాగశాల నందు హోమములు అనంతరం మహా పూర్ణాహుతి, కలశ ఉద్వాసన సహస్ర ఘట్టాలకు పూజలు చేసిన భక్తులు వాటిని శిరస్సు ను ధరించి అమ్మవారిని అభిషేకించారు. 5 రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చండి హోమాలకు పూర్ణాహుతి సమర్పించారు. ఆ తర్వాత అమ్మవారి మూలవిరాట్‌ను పంచామృతాభిషేకంతో అభిషేకించారు. 1008 కలశాలతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు.

**హోరెత్తిన అమ్మవారి నినాదాలు.. భక్తితో పరవశించిన మహిళలు**

జోగులాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఆరంభం కావడంతో ఒక్కసారి జోగులాంబ దేవి అమ్మవారి భక్తులు భక్తి పారవశ్యంతో నినాదాలు చేశారు. భక్తులతో క్యూలైన్లు ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు కళాశాలు శిరస్సున ధరించి అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపులో భాగంగా సాయంత్రం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఉత్సవ మూర్తులకు శాంతి కళ్యాణోత్సవాన్ని ఉత్సవ మూర్తులకు శాంతి కళ్యాణోత్సవాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు. ఈ శాంతి కళ్యాణం ను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వీక్షించారు. జడ్పీచైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే విజయుడు , బిజెపి రాష్ట్రప్రధాన కార్యదర్శి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బంగారు శృతి, అమ్మవారిని దర్శించుకున్నారు.

# భారీగా మున్సిపల్ కమిషనర్ల బదలీలు

## 74 మంది కమిషనర్లను బదలీ చేసిన పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల్లో బదిలీ పర్వం కొనసాగుతుంది. మంగళవారం 40 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసిన ప్రభుత్వం బుధవారం మరో 74 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది.

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బదిలీ చేసినట్లు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. రూరల్ డెవలప్‌మెంట్ శాఖలో 105 మంది బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. రెండు రోజుల వ్యవధిలోనే పురపాలక శాఖలో 114 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

### నల్గొండ పోలీసు అధికారులపై మండలి ఛైర్మన్‌కు

# ఎమ్మెల్సీ తాతా మధు ప్రివిలేజ్ నోటీసు

## కమిటీకి సిఫారసు చేస్తానన్న ఛైర్మన్ సుఖేందర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** శాసనమండలి సమావేశాలు బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే స్పెషల్ మెన్షన్‌లు, పిటిషన్‌లు ప్రస్తావించాలని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభ్యులకు సూచించారు. స్పెషల్ మెన్షన్లు, పిటిషన్ల తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు నల్గొండ పోలీసు అధికారులపై ప్రివిలేజ్ నోటీసును మండలి ఛైర్మన్‌కి ఇచ్చారు. మంగళవారం నల్గొండలో కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వెళ్తున్న బస్సుపై కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారని తాత మధు పేర్కొన్నారు. బస్సులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఎంపీలు ఉన్నారని తెలిపారు. మాజీ మహిళా మంత్రి ఎమ్మెల్సీ కూర్చున్న కిటికివైపు రాళ్లు, కోడిగుడ్లను కాంగ్రెస్ కార్యకర్తలు విసిరి భయభ్రాంతులకు గురి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల హక్కులకు భంగం కలిగించారని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను సభకు పిలిపించి మందలించాలని మండలి ఛైర్మన్‌ను తాత మధు కోరారు. అక్కడ ఉన్న పోలీసులు చూస్తూ ఉండిపోవడమే కాకుండా కాంగ్రెస్ వారికి మద్దతు పలికారని గుర్తుచేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రక్షణ లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని తాత మధు ఆందోళన వ్యక్తం చేశారు.

# జిమ్ చేస్తూ గుండెపోటుకు గురై ఒకరి మృతి

**ఖమ్మం క్రైమ్,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జిమ్ చేస్తూ ఉండగా ఒకసారిగా గుండెపోటుకు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఖమ్మంలో బుధవారం చోటుచేసుకుంది. ఉదయాన్నే ఓ వ్యక్తి (50) ఖమ్మం లకారం ట్యాంక్‌బండ్ వద్ద తొలుత వాకింగ్ చేశాడు. అక్కడే ఉన్న జిమ్ పరికరాలుపై జిమ్ చేస్తూ ఉండగా చాతిలో నొప్పి వస్తుందంటూ కుప్పకూలిపోయాడు. సమీపంలోని కొందరు అతడు కింద పడిపోవడాన్ని గమనించి, 108వాహనానికి ఫోన్ చేశారు. 108 వాహనం వచ్చే లోపే ఆ వ్యక్తి విగత జీవిగా పడి ఉండటం పలువురిని కంటతడి పెట్టించింది.

# రాష్ట్రంలో మరో 95 మంది డిఎస్‌పిల బదలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలో మరో 95 మంది డిఎస్‌పిలు బదిలీ అయ్యారు. ఈ మేరకు డిజిపి రవి గుప్తా బుధవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల క్రితం 105 మంది డిఎస్ పిలతో పాటు 39 మంది అదనపు ఎస్‌పిలు బదిలీ అవడం తెలిసిందే. ఇప్పుడు మరో 95 మందిని బదిలీ చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. బదిలీ అయిన వారి లో శాంతి భద్రతలతో పాటు ట్రాన్స్‌కో, సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాలకు చెందిన వారున్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగా యి. ఇంతకు ముందు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 12 మంది ఐపిఎస్‌ల ను కూడా సర్కారు బదిలీ చేయడం విదితమే.

# సేవాలాల్ మహరాజ్ జయంతికి ప్రభుత్వ సెలవు

## బంజారా కమ్యూనిటీకి చెందిన ఉద్యోగులకే ప్రత్యేక సాధారణ సెలవు ఉత్తర్వు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్యుడు సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బంజారా కమ్యూనిటీకి చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు గురువారం ప్రభుత్వ సెలవును ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేక సాధారణ సెలువును వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ ప్రత్యేక సాధారణ సెలవును వెల్లడిస్తూ జీవో 252ను జారీ చేసింది.

# హామీలకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులేవీ?

## బడ్జెటంతా డొల్లే.. హామీలన్నీ అమలు చేస్తే రూ.1.36 లక్షల కోట్లు అవసరం
## తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలోకి తీసుకెళ్లాం
## అసెంబ్లీలో బిఆర్ఎస్ సభ్యుడు శ్రీహరి




**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంతా డొల్లేనని బిఆర్ఎస్ సభ్యుడు కడియం శ్రీహరి విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, బడ్జెట్‌లో వాటి అమలుకు కావాల్సిన నిధుల కేటాయింపునకు ఎక్కడా పొంతన లేదన్నారు. ఇక రుణ మాఫీపై రిజర్వ్ బ్యాంక్ సాధ్యం కాదని స్పష్టం చేయగా, రాష్ట్రం ఏ విధంగా చేస్తుందో, నిధులు ఎక్కడి నుండి తెస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసనసభలో బడ్జెట్‌పై బుధవారం జరిగిన చర్చలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పరిగణలోకి తీసుకోకుండా ఆరు గ్యారంటీలతో సహా మొత్తం 426 హామీలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. వీటన్నింటిని అమలు చేయాలంటే ఏడాదికి 1.36 లక్షల కోట్ల రూపాయలు అవసరం ఉంటుదని చెప్పారు. ఇంకా రుణ మాఫీ లేదని, మహిళలకు ఆర్థిక సహాయం వంటివి పక్కనపెట్టారన్నారు. ఒక్క ఆరు గ్యారంటీలకే 53,196 కోట్ల రూపాయలు కేటాయించారని, వీటిని కూడా నిధులు ఎలా తీసుకువస్తారో చెప్పాలని నిలదీశారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు ఇస్తామని చెప్పారని, రాష్ట్ర వ్యాప్తంగా 4.16 లక్షల ఇళ్లు నిర్మించాలని, ఇందుకు ఒక్కొక్కదానికి 5 లక్షల రూపాయలు చొప్పున లెక్క వేసినా మొత్తం 23 నుండి 24 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని చెప్పారు. అయితే ఇళ్లకు బడ్జెట్‌లో కేవలం 7 వేల కోట్ల రూపాయలను కేటాయించారని తెలిపారు. ఇక మహలక్ష్మి కింద ప్రతీ మహిళకు 2,500 రూపాయల ఆర్థిక సమాయం చేసేందుకు హామీ ఇచ్చారని, రాష్ట్రంలో 1.65 కోట్ల మంది మహిళలు ఉండగా, వీరిలో 90 లక్షల మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, వీరికి నెలకు 2,500 రూపాయల చొప్పున లెక్క వేస్తే 20 వేల కోట్ల రూపాయలు కావాలని, దీన్ని బడ్జెట్‌లో ఎక్కడా పెట్టలేదని ఆరోపించారు.

**కెసిఆర్ హయంలోనే తెలంగాణ అభివృద్ధి**

కాగా కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రగతి, అభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. 2014లో తెలంగాణ బడ్జెట్ 1 లక్ష 637 కోట్ల రూపాయలు ఉండగా, ఇప్పుడు 2,75,891 కోట్లకు పెరిగిందని, రాష్ట్రం ఆర్థికంగా వృద్ధి చెందబట్టే బడ్జెట్ పెరిగిందన్నారు. జిఎస్‌డీపీ 5 లక్షల 5 వేలు ఉండగా, ఇప్పుడది 14 లక్షల 49 వేల 708కి చేరిందని దీన్ని బట్టి బిఆర్ఎస్ ప్రభుత్వం క్యాపిటల్ వ్యయాన్ని ఎంత చేసిందో అర్థమవుతోందని తెలిపారు. దేశ జిఎస్‌డిపి గ్రోత్ రేటు 10.5 శాతం ఉండగా, తెలంగాణ రేటు 12.17 శాతం ఉందని, బిఆర్ఎస్ పనిచేయడం వల్లే ఇది సాధ్యపడిందన్నారు. దేశంలో తలసరి ఆదాయం అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ 3వ స్థానంలో ఉందని, ఇది కేసీఆర్ సాధించిన ప్రగతి కాదా అని ప్రశ్నించారు. వ్యవసాయంలో అధిక విజయాలు సాధించామని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. మేడిగడ్డ కుంగడం బాధాకరమని, దీనిపై విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతీ రంగంలోనూ తెలంగాణను అభివృద్ధి చేసి దేశంలోనే గుర్తింపు వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్‌దేనని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శ్రీహరి ఆరోపించారు.

# సమ్మిళిత, టెక్నాలజీ ఆధారిత ప్రభుత్వాలపైనే ప్రజల నమ్మకం

## ప్రపంచ అంతర్‌ప్రభుత్వాల సదస్సులో ప్రధాని మోడీ



**అబూదాబి, ఫిబ్రవరి 14:** తరాలు మారుతున్నకొద్దీ నూతన పరిజ్ఞానం, కొత్త ఒరవడి చోటుచేసుకుంటున్నందున నేటిప్రపంచానికి అనుగుణంగా సుస్థిరప్రభుత్వాలు అవసరమని, ప్రస్తుత ప్రపంచం సమ్మిళిత, టెక్నాలజీ ఆధారిత అవినీతి రహిత, హరిత వనరుల ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని అలాగే సులభతర జీవనశైలికి నేటితరం మారుతోందని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రపంచ అంతర్‌ప్రభుత్వాల సదస్సులో ప్రధాని మోడీ విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల జీవనశైలిలోప్రభుత్వాల జోక్యం అత్యంత తక్కువగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాలకులుగా ఇప్పటివరకూ పౌరులకు నైపుణ్య సామర్థ్యం, అందుకు తగ్గ శక్తిసామర్థ్యాలనుప్రోత్సహిస్తున్నామని, అయితే అందుకు తగినట్లుగా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా పెంచాల్సి ఉందన్నారు.

సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్ మంత్రంతోనే చిట్టచివరి వ్యక్తికి సైతంప్రభుత్వ సంక్షేమ లబ్ధిచేకూరేవిధంగా ప్రయత్నిస్తున్నట్లుచెప్పారు. భారతప్రభుత్వపరంగా గడచిన కొన్నేళ్లుగా భారత ప్రభుత్వ తీరుతెన్నులు సమూలంగా మార్చివేసామన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ప్రభుత్వ చిత్తశుద్ధి అంకితభావంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందిందని అన్నారు. సుపరిపాలనలో ప్రజల సెంటిమెంట్‌కు ప్రాధాన్యత నివ్వడంవల్లనే ఇది సాధ్యమయిందన్నారు. ప్రభుత్వ అలసత్వం ఉందని ప్రజల్లో ఎక్కడా కనిపించలేదని, సుపరిపాలన నమూనా సమ్మిళిత, పారదర్శక, హరిత ఇంధన వనరుల దిశగా సాగుతుందని అన్నారు. భారత్‌ప్రభుత్వ సుస్థిరపాలనవల్లనే తమ దేశంలో 50 కోట్లమంది బానయంకు ఖాతాలు కలిగి ఉన్నారని, ఫిన్‌టెక్, డిజిటల్‌చెల్లింపుల్లో బ్యాంకింగ్ వ్యవస్థను అనుసంధానం చేసామన్నారు.

# మహాజాతరకు అంకురార్పణ

## వైభవంగా మండమెలిగే పండుగ నిర్వహణ

## సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి ధూప దీప నైవేద్యం

## గ్రామ పొలిమేరల్లో వైభవంగా ధ్వజస్తంభాల ప్రతిష్ఠ

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరకు అంకురార్పణ చేశారు. మేడారంలోని సమ్మక్క పూజార్లు మండెమెలిగే పండుగను బుధవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులెవ్వరూ గద్దెలకు రాకముందే గద్దెలను మంచినీటితో శుద్ధి చేశారు. ఆ తరువాత గద్దెలకు గేట్లను మూసి వేశారు. సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి ధూప దీప నైవేధ్యాన్ని సిద్ధం చేసి సమ్మక్క పూజార్లంతా ఈ పండుగ తరువాత జరగబోయే మహాఘట్టాన్ని ఎలా చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత మామిడి తోరణాలతో అలంకరించిన తోరణాన్ని డోలు వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోకి తీసుకుని వెళ్ళి బూరకచెట్లను ధ్వజస్థంభాలుగా ప్రతిష్ట చేశారు. బురకచెట్లకు పసుపు, కుంకుమలు పెట్టి సారాను ఆరబోశారు. ఆ తరువాత గ్రామదేవతలకు మొక్కులు సమర్పించారు. గ్రామదేవతల్లో భాగంగా పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు నూతన వస్త్రాలను అలంకరించి వేడుకున్నారు. గ్రామస్తులంతా రెండు సంవత్సరాల కాలం పాటు చల్లగా ఉండాలని దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులుమునేందర్, ముక్కెర కృష్ణ, మట్టం సమ్మయ్య, సిద్ధబోయిన సమ్మయ్య, సిద్దబోయిన బోజారావు, వసంతరావు, దశరథం, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



### కారు ఎత్తు బంగారంతో మొక్కులు అప్పగింత

**బెజ్జంకి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తమకు జీవనోపాధి కల్పిస్తున్న తమ కారు ఎత్తు బంగారాన్ని మేడారం సమ్మక్క సారలక్కలకు సమర్పించి తమ భక్తిని చాటుకున్నాడు ఓ యువడుకు. మండలంలోపి వీరాపూర్ గ్రామానికి చెందిన వేపోజు రమణాచారి అనే యువకుడు ఉపాధి నిమిత్తం కారును నడుపుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. తాను కోరుకున్న కోరిన నెరవేరిన నేపథ్యంలో బుధవారం తన కారు బురువు 13క్వింటాళ్ల 40కిలోల సమాన బంగారాన్ని (బెల్లం) తూకం వేసి వనదేవతలకు మొక్కు చెల్లించి భక్తిని చాటుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల ప్రజలు ఆశ్చర్యానికి లోనవుతున్నారు.

### దేవతలకు ఆడపడుచుల మంగళహారతులు

దేవతలకు పూజార్ల ఇండ్లలోని మహిళలంతా ముత్తైదువులు సమ్మక్క ప్రధాన పూజారి మునేందర్ ఇంటి నుండి పూజార్ల ఇండ్లలోని మహిళలంతా మంగళహారతులతో పయనం అయ్యారు. డోలు వాయిద్యాలతో కదిలి సమ్మక్క గుడికి చేరుకున్నారు. ఊరిలోని సమ్మక్క గుడిలో పసుపుకుంకుమలు పెట్టి దేవత ప్రతిమకు మంగళహారుతులు, దీపాలు అలంకరించి మొక్కులు సమర్పించారు. ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారులు, ఎండోమెంట్ అధికారులు, గ్రామపెద్దలు, అభ్యుదయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీని చీల్చి అధికారంలోకి రావాలని చూస్తున్నారు

## బిఆర్ఎస్‌లో ఉన్నంత వరకు కడియం మంత్రి కాలేరు

## బిసి మంత్రిని కెటిఆర్ ఏకవచనంతో బెదిరించారు

## సభలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** అసెంబ్లీలో బిఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మంత్రిని అవుతానో లేదో తెలియదు కానీ బీఆర్ఎస్‌లో ఉండగా మీరు మాత్రం జన్మలో మంత్రి కాలేరు అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరినుద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్షంలోకి వచ్చినా వారి బుద్ధి మారడంలేదని కాంగ్రెస్ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై సాధారణ చర్చ, అనుబంధ వ్యయాలపై జరిగిన చర్చలో భాగంగా మాట్లాడిన ఆయన ఆశక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీ వార్గలకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మాట్లాడుతుంటే నువ్వు కూర్చో అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యానించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారో ఇప్పుడూ అలాగే ప్రవర్తిసున్నారని మండిపడ్డారు. వారి అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. తనకు మంత్రి పదవి విషయంలో ఎమెల్యే కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన తిప్పికొట్టారు. ఎవరికి మంత్రి పదవి ఇవ్వాలో అధిష్ఠానం చూసుకుంటుందని, ఉద్యమకారుడు రాజయ్యను కడియం రెండుసార్లు మోసం చేశారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉండగానే అవమానకర రీతిలో తొలగించేలా చేసి ఆ పదవిలోకి కడియం వెళ్లారని మండిపడ్డారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణను ఒకే కుటుంబం దోపిడీ చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని, ఇది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను రెచ్చగొట్టి చీల్చాలని చూస్తున్నారని, మమ్మల్ని చీల్చి అధికారంలోకి రావాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. తనకు మంత్రి పదవి రాదని చెప్పడానికి మీరెవరని కడియంనుద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రైతులకు లక్ష రుణమాఫీ వంటి ఎన్నో హామీలనిచ్చి మర్చిపోయారని ఆరోపించారు. పదేళ్ల అధికారంలో ఉండి హామీలను అమలు చేయకుండా కాలం గడుపుతూ వచ్చిన ఈ పార్టీని ప్రజలు ఓడించారని ఎద్దేవా చేశారు.

# 16-18వ తేదీ వరకు 'అగ్రిటెక్ సౌత్ సదస్సు'

## తెలంగాణ ఆర్టికల్చర్ డైరెక్టర్ కె.అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వ్యవసాయం, ఫుడ్‌ప్రాసెసింగ్, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంలో కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో ఈనెల 16నుంచి 18వరకు రాజేంద్రనగర్‌లోని అచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీలో " అగ్రిటెక్ సౌత్ 2024 సదస్సు"ను నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆర్టీకల్చర్ డైరెక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారం బేగంపేట్‌లోని ఓహోటల్ నిర్వహించిన సమావేశంలో సిఐఐ చైర్మన్ సి.శేఖర్‌రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయ విసి వి.ప్రవీణ్ రావులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ రంగంలో సుస్థిరాభివృద్ధిని, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక పరిణామాలపై చర్చ ఉంటుందన్నారు. అలాగే పంట మార్పిడి, సూక్ష్మనీటిపారుదల, సమీకృత వ్యవసాయ పద్ధతులు, ఈనామ్ , భీమా, వ్యవసాయ పరికరాలు, పొలం పనుల యాంత్రీకరణ, కోత అనంతరం నిర్వహణ, ఏఐ,డ్రోన్ డిజిటల్ వ్యవసాయం,న్యూట్రీషన్ తదితరులు అంశాలపై ప్రదర్శన ఉంటుందన్నారు. రెండు రోజులపాటు జరిగే సెషన్‌లో సామాజిక, ఆర్థిక, పర్యావరణ సుస్థిరత కోసం, పునరుత్పత్తి వ్యవసాయంపై చర్చలు ఉంటాయన్నారు. ఈసదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 65మందికిపైగా వక్తలు పాల్గొని తమ అనుభవాలను సూచనలు చేస్తారన్నారు. దీనికి దాదాపు 20వేలమంది సందర్శకులు, రైతులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అనిల్‌కుమార్, షేక్ షముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న అశోక్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రవీణ్‌రావు తదితరులు

## దళితవర్గాల స్పీకర్‌ను ఓయ్ అని

# సభామర్యాదను మంట గలుపుతున్నారు!

## కాంగ్రెస్ సభ్యుల మండిపాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** కోరం ఉన్నా సభను బద్నాం చేద్దామని బీఆర్ఎస్ చూస్తోందని, తెరచాటునుంచి పిల్ల చేష్టలతో చూస్తున్నారని కాంగ్రెస్ సభ్యుడు ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ సభ్యులపై ఆరోపణలు చేశారు. పెండిండ్లు ఉన్నాయని చెప్పిన వాళ్లు బైటికి పోవాలని, సభను నడవకుండా చేయాలని ప్రయత్నించారని ఆరోపించారు. స్పీకర్‌ను ఓయ్ ఓయ్ అంటూ సభ హక్కులకు భంగం కల్గిస్తున్నారని పేర్కొన్నారు. పల్గొండ సభలో దొర, దురహంకారం బైటపడిందన్నారు. ప్రజలంతా చీత్కరించి నిరంకుశాన్ని పక్కనపెట్టారని గుర్తు చేశారు. సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తారా అని ప్రశ్నించారు. నల్గొండకు వీల్‌చైర్‌లో పోయి సానుభూతిని పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. చర్చల్లో పాల్గొనే శక్తి బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎదురుదాడి మంచి సంస్కృతి కాదన్నారు. దళితవర్గాల స్పీకర్‌ను ఓయ్ అని దూషించి సభ మర్యాదను మంట గలుపుతున్నారని విప్ లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ మంత్రిని కేటీఆర్ నువ్ కూర్చో అని అనడం ఏంటని నిలదీశారు. ధర్మపురిలో 20వేల ఎకరాలు గుంజుకున్నారని ఆరోపించారు. నల్గొండ సభలో కేసీఆర్ మాటలు ఖండిస్తున్నామని పరిగి ఎమ్మెల్యే రాం మోహన్‌రెడ్డి అన్నారు. మహిళలను కించ పర్చేలా కేసీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు.

# ఎంత కష్టపడ్డా పొన్నంకు డిప్యూటీ సిఎం రాదు!

## బిజెపి పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి విసుర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** ఎంత కష్టపడినా పొన్నం ప్రభాకర్ డిప్యుటీ సీఎం కారని బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు శాసనసభలో నవ్వులు పూయించాయి. బడ్జెట్‌పై సాధారణ చర్చలో భాగంగా మహేశ్వర్‌రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో పదేపదే మంత్రి పొన్నం లేచి మాటాడటంతో మహేశ్వర్‌రెడ్డి ఈ కామెంట్లు చేశారు. బీసీ మంత్రి ఆయన ఒక్కరే ఉన్నారని...బీసీలకు ఈ ప్రభుత్వం సముచిత ప్రాధాన్యత నివ్వడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ గడచిన పదేళ్లలో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ప్రతీ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు ఉందని, ప్రధాని మోడీని కలిసిన కేసీఆర్ మీ ప్రేమ తప్పా మాకేమీ వద్దని అనడం గుర్తులేదా అని అన్నారు. బీజేపీ బీఆర్ఎస్ దోస్తానా ఉందని, కేంద్రంనుంచి నిధులు తేవాలని మహేశ్వర్‌రెడ్డికి సూచించారు.

# మనసుంటే మార్గముంటుంది

## పేదరికంలో తెలంగాణది 18వ స్థానం: కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** మనస్సుంటే మార్గముంటది...అని అంటారనీ, ప్రభుత్వ 6 గ్యారంటీల అమలుకు మనస్సుంటే నిధుల సేకరించడం ఇబ్బందేమీ కాదని సిపిఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడు ప్రభుత్వ పథకాలు సాచ్యురేషన్ పద్దతిలో అమలు చేశారని గుర్తుచేశారు. బుధవారం శాసనసభలో 2024 -25 కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై కూనంనేని మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి వెళ్లడమే నేరంగా భావిస్తున్నారని. అక్కడికి తాను కూడా వెళ్లటం వల్ల పిల్లర్ల కుంగుబాటుకు సంబంధించి అవగాహన ఏర్పడిందన్నారు. మాట్లాడితే, బిఆర్ ఎస్ పార్టీ తలసరి ఆదాయంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మాట్లాడుతోందని, కానీ, నీతి అయోగ్ నివేదిక ప్రకారం పేదరికంలో తెలంగాణ దేశంలోనే 18వ స్థానంలో ఉందని, పోషకాహార లేమిలో 31 స్థానంలో ఉందని, పాఠశాల విద్యలో 23వ స్థానంలో ఉందని, గడచిన పదేళ్లు రాష్ట్రాన్నేలిన ఆ పార్టీ ఈ విషయం ఎందుకు మాట్లాడదని ప్రశ్నించారు.

**నల్గొండ జిల్లా కెసిఆర్ పట్టించుకోలేదు : బాలూనాయక్**

అధికారంలో ఉన్నప్పుడు మాజీ సిఎం కేసిఆర్ నల్గొండ జిల్లాను అసలు పట్టించుకోలేదని, ఆ జిల్లా వెనుకబాటుకు కారణం ఆయనేనని, ఆందుకే ఆ పార్టీని ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారని, ఇప్పటికైనా జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సభ్యుడు ,దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ డిమాండ్ చేశారు. కేసిఆర్ దళిత, గిరిజన వ్యతిరేకిగా అభివర్ణించారు. మిషన్ భగీరథ ద్వారా ఒక్క తాండాకు కూడా నీరు రావడం లేదని ఆరోపించారు.

# ఆరు గ్యారంటీలకు అరకొరగా కేటాయింపులు

## ఎంఐఎం ఫ్లోర్‌లీడర్ అక్బరుద్దీన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఓట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్ కేటాయింపులు ఎన్నికల హామీల అమలుకు అనుకూలంగా లేవని ఎంఐఎం ఫోర్‌లీడర్ అక్బరుద్దీన్ అన్నారు. ఓటాన్‌అకౌంట్ జరిగిన చర్చసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు, 300 ఇతర హామీలను నెరవెర్చడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలని ఆయన కోరారు. జిహెచ్ఎంసికి వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను లు రూ3759 కోట్లు బకాయి ఉందని వాటిని వాటికి ఇస్తే అప్పులు తీర్చుకోవడానికి వీలవుతుందిన అన్నారు. తెలంగాణలో రోజురోజు రోజకు కుక్క కాటు బాదితులు పెరుగుతున్నారని హైదరాబాద్‌లోనే నెలకు మూడు వేల మంది కక్కు కాటుకు బలైపోతున్నారని ఆయన అన్నారు.

# మక్తల్‌లో ఎత్తిపోతలు చేపడుతున్నందుకు సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు : వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం మక్తల్ నియోజకవర్గం తెలంగాణలో లేనట్లుగా నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ సభ్యుడు వాకిటి శ్రీహరి ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలో కనీసం డిగ్రీ కళాశాల కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. బుధవారం శాసనసభలో ఆయన మాట్లాడారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలలో సాగు నీరు ఆందించేందుకు ఎత్తిపోతల పథకం మంజూరు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డికి నారాయణపేట ప్రజలతో పాటు ఎమ్మెల్యే చిట్టెం పర్ణి కారెడ్డి తరపున కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

**అచ్చంపేట, డిండి ఎత్తిపోతల పథకాలను చేపట్టండి: వంశీకృష్ణ**

అచ్చంపేట ఎత్తిపోతల (ఎఎల్ఐ), డిండి ఎత్తిపోతల (డిఎల్ఐ) పథకాలను చేపట్టి అచ్చంపేట, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలను ఆదుకోవాలని కాంగ్రెస్ సభ్యుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# వేద పాఠశాలకు ఎస్‌బిఐ సోలార్ యూనిట్

## రూ.18 లక్షల చెక్కు అందించిన ఎండి అశ్వనీకుమార్



**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఎస్‌బిఐ వేద పాఠశాలకు సోలార్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఎస్‌బిఐ ఎండి అశ్వనీకుమార్ తివారి హైదరాబాద్ సర్కిల్ పరిధిలో బుధవారం పర్యటించారు. ఇందులో భాగంగా సోలార్ రూఫ్‌టాప్ ఫొటో వోల్టాయిక్ పవర్ ఆన్‌గ్రిడ్ ఏర్పాటు కోసం అయ్యే ఖర్చును శామీర్‌పేట్‌లోని గురుకుల వేద పాటశాలకు చెక్కు అందించారు. ఈ మేరకు దీనికి సంబంధించి 18 లక్షల రూపాయల చెక్కును అంద చేశారు. ఈ వేద పాఠశాలలో ప్రస్తుం 150మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఎస్‌బిఐ కృషి చేస్తోందన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర వాటికి ప్రాధాన్యతనిస్తూ సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు.

# సింగరేణి మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

## భయపడి ఇంటికి వెళ్లిపోయిన జూనియర్ విద్యార్థులు

## విద్యార్థుల ఫిర్యాదుతో ఎనిమిది మందిపై చర్యలు

## కాలేజీలో ఉద్రిక్తత, హాస్టల్ నుంచి నలుగురు విద్యార్థుల సస్పెన్షన్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన ఉన్నతమైన విద్యాలయాల్లో ర్యాగింగ్ అనే దుసాంప్రదాయాలు సమసిపోవడం లేదు. సీనియర్లు అనే అహంకారం జూనియర్లు నెపంతో అమాయక విద్యార్థులపై నిరంతరం జరుగుతున్న క్రమంలో భాగంగానే పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) మెడికల్ కళాశాలలో కూడా ఆకతాయి చేష్టలు చోటు చేసుకున్నాయి. సింగరేణి మెడికల్ కాలేజీలో సీనియర్ విద్యార్థులు పది మంది, ఇందులో ఇద్దరు బాలికలు ఉన్నారు. వీరందరూ జూనియర్ విద్యార్థులను ఆట పట్టించడానికి వారిపై జోకులు వేస్తూ వారి తల వెంట్రుకలను కత్తిరించడం, అలాగే మీసాలు కూడా కత్తిరించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై సదరు జూనియర్ విద్యార్థుల పోషకులు వచ్చి ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు.

ఘటనపై ప్రాథమిక విచారణ జరిపి, అందులో బాలికల తల్లిదండ్రుల అభ్యర్థనల మేరకు ఇద్దరు అమ్మాయిలతోపాటు మరో నలుగురు విద్యార్థులను మినహాయించి నలుగురు విద్యార్థులను కళాశాల హాస్టల్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయం కాలేజీ విద్యార్థులందరికీ తెలియడంతో ర్యాగింగ్‌కు పాల్పడ్డ అందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శనలు, ధర్నా నిర్వహించారు. దీంతో తిరిగి మరో నలుగురు విద్యార్థులపై కూడా బహిష్కరణ లాంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. అయితే ఈ విషయంలో ఎవరూ కూడా ఇప్పటి వరకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. పోలీసు అధికారులకు ఈ విషయం ప్రస్తావనలో ఉన్నప్పటికీ అధికారికంగా దర్యాప్తు చేపట్టలేదు.

**మరో ప్రచారం..**

అలాగే ఈ సంఘటనపై పలు రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. వైద్య కళాశాలలో సీనియర్లు రెచ్చిపోయినట్లుగా, అర్ధరాత్రి జూనియర్ల హాస్టల్ రూమ్‌లలోకి చొరబడి వేధింపులకు గురి చేసినట్లుగా, ఇద్దరు విద్యార్థుల వెంట్రుకలు తొలగించినట్లు, దీంతో భయాందోళనకు గురైన ఆ విద్యార్థులు తెల్లారి ఇంటికి వెళ్లిపోయినట్లు ప్రచారం జరుగుతుంది. సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో సీనియర్ల ఆగడాలకు కళ్లెం వేసేందుకు జూనియర్ విద్యార్థులు మంగళవారం కాలేజీలో ఆందోళన చేపట్టారని ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఛాంబర్ ముందు బైఠాయించినట్లు, అయితే ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదని ప్రచారం జరుగుతుంది.

# నీకు చేతకాకుంటే దిగిపో.. నేనే సిఎంగా చేసి చూపిస్తా

## ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలి

## సిఎం రేవంత్‌పై మాజీమంత్రి హరీశ్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్దరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కానీ ప్రభుత్వం పట్టించకోవడం లేదని, నీళ్ల ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో గురువారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టు అంశంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించే క్రమంలో నీకు చేతకాకుంటే దిగిపో అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి మేడిగడ్డను రిపెయిర్ చేయలేమని చెబుతున్నారని,అలా చేతకాకుంటే పదవి నుంచి దిగిపోవాలన్నారు. 'నేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మేడిగడ్డను పునరుద్దరించి చూపిస్తా... అక్కడి నుంచి నీళ్ల ఎత్తిపోసే బాధ్యతను కూడా తీసుకుంటా'నని రేవంత్‌రెడ్డికి సవాల్ చేశారు. మేడిగడ్డతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టే పోయినట్లుగా కాంగ్రెస్ పార్టీ ఓట్లు, లోక్‌సభ ఎన్నికల్లో రెండు మూడు సీట్లకోసం బురద రాజకీయానికి పాల్పడుతోందని ఆరోపించారు. వాస్తవానికి కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలు,15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు,21 పంప్ హౌస్‌లు, 203 కిలోమీటర్ల టన్నెల్, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 141 టిఎంసీల సామర్థ్యం కలిగినటువంటిది అన్నారు. వీటన్నింటి సమూహామే కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. ఎమ్మెల్యేలను తీసుకు వెళ్లినప్పుడు మేడిగడ్డతో పాటు మల్లన్నసాగర్,రంగనాయక సాగర్, అన్నపూర్ణ సాగర్, పంప్‌హౌస్, కూడవెల్లి వాగు, పక్కనే ఉన్న పచ్చటి పొలాలను కూడా చూపిస్తే బాగుండేదన్నారు.

# మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్‌డిఎస్‌ఎకు లేఖ రాశాం: ఉత్తమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు,బ్యారేజీకి తేడా లేకుండా నిర్మాణాలు చేశారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. బ్యారేజీల నిర్మాణాలకు భారీగా డబ్బులు ఖర్చు చేశారని ఆరోపించారు. మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ఆనకట్టలపై విచారణ చేయాలని ఎన్‌డిఎస్‌ఏ(నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ)ను కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు.

# మీడియా పాయింట్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం గందరగోళంగా జరిగాయి. నల్లగొండ సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో నిప్పులు చెరిగారు. ఈ క్రమంలో అధికార,విపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అధికార పార్టీ తీరును వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. మరోవైపు సభ నుంచి బయటకు వచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు వెళ్తుండగా... పోలీసులు వారిని అడ్డుకున్నారు.

## వాలెంటైన్స్ డే కానుకగా..
# 'ఉషా పరిణయం' ఫస్ట్‌లుక్

తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో కె.విజయ భాస్కర్ ఒకరు. మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌చిత్రానికి శ్రీకారంచుట్టారు.. ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం రూపొందుతోంది.. బ్యూటిఫుల్ టైటిల్‌తో ఈచిత్రాన్నినిర్మిస్తునానననరు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై విజయభాస్కర్ స్వీయ



దర్శకత్వంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో విజయ్‌భాస్కర్ తనయుడుశ్రీకమల్ హీరోగా నటిస్తునాననరు. తాన్వీ ఆకాంక్ష హీరోయిన్.. ఈమె తెలుగమ్మాయే.. ఈచిత్రంతో హీరోయిన్‌గా పరియం కాబోతోంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈచిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఇప్పటి వరకు జరిగిన చిత్రీకరణతో టాకీపార్ట్ పూర్తయిందని తెలిపారు.. త్వరలోనే పాటల చిత్రీకరణ జరుగుతుందని, అందుకు విదేశాలకు వెళ్తున్నట్టు తెలిపారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందిస్తున్నారు.

# 'కాలం చెప్పిన కథలు'

ఎస్ఎం4 ఫిలిస్ పతాకంపై బేబీ షాన్వీ , శ్రీషాలిని సమర్పణలో సాగర్, వికాస్, అభిలాష్, రోహిత్, రవితేజ, హరి, శృతిశంకర్ ,విహారిక చౌదరి,. ఉమ, తదితరులు తారాగణంగా ఎంఎన్‌వి సాగర్ స్వీయ రచన, దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'కాలం చెప్పిన కథలు'. ఫ్యామిలీ, లవ్, సస్పెన్స్ జోనర్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం టీజర్ విడుదల వేడుక ఫిల్మ్‌ఛాంబర్‌లో ఘనంగా జరిగింది.. పీపుల్స్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీధర్ టీజర్‌ను విడుదల



చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ప్రతి ఒక్కరి జీవితంలో కాలం కొనినన కథలు రాస్తుందన్నారు. సాగర్‌గారు మంచి టైటిల్ ఎన్నుకోవటం సంతోషం అనాననరు.. ఇక్కడే సగం విజయం సాధించారనితెలిపారు.. అలాగే ఒక్క కథతోకాకుండా పలు కథలను కలిపి సినిమాగా రాసుకోవటం నిజం హేట్సాఫ్ అని పేర్కొన్నారు. తన ప్రొడక్ట్ మీద ఎంతో నమ్మకం ఉంటే తప్ప ఇంతధైర్యం చేయరన్నారు. తప్పకుండా ఈసినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోచిత్ర రచయిత , దర్శక, నిర్మాత సాగర్ తదితరులు ప్రసంగించారు.

# ఎమోషనల్ థ్రిల్‌తో 'రామం రాఘవం'

స్లేట్ పెన్సిల్ స్టోరీస్ పతాకంపై ప్రభాకర్ అరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మాణంలో తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రం రామం రాఘవం.. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈసినిమాలో ప్రముఖ నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా చిత్రం గ్లిమ్స్‌ను హీరో ఉస్తాద్ రామ్ పోతినేని తన ట్విట్టర్ ఖాతాలో విడుదల



చేశారు.. ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.. ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మీడియా గ్లిమ్‌ను రిలీజ్ చేశారు.. ధనరాజ్ నటుడిగా బిజీగా ఉన్నా, మంచికథను ప్రేక్షకులకు చెప్పాలనే ఉద్దేశనయంతో రామం రాఘవం సినిమాను తీశారాననరు.. గ్లిమ్ చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ఎమోషనల్ జర్నీతో రాబోతున్న ఈచిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు. మోక్ష, హరీష్ ఉత్తమన్,సత్య, పృథ్వీ, శ్రీనివాసరెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# 'డియర్ ఉమ' టీజర్



ఓ తెలుగమ్మాయి. తెరపై హీరోయిన్‌గా కన్పించటం.. అందులోనూ నిర్మాతగా వ్యవహరించటం దానికి మంచి అన్నట్టుగా కథను అందించటం అంటే మామూలు విషయం కాదన్నారు.. ఇలా అఇపుడు మనసుని రెడ్డి తన బాహుబలి ఆకట్టుకుం టోందన్నారు. అందమైన ప్రేమ కథాచిత్రంఆ డియర్ ఉమ రాబోతోంది.. టీజర్‌తో స్పష్ట మైంది. ప్రముఖ ఈ మూవీ షూటింగ్ పూర్తయిందని మేకర్స్ తెలిపారు.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలనే పూర్తి చేసుకుని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు.



# అందాల భామ వాలెంటైన్స్ డే పోస్ట్

లావణ్య త్రిపాఠి .. ఇటీవల మిస్ ఫర్ఫెక్ట్‌తో డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మెప్పించింది.. ప్రేమికుల రోజున తన అనుచరులకు హృదయపూర్వక సందేశంతో ప్రేమ, ఆనందం పంచింది.. ఎరుపు రంగు దుస్తుల్లో అందమైన ఫొటోషూట్‌తో ఆకట్టుకుంది.. గులాబీ ఆకృతి గలరెడ్ క్రాప్ టాప్‌లో మ్యాచింగ్ స్కర్ట్‌తో జతచేసిన, లావణ్య తన ఫొటోకు క్యాప్షన్‌కూడ పెట్టింది.. 'ప్రేమ యొక్క రంగు ఎరుపు,, ఒక్క మాట కూడ మాట్లాడకుండా గొప్పగా వాలెంటైన్స్ డే శుభాకాంక్షలు.. అంటూ పోస్ట్ చేసింది. ఈపోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# రక్షిత అట్లూరి, కోమలి జోడీగా 'శశివదనే'

పలాస 1978 లో అద్భుతమైన నటనతో అందరి ప్రశంసలు అందుకున్న రక్షిత అట్లూరి .ఇపుడు పూర్తి ప్రేమ కథా చిత్రంతో రాబోతున్నారు.. రక్షిత్ అట్లూరి హీరోగా కోమలి హీరోయిన్‌గా శశివదనే.. అనేసినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. రచయిత, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన చేసిన ఈచిత్రాన్ని అహితేజ బెల్లంకొండ నిర్మించారు.. ఇది ఎజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ ప్రై.లి సంయుక్తంగా నిర్మించాయి.. శశివదనే సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్



ఆకట్టుకుంటోంది.. టీజర్‌తో ఈచిత్రం ఎలా ఉంటుంది? మళ్లీ గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు. అనేదానిపై ఓ స్పష్టత ఇచ్చింది. ఇక ఇపుడుఈచిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించారు. ఈమేరకు రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంది.. ఏప్రిల్5న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. మననులోపుట్టేప్రేమ మచ్చలేనిదైతే, ఆ ప్రేమకు మరణం కూడ మనతోనే అనే డైలాగ్ ఆ పోస్టర్‌మీద హైలెట్‌గా నిలిచింది. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్‌యండమూరి ,దీపక్ ప్రిన్స్, కీలక పాత్రల్లో నటించారు.

# భూములిచ్చిన రైతుల సంఘర్షణ

వాస్తవ సంఘటనల ఆధారంగారూపొందిన చిత్ర 'రాజధాని ఫైల్స్'., శ్రీమతి హిమబిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మించారు.. అఖిలన్, వీణ, వినోద్‌కుమార్,. వాణీ విశ్వనాథ్ కీలక పాత్రలు



పోషించారు.. ఈనేపథ్యంలో దర్శకుడు భాను తదితరులు మాట్లాడారు.. అమరావతి ఫైల్స్‌ను రాజధాని ఫైల్స్‌గా మార్చిటానికి కారణం అని ప్రశ్నించగా, మొదట అమరావతి ఫైల్స్ పేరుతోనే తీశామన్నారు.. సెన్సార్‌కు వెళ్లినపుడు ఫిక్షనల్ చేస్తేనే సెన్సార్ కంప్లీట్ చేశామన్నారు. ఇది రాజకీయచిత్రంకాదని, ప్రజల చిత్రమని మరోసారిస్పష్టంగా చెబుతున్నానని తెలిపారు. ఇది రైతుల కథ అని, వారి జీవితాల్లోకి వచ్చి, ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను మాత్రమే తీసుకున్నామని తెలిపారు. ఇబ్బంది పెట్టిన వారి పాత్రలను నేనే తీసుకుంటానని తెలిపారు.. అమరావతికి వెళ్లి బాధిత రైతులతో ఈ సినిమా చిత్రీకరణ చేశారన్నారు. నిజమైన సంఘటనల ఆధారంగా సినిమా చేసినప్పుడు సంఘటన ఎదుర్కొన్న వారే వచ్చి బాధితులే తమ పాత్రలని పోషించారన్నారు.

# 'మిస్టర్ బచ్చన్' స్పెషల్ పోస్టర్

మాస్‌మహారాజా రవితేజ , హరీశ్ శంకర్ దర్శకత్వంలోరూపొందుతున్నచిత్రం మిస్టర్ బచ్చన్'.. ఇంటెన్స్ క్యారెక్టర్‌లో రవితేజ కన్పించబోతున్నారు.. ఈచిత్రంలో భాగ్యశ్రీ బోర్సే తో అందమైన లవ్ ట్రాక్‌ఉంటుంది.. వాలెంటైన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, రవితేజ, భాగ్యశ్రీ ఒకరికొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్ననట్టు చూపించే రొమాంటిక్ పోస్టర్‌ను విడుదలచేశారు. ఈమ్యూజికల్ మాస్ కాంబోలో రూపొందిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై



నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఇటీవల యూనిట్ కారంపూడిలో షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సంబంధించి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# '8 వసంతాలు' టైటిల్‌తో

మోస్ట్ సక్సెస్‌ఫుల్ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ హైబడ్జెట్‌లో స్టార్ హీరోల సినిమాలను నిర్మించటంతోపాటు ఆసక్తికరమైన వినూత్నమైన కాన్సెప్ట్‌లతో కూడిన చిత్రాలన్నీ రూపొందిస్తున్నారు.. వాలెంటైన్స్‌డే సందర్భంగా ఫణీంద్ర నర్సెట్టితో కొత్త చిత్రాన్ని అనౌన్స్‌చేశారు.. అవార్డు విన్నింగ్ బ్లాక్‌బస్టర్‌ఫిల్మ్ మధురంతీసి, మను సినిమాతో తన ఫీచర్‌ఫిల్మ్



దర్శకుడిగా అరంగేట్రం చేసిన ఫణీంద్ర 8 వసంతాలు అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారు.. ఈచిత్రం 8 స్ప్రింగ్స్ .. ఈ న్యూ ఏజ్ రొమాన్స్ డ్రామా అన్నారు. ఇది 8 సంవత్సరాలకాలంలో కాలక్రమానుసారంగా సాగే కథనం అన్నారు. ఒక అందమైన యువతి జీవితంలోని ఒడిదుడుకులు, ఆసక్తికరమైన ప్రయాణాన్ని చెప్పనుందని అన్నారు. టైటిల్, టైటిల్ పోస్టర్‌తో దర్శకఉడు తన వినూత్న కోణాన్ని చూపించారు.. నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈచిత్రం టైటిల్ పోస్టర్ అసక్తిని రేకెత్తించాయి.. త్వరలో మరిన్ని వివరాలు తెలియ జేస్తామని మేకర్స్ తెలిపారు.



# ముద్దుగుమ్మల సరదా అల్లరి..

స్నేహం అనేది చాలా రిలీఫ్ ఇస్తుందనే విషయం తెలిసిందే..బిజీలైఫ్‌లో ఒత్తిడిని ఒకింత దూరం చేస్తుందని అంటుంటారు..ఇదిలా ఉండగా, బాలీవుడ్ ముద్దుగుమ్మలు సోషల్‌మీడియాలో ఇటీవల వారి స్నేహం పెద్దగా చర్చనీయాంశమైంది... దిశాపటానీ, మౌనీరాయ్ స్నేహానికి సంబంధించిన ఫొటోలు అభిమానుల్లో వైరల్‌గా మారాయి.. ఇద్దరూ కలిస్తే చాలు... అక్కడ బోలెడంత సందడే సందడి... జాయ్‌ఫుల్ లైఫ్‌కు అర్థంలా నిలిచింది.. స్నేహానికి అర్థం ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు అనే టాక్ విన్పిస్తోంది. విదేశాల్లో ఓ అవార్డుల వేడుకకు వెళ్లి అక్కడ ఒకే వేదికపై కలుసుకున్నప్పటి నుంచి ఇద్దరి మధ్యన స్నేహం మొదలైంది.. ఆ స్నేహంలో మాధుర్యాన్ని ఈ ఇద్దరూ ఆస్వాదిస్తూ రోల్‌మోడల్‌గా నిలిచారు.. తాజాగా మౌనిరాయ్, దిశాపటానీ స్నేహానుబంధానికి ఫొటో ఒకటి ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది.. ఇద్దరూ ముసిముసి నవ్వులతో ఆనందంగా కన్పిస్తున్నారు.. ఇదిలా ఉండగా ఈ ఇద్దరూ బాలీవుడ్‌లో తమదైన ముద్ర వేశారు..అంతేకాదు కుర్రకారుమనసు దోచుకున్నారు..

# ఆస్కార్‌కు నామినేట్ అయిన డాక్యుమెంటరీ



నిషా

మూడున్నరేళ్ల శ్రమ.. చిత్రీకరణ సమయంలో చంపుతామనే బెదిరింపులు, ఇవన్నీ దాటి తను చెప్పాలనుకున్న కథ 'టు కిల్ ఎ టైగర్'ను ప్రపంచం ముందుకు తీసుకొచ్చారు నిషా పహుజా! ప్రశంసలతోపాటు అంతర్జాతీయ అవార్డులూ అందుకున్నారు. తాజాగా ఆస్కార్ నామినేషన్లలోకీ ఆ డాక్యుమెంటరీ దూసుకెళ్లింది. ఇంతకీ ఆమె గూర్చి తెలుసుకుందాం..

స్కూలు నుంచి ఆనందంగా రావాల్సిన 13 ఏళ్లమ్మాయి. ఒళ్లంతా గాయాలతో ఇంటికొచ్చి పడిపోయింది. భరించలేని బాధతో గిలగిల్లాడుతున్న బిడ్డని చూసి ఏ తండ్రి మాత్రం తట్టుకోగలరు? తన చిట్టితల్లిపై ముగ్గురు మృగాళ్లు దాడి చేశారని తెలిస్తే గుండె మెలిపెట్టేయాదూ? కాని బాధ ఉన్నా బయటికి తెలిస్తే అమ్మాయికి పెళ్లవదు. ఇంటి పరువు పోతుందని కిమ్మనకుండా ఉండిపోయేవారే ఎక్కువ.ఆ నాన్న మాత్రం పోరాడాడు. పల్లె అంతా ఎదురుతిరిగినా.. ప్రాణాలు పోయే పరిస్థితి ఎదురైనా కూతురికి అన్యాయం చేసిన వారిని కటకటాల వెనక్కి నెట్టాడు. ఝార్ఖండ్‌లోని మారుమూల పల్లెలో చోటుచేసుకున్న ఈ కథను తెరకెక్కించి 'ఆస్కార్'బరిలో నిలిపారు. నిషా పహూజా.


ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు చాలావరకూ మనమేం చేస్తాం? తప్పించుకొని వెళతాం. అదీ కుదరనప్పుడు?

అందుకే ఎలా తప్పుకోవాలా అని కాదు, మార్పునకు ప్రయత్నించాలి' అంటారు నిషా. ఢిల్లీకి చెందిన ఈమె తన చిన్నతనంలోనే కెనడాకి వలస వెళ్లారు. మారిన సంస్కృతి, జీవన విధానానికి తోడు అడపాదడపా ఎదురయ్యే చిన్నచూపు, హేళన ఒకానొక దశలో తనను ఉక్కిరిబిక్కిరి చేసినా, పరిస్థితులకు ఎదురెళ్లడం అలవాటుగా చేసుకున్నారామె. యూనివర్సిటీ ఆఫ్ టొరంటోలో ఇంగ్లీష్ లిటరేచర్ చదువుతున్న సమయంలో అక్కడి ప్రొఫెసర్ బోధనకు ఆకర్షితురాలయ్యారు నిషా. రచయిత్రి కావాలని కలలుగన్నారు. కానీ అక్కడి స్థానిక ప్రొడ్యూసర్ గీతా సోందీతో పరిచయం ఆవిడ మార్గాన్నే మార్చేసింది. గీత డాక్యుమెంటరీ కోసం ఒక రిసెర్చ్ అవసరమవ్వడంతో ఆ బాధ్యత నిషా తీసుకున్నారు. అలా డాక్యుమెంటరీ ఫిల్మింగ్‌లోకి అడుగుపెట్టారు. కొన్నాళ్లకు సొంతంగా తనే చిత్రీకరించే స్థాయికి చేరుకున్నారు. బాలీవుడ్ బౌండ్ డైమండ్ రోడ్, 'ద వరల్డ్ బిఫోర్ హర్.. తను చిత్రీకరించిన ప్రతి డాక్యుమెంటరీ ఆమెకు గుర్తింపు, అంతర్జాతీయ అవార్డులను అందించినవే. తాజాగా 'టు కిల్ ఎ టైగర్' ఆస్కార్ నామినేషన్‌కంటే ముందు టిఫ్, పామ్ స్ప్రింగ్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, ద కెనడియన్ స్క్రీన్ అవార్డ్స్ సహా 19 పురస్కారాలు అందుకుంది. న్యూయార్క్ టైమ్స్‌లో 'మెస్ట్ యాంటిసిపేటెడ్ పాల్ రిలీజెస్' జాబితాలోనూ చోటు దక్కించుకుంది.

**అదే వెతుకునకంటూ వచ్చింది..** జానికి 'లింగ సమానత్వం'పై పనిచేస్తోన్న ఓ ఎన్‌జిఓ కథను తెరకెక్కించాలనుకున్న నిషాకు అక్కడే బాధితురాలి తండ్రి 'రంజిత్'తో పరిచయమైంది. అలా ఆమె దారి మళ్లింది. డాక్యుమెంటరీ నిడివి గంటన్నరే! కానీ దీనికోసం నిషా మూడున్నరేళ్లు కష్టపడ్డారు. ఊరి పరువు తీస్తున్నారంటూ స్థానికులు ఆమెపై దాడికీ ప్రయత్నించారు. ఇవేమీ నిషా మనసు మళ్లించలేకపోయాయి. చిన్నమ్మాయిపై లైంగిక దాడి తప్పు కదా అంటే..చాలామంది ఎవరో ఒకరికిచ్చి పెళ్లి చేస్తే సరిపోతుంది కదా. వాళ్లకి శిక్ష పడితే మీకేం వస్తుంది. అనేవారు. పైగా బాధితురాలినే వేలెత్తి చూపేవారు. దేశంలో ప్రతి 20 నిమిషాలకో బలాత్కారం కేసు నమోదవుతోంది. బయటికొచ్చేది 30 శాతమే. భారత్‌లోనే కాదు, అభివృద్ధి చెందుతున్న దేశాల్లోనూ ఇదే పరిస్థితి. రంజిత్ లాంటి వాళ్ల గురించి పరిచయం చేస్తేనే ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయగలం అనుకున్నా. డాక్యుమెంటరీ పూర్తయ్యాక ఊళ్లో వాళ్లందరికీ చూపించా అది చూశాక 'మా ప్రవర్తన తప్పే' అన్నారు. అది విన్నాక మా కృషి ఫలించింది అనిపించింది' అంటోన్న నిషా ఆస్కార్ నామినేషన్‌ని ఊహించలేదట. దీని ద్వారా కొందరిలోనైనా మార్పు వస్తే చాలంటోన్న ఆమె ఆశ నెరవేరాలని కోరుకుందామా?



# కోపం తగ్గించుకోండిలా..



ప్రతిఒక్కరికి ఏదో సందర్భంలో కోపం రావడం సహజం కానీ కొందరిలో అది మరీ ఎక్కువగా ఉంటుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా దాన్ని కంట్రోల్ చేసుకోలేరు. దాని కారణంగా పిల్లలు, భర్త ఇలా పక్కవారిని బాధపెట్టడమే కాదు వారి ఆరోగ్యమూ దెబ్బతింటుంది. దాన్ని అదుపు చేసే చిట్కాలు చూసేయండి.

★ కోపం ఎప్పుడూ మనుషుల మధ్య దూరాన్ని పెంచడమే కాదు,కొన్ని రకాల అనారోగ్య సమస్యలకూ దారితీస్తుంది. కొంతమందిలో తలనొప్పి, హైపర్‌టెన్షన్ అధికంగా ఉంటుంది.అంతేకాదు. ఒత్తిడి స్థాయి పెరుగుతుంది. దీన్ని దూరం చేసేందుకు రోజూ ఉదయాన్నే వాకింగ్‌కు కాస్త సమయాన్ని కేటాయించండి. నడక వల్ల కండరాలకు సాంత్వన లభిస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కోపాన్ని అదుపు చేసి.. మీకు ఆలోచించే సమయాన్నిస్తుంది.

★ కొన్నిసార్లు కోపంలో వస్తువులను విసిరేయడమో, ఏడవడమో చేస్తుంటారు. కావాలని కాకున్నా ఆవేశంలో అలా చేసేస్తుంటారు. అందుకే ముందు అసలు కోపం దేనివల్ల వస్తోందో గ్రహించాలి. దాని గురించి మీ కుటుంబ సభ్యులతో స్నేహితులతో చర్చించండి. ఇలాచేస్తే మనసు తేలిక పడడమే కాదు. వారిచ్చే సలహాలు మీకు ఉపయోగపడొచ్చు కూడా. లేదా ఓ కాగితంపై రాసుకోండి. ఇలా చేయడం వల్ల మీకు కోపం తెప్పించే పరిస్థితులను ఎలా అధిగమించాలో ఓ అవగాహన వస్తుంది.

★. కోపాన్ని అదుపుచేయడానికి యోగా చక్కటి పరిష్కారం రోజూ నిద్ర లేవగానే అలా పార్కు లేదా ఆరుబయట ఒక పది నిమిషాలు యోగా చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళనలు తగ్గి ప్రశాంతత దొరుకుతుంది. అంతేకాదు, మనసుకు నచ్చిన పాటలు వినడం, డ్యాన్స్, డ్రాయింగ్ వంటివి చేయడం వల్లా కోపం అదుపులో ఉంటుంది.

# అమ్మాయిలకు ఈ పరీక్షలు అవసరం..



తల్లిదండ్రులు తమ పిల్లలు అన్నీ తింటున్నారు కదా.. ఆరోగ్యంగానే ఉన్నారు అనుకుంటారు. వారికి కొన్ని రకాల కీలక ఆరోగ్య పరీక్షలు చేయించకపోతే యుక్తవయసులో అమ్మాయిలకు కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి అంటున్నారు నిపుణులు. అవేంటో చూసేద్దాం.

❖ రజస్వల తర్వాత అమ్మాయిల్లో రక్తహీనత సర్వసాధారణం. కొంతమందిలో అలసట, బరువు తగ్గడం, జ్వరం, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. వాటికి కారణం ఇదే. అందుకే అలాంటి వారికి కంప్లీట్ బ్లడ్ కౌంట్ (సిబిసి) పరీలో చేయించాలి. దీంతో ఎర్ర రక్త కణాలు, తెల్లరక్త కణాలు, ప్లేట్‌లెట్స్ కౌంట్‌తో పాటు ఆరోగ్య సమస్యల్నీ తెలుసుకోవచ్చు.

❖ కొంతమంది అమ్మాయిల్లో నిరంతరం పొత్తికడుపు నొప్పి, విరేచనాలు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. దీని కోసం మల పరీక్ష సిఫార్సు చేస్తున్నారు వైద్యులు. ఇది జీవుల వల్ల కలిగే జీర్ణకోశ ఇన్ఫెక్షన్‌లను గుర్తిస్తుంది. అలానే ఇది ఆహారం ద్వారా వచ్చే వ్యాధులకు కారణమయ్యే కారకాలను కనుగొనడంలో సాయపడుతుంది.

❖. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత వల్ల చాలారకాల వ్యాధులు తలెత్తుతాయి. నెలసరిలో మార్పులకు ఇదే కారణం కావొచ్చు. కాబట్టి థైరాయిడ్ పరీక్ష చేయించడం తప్పనిసరి.

# ఆకట్టుకునే మీనాకారి నగలు













ఎన్ని నగలున్నా.. పెళ్లి, ప్రత్యేక వేడుకల దగ్గరికి వచ్చేసరికి మరింత ప్రత్యేకంగా కనిపించాలనుకుంటుంది ఏ మగువైనా! ఈ సమయంలో సంప్రదాయ నగలకే ఓటు వేస్తున్నా, కాస్త ఆధునికతా కావాలంటున్నారీ తరం అమ్మాయిలు. అలా కోరుకునే వారికోసమే వచ్చాయిూ మీనాకారి అందాలు. నగంతా బంగారం, కుందన్లతో నిండి, లాకెట్ల వరకూ ఈ పనితనాన్ని అద్దారు. సంప్రదాయ సౌందర్యానికి రాచరిక హుందాతనం తెచ్చిపెడుతూ ఆకట్టుకుంటున్నాయి కదూ. నిజానికి మీనా అంటే పర్షియన్ భాషలో స్వర్గమనీ, మీనాకారీ అటే స్వర్గం నుంచి నేరురగా దిగివచ్చిన అందమనీ అర్థం. వజ్రాలు, కుందన్లు, రంగుల రాళ్లను ఎనామిల్‌లో అమర్చడం వీటి ప్రత్యేకత. అందమైన పూలు, లతలు, ఏనుగులు, నెమలి, చేపలు.. వంటి వాటి స్ఫూర్తితో నగిషీలద్దుతారు. ఒకసారి పెట్టుకుంటే ఏ అమ్మాయైనా ప్రకృతి కాంతలా మెరవడం ఖాయం. పైగా అన్నిరకాల వస్త్రశ్రేణికీ వన్నె తెచ్చేస్తున్నాయి. అందుకే, మెగలుల హయాంలో ఈ పనితనం మనకు పరిచయమైనా ఇప్పటికీ అమ్మాయిల మనసు కొల్లగొడుతూనే ఉంది. అలాంటి అందాన్ని ఈతరం యువతులు మెచ్చేలా నెక్లెస్‌లు, హారాలు, పూసల హారాల లాకెట్లకు జోడించి మరింత ఆకర్షణీయంగా తీరినచదిద్దితే ఎవరు మాత్రం మనసు పారేసుకోకుండా ఉండగలరు? మీదైన ప్రత్యేక వేడుకకు మీరూ ప్రయతిన నంచేయండి మరి.











## చెలిచిట్కా

కరెంటు పోయినప్పుడు ఎక్కువ వెలుగు కావాలంటే వెడల్పయిన గిన్నెలో కొవ్వొత్తిని అంటించి నిలబెట్టిన తర్వాత నీళ్ళు పోయండి. ఆ గిన్నెను అద్దం దగ్గర ఉంచండి.

# ఎదగాలంటే తగ్గాల్సిందే..



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న** : నా భర్త ప్రవర్తనతో విసికి పోతున్నాను. పదేళ్ళ వివాహ బంధం భరించలేని బాధను మిగిల్చింది. ఆయనకు ప్రేమ, ఆత్మీయత, అనుబంధం అంటే అర్థం తెలియదు. క్షణ క్షణం చిరాకు,విసుగు ప్రదర్శిస్తుం టారు. భార్య కంటే మందు బలేపసందు అన్నట్టు ప్రవర్తి స్తుంటారు. తన సుఖం, విలాసాలకు బాగా ఖర్చు చేస్తారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారన్న స్పృహ ఆయనలో కొద్దిగా కూడా కనిపించదు. మాటలు ప్రారంభిస్తే పోట్లాట వరకు లాగుతారు. పట్టించుకోవడం మానేస్తే గిరి జగడమాడతారు. ఒకటి అంటే తక్కువ, రెండంటే ఎక్కువ అన్నట్టు ఉంటారు. ఆయనకు నా బాధలు పట్టవు. ఆవేదన ఎక్కదు. విడాకులు తీసుకుందామంటే పరువు పోతుందన్న భయం వెంటాడుతోంది. అలాగే పిల్లల పరిస్థితి తల్చుకుంటే ఆందోళన కలుగుతున్నది ఆయనతో కలిసి ఉండలేను, విడిపోతే సమాజంలో బ్రతకలేను. నా సమస్యలు అమ్మ, నాన్నకు చెపితే సంసారం అన్నాక ఇవన్నీ తప్పవు అంటున్నారు. మనసు దృఢం చేసుకుని, పిల్లల కోసం భరించక తప్పదని హితవు చెపుతున్నారు. చదువు, ఉద్యోగం, వ్యక్తిత్వం ఉన్న నేను వివాహ బంధానికి బందీగా బ్రతకవలసి వస్తున్నది. పెళ్ళి అంటే నూరేళ్ళ పంట అంటారు.నా విషయాంలో అదొక తంట, మానసిక మంట అనిపిస్తోంది. నేను నా భర్త ఇద్దరం ఉన్నత విద్యావంతులం. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాము. చేతి నిండా డబ్బు ఉంది. ఇద్దరికి కలిపి లక్షల్లో జీతం వస్తోంది. పెద్ద ఇల్లు ఖరీదైన కారు ఉన్నాయి అయితే సుఖము, శాంతి మాత్రం లేదు. ఆయనను మార్చడానికి చాల ప్రయత్నం చేశాను. అయితే ఆయన అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడో అన్నవి, జరిగినవి మనసులో పెట్టుకుని అనవసరంగా రచ్చ చేస్తారు. ఏది చెప్పినా హేళనగా మాట్లాడుతారు. రోజు ఆఫీసు కాగానే మిత్రులతో కలిసి జల్సాలు చేస్తారు. తాగి తందనాలు ఆడుతారు. భార్యాపిల్లలు ఉన్నారన్న ధ్యాసే ఉండదు. నేను ఇంత చదువుకుని,ఆయనతో సమానంగా జీతం తీసుకుంటున్నా ఇంటికి పరిమితం అవుతున్నాను. ఆఫీసులో ఒత్తిడి ఇంటిలో ఒంటరితనం వల్ల జీవితం పట్ల విరక్తి వస్తోంది. నా వయస్సు 37 సంవత్సరాలు. మావారికి 40 ఏళ్ళు. పెళ్ళయి పదేళ్ళు అయ్యాయి.పెద్ద బాబుకు ఎనిమిదేళ్ళు,పాపకు ఆరేళ్ళు, మా పిల్లలు ఇద్దరు కూడ తండ్రి ప్రేమకు నోచుకోవడం లేదు. ఇంటికి రాగానే తిన్నామా, తొంగున్నామా అన్నట్టు ఉంటారు. పిల్లలు దగ్గరికి వెళ్లినా ప్రేమగా చేరదీయడు. ఒక్కోసారి కసురుకుంటారు. పిల్లల ముందే నన్ను బూతులు తిడతారు. ఈ నేపథ్యంలో నేను ప్రశాంతంగా నబతకాలి అంటే ఏమి చేయాలి. ఆయనను మార్చుకోవడం సాధ్యమా? పిల్లలను ఎలా పెంచాలి అన్న విషయంలో మార్గ దర్శనం చేయండి.

– ఒక సోదరి, అమెరికా.



**జవాబు** : అమ్మా మీ ఆవేదన అర్థం అయ్యింది. మీరూ ఉద్యోగం కోసం అమెరికాలో ఉన్నప్పటికి తెలుగు వారే అన్న విషయం స్పష్టం అయింది. మీరు ఇక్కడి పల్లెలోనే పుట్టి పెరిగి ఉంటారని భావిస్తాను. పల్లెల్లో చాలా సామెతలు ప్రచారంలో ఉన్నాయి. అందులో కుండ చూడకపోయినా కుండలో పాలను చూడాలి అంటారు. అంటే కుండ మట్టిది అయినా మసిగట్టి మాసిపోయినా అందులోకి పాలు శ్రేష్టమైనదే కదా అన్నది భావన. అలాగే భర్త కుండలాంటి వాడైనపుడు అనుబంధం, వ్యవస్థ పిల్లలు లాంటి పాలను చూసి ఆస్వాదించాలి. కుండ మట్టిది అయితే ఆ మట్టిని మార్చలేము. అయితే దానిపైన లోపల మరకల్ని శుభ్రం చేయడం సాధ్యమేకదా! అలాగే మీ భర్త పుట్టుకతో వచ్చిన కొన్ని లక్షణాలను మార్చలేక పోయినా ప్రవర్తనను మార్చడం వీలవుతుంది. మీకు ఒక ఉదాహణ చెపుతాను. పాలు ఇచ్చే ఆవుల్లో కొన్ని పొడుస్తుంటాయి. ఆవు పొడుస్తుందని ఎవరూ పాలుపితకడం మానరు. దానిని పిచ్చుగడ్డి వేసి, తవుడు పెట్టి మచ్చిక చేసుకుంటారు. అవసరం అయితే కొమ్ములను కొంటానికి కట్టిపెడుతారు. దూడను వదిలి పొదుగులో పాలు వచ్చేవరకు తాగిస్తారు. తరువాత దూడను ప్రక్కకు తీసి పాలు పితుకుతారు. ఈ సూత్రాలు దాంపత్య జీవితానికి కూడ సరిపోతాయి. భార్యా భర్తల అనుబంధంలో చాల జాగ్రత్తలు, మెళుకువలు పాటించాలి. మీరు ఉద్యోగం చేస్తున్న సంస్థలో కమ్యూనికేషన్ స్కిల్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్, గ్రూపు డైనమిక్, ఒత్తిళ్ళ నిర్వహన లాంటి అంశాలపై శిక్షణ ఇస్తుంటారు. ఉద్యోగులు కూడ వాటిని పాటిస్తుంటారు. కొన్ని సేవా రంగాలలో కస్టమర్‌లే దేవుళ్ళు అంటుంటారు. కస్టమర్ రిలేషన్స్‌పై శిక్షణ కూడా ఇస్తుంటారు. మీ సంస్థలో నేర్చుకున్న నైపుణ్యాలను ఇంటిలో అమలు చేయడం ప్రారంభించండి.మీ భర్త బయట వెదుక్కునే సంతోషాన్ని ఇంటిలో అందించే ప్రయత్నం చేయండి. ఆయన ముందు ఓడిపోయి భర్తను గెలవండి. అంటే ఆయనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి, ఆయన మాటలకు విలువ ఇచ్చి ఆయన మనసు గెలవండి. ఆ తరువాత ఆయన మీకు పిల్లల ప్రేమకు బందీ అవుతారు. వీలైతే ఒకసారి మీరు ఇద్దరూ కలిసి ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకోండి.

వ్యధ

# సాయి-శ్రామికుడు



ఆధ్యాత్మికం



మే 1 శ్రామిక దినంగా పరిగణిస్తారు ప్రజలు. సాయిబాబా అందరి అంతరాత్మ అయినా భౌతికంగా శ్రామికునిగానే కనిపించాడు. అదీబాలకార్మికునిగానే. ఒకసారి ఒక నా చిన్నతనంలో కడుము చుట్టూ రుమాలు చుట్టుకుని నబతకటానికి ఏదైనా వృత్తి చేయాలని బయలుదేరాను. నడుస్తూ, నడుసూనబీడ్‌గాం అనే ఊరు చేరుకుని విశ్రమించాడు. మా ఫకీరు వింత సంకల్పాన్ని చూచి నాకు ఆనందం కలిగింది. నాకు అక్కడ జరీ పని దొరికింది. విశ్రాంతి లేకుండా నేను బాగా కష్టపడ్డాను. నా శ్రమ ఫలించింది అంటారు సాయి. ఎవరైనా శ్రమించ వలసినదే. ఆ శ్రమలో మనసు పెడితే ఎంతో ప్రయోజనం కనిపిస్తుంది. సాయియే మరల అంటారు. నా కంటే ముందుగా ఉన్న వారు తెలివైన వారని పేరు పొందారు. నలుగురు బాలురు పని చేశారు. ఒకడు యాభై రూపాయల పని చేస్తే, రెండవ వాడు వంద, మూడవ వాడు వందా యాభై. అతనిది అందరిది కలిపిన దానికంటే రెండింతులు. నా చాతుర్యాన్ని చూచి యజమాని చాలా ఆనందించాడు. అతనిపై ఎక్కువ ప్రేమతో మిగతా వారికంటే అధికంగా నన్ను అభిమానించాడు.

నాకు దుస్తులు ఇచ్చాడు.తలకు పాగా, శరీరంపై కప్పుకొనుటకు శాలువ ఇచ్చాడు . ఏదో గానుగెద్దు లాగ శ్రమించటం కాదు. చాతుర్యంతో పని చేయాలని, అప్పుడేప్రతిభ బయట పడుతుందని సాయి సూచన. ఇదిబీడ్‌గాం గాథ. సాయిబాబా బంతి, జువ్వి మొదలైన మొక్కలను తెచ్చి బంజరు భూమిలోస్వహస్తాలతో నాటి,అక్కడొక ఉద్యాన వనాన్ని ఏర్పరచారు. సాయి తోటమాలియే. శ్రామికుడదే. ద్వారకామాయి వద్ద గోడను కట్టిన శ్రమజీవి. నగ్రామస్తులతో కలసి బావిని త్రవ్విన నక్రియాశీలుడు. నిచ్చెన తెచ్చిన వ్యక్తికి రెండు రూపాయల నిచ్చుటయే గాక, అతనికి సంతాన ప్రాప్తి కలిగించెను కష్టానికి మించిన ప్రతిఫలాన్ని ఇచ్చాడు సాయి. సాయి కూడా తన భక్తులకు శ్రమకు ఖరీదు కట్టకుండా ఉదారంగా ఇవ్వమని చెప్పాడు. శ్రమించుదుము గాక! శ్రమయేవ జయతే!!

- యం.పి.సాయినాథ్




# మూడో టెస్టుకు టీమిండియా రెడీ!

## కొందరిపై వేటు మరికొందరికి చోటు!

**రాజ్‌కోట్:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా మూడో టెస్టుకు సిద్ధం అవుతోంది. పది రోజుల రెస్ట్ తర్వాత గురువారం నుంచి రాజ్‌కోట్‌లో మూడో టెస్టుప్రారంభం అవుతోంది. వైజాగ్ గెలుపు పట్టునే రాజ్‌కోట్‌లోచూపించాలని భారత్ జట్టుచూస్తుంటే ఆతిథ్యజట్టును ఎలాగైనా ఓడించే లక్ష్యంతో ఇంగ్లండ్ జట్టుప్రాక్టీస్‌లో తలమునకలయింది. చివరి మూడు టెస్టులకు కోహ్లీ, అయ్యర్‌లు దూరం కాగా మూడో టెస్టునుంచి రాహుల్ తప్పుకున్నాడు. దాంతో టీమిండియా యువక్రికెటర్లతోనే బరిలోకి దిగుతోంది. రాహుల్‌స్థానంలో దేవ్‌దత్ పడిక్కల్ వచ్చాడు. రోహిత్‌శర్మ ఒక్కడికే 56 టెస్టులు అనుభవం ఉంటే శుభ్‌మన్‌గిల్ 22 టెస్టులు ఆడాడు. ఇతర బ్యాటర్లు ఎవ్వరూ పది మ్యాచ్‌లుకూడా ఆడలేదు. రాజ్‌కోట్‌పిచ్ పూర్తిగా ఫ్లాట్‌గా ఉన్న నేపథ్యంలోపరుగులు ఎక్కువ ఛాన్స్ ఉంది. మూడోరోజునుంచే టర్నింగ్ వస్తుంది. పేసర్లు రివర్స్‌స్వింగ్‌పై ఆధారపడాలి. రోహిత్, జైస్వాల్‌లు ఓపెనర్లుగా బరిలోకి వస్తుంటే గిల్‌మూడోస్థానంలో బ్యాటింగ్‌కు వస్తాడు. నాలుగోస్థానంలో రజత్‌పటీదార్, ఐదోస్థానంలో సర్ఫరాజ్‌ఖాన్‌లు అరంగేట్రంచేస్తారు. ఆరోస్థానంలో యువ వికెట్‌కీపర్ ధృవ్‌జురేల్ ఆరంగేట్రంచేస్తాడు. తొలిరెండు టెస్టుల్లో కెఎస్‌భరత్ విఫలం కావడంతో ఆతనిపై వేటు పడే ఛాన్స్ లేకపోలేదు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా, ఎనిమిదోస్థానంలో అశ్విన్ ఆడతారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్‌ను ఆడిస్తారా అక్షర్‌పటేల్‌ను కొనసాగిస్తారా అన్నదిచూడాలి. ఆకాశ్‌దీప్‌ను ఆడించాలనుకుంటే సిరాజ్ బెంచ్‌కేపరిమితం అవుతాడు. అదేజరిగితే రాజ్‌కోట్ మ్యాచ్‌లో ముగ్గురు ప్లేయర్లు అంతర్జాతీయ టెస్ట్‌క్రికెట్‌లోకి అరంగేట్రంచేయనున్నారు. భారత తుదిజట్టు అంచనాపరంగాచూస్తే రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్,కెఎల్‌రాహుల్; రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, అక్షర్‌పటేల్, కెఎస్‌భరత్; ధ్రువ్‌జురెల్, రవీంద్రజడేజా, కుల్దీప్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్‌లు ఉంటారని అంచనా.

# ఐపిఎల్ 2024లో అన్ని మ్యాచ్‌లు భారత్‌లోనే!




**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 17వ ఎడిషన్‌కు సంబంధించి తాజా అప్‌డేట్ వెల్లడి అయింది. కొత్తసీజన్‌లో మ్యాచ్‌లన్నీ భారత్‌లోనే జరుగుతాయని సార్వత్రిక ఎన్నికల తేదీలు ఖరారు అయిన వెంటనే షెడ్యూలు విడుదలవుతుందని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌సింగ్ ధుమాల్ వెల్లడించారన్న ప్రచారం తెరపైకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొత్త ఐపిఎల్‌సీజన్‌మ్యాచ్‌లన్నీ ఇతర దేశాల్లోనే నిర్వహిస్తారన్న ప్రచారం ఉన్నవేళ లీగ్‌ఛైర్మన్ హామీ ఇచ్చారన్న వార్తలు క్రికెట్ అభిమానులకు ఎంతో సంతోషం కలిగిస్తోంది. భారత్‌లో ఎన్నికలు మార్చినెలాఖరుకానీ ఏప్రిల్ తొలిభాగంలోకానీ ఉంటాయి. ఈమధ్య తేదీలను ఐపిఎల్ 2024 ప్రారంభ తేదీగా ఫ్యాన్స్ అంచనావేస్తున్నారు. దేశంలో ప్రముఖ వార్తాసంస్థక థనంమేరకు ఐపిఎల్‌మార్చి 26న ప్రారంభం అయి మే26న ముగుస్తుందని తెలుస్తోంది. ఓపక్క టెస్టుసిరీస్ జరుగుతున్నా అన్ని ఐపిఎల్‌ఫ్రాంచైజీలు ఇప్పటికే సన్నాహకాలు ప్రారంభించేసాయి. ట్రైనింగ్ క్యాంప్‌లు నిర్వహించి టెస్టుజట్టులో లేని ఆటగాళ్లతోప్రాక్టీస్ సెషన్స్ కొనసాగిస్తున్నారు. హార్థిక్ పాండానయ, ఇషాన్‌కిషన్‌లాంటి ఐపిఎల్ స్టార్లుప్రాక్టీస్ సెషన్స్‌లో నిమగ్నమయి ఉన్నారు.




# మూడో టెస్టుకు మార్పులు చేర్పులతో ఇంగ్లండ్ టీమ్!

**రాజ్‌కోట్:** మూడో టెస్టుకు టీమిండియా సిద్ధం అవుతుంటే అందుకు పోటీగా ఇంగ్లండ్ జట్టుకూడా మార్పులు చేర్పులతో సిద్ధం అవుతోంది. గడచిన రెండుటెస్టుల్లోను ఒక్కరోజు ముందు మాత్రమే జట్టునుప్రకటించిన ఇంగ్లండ్ ఈసారి కూడా అదే విధంగా వెల్లడించింది. మూడో టెస్టులో ఇంగ్లండ్‌కీలక మార్పులుచేసింది. ఇదనదరు పేసర్లు ఆండర్సన్, మార్క్‌వుడ్‌లు జట్టులోకి వచ్చారు. తొలిరెండుటెస్టుల్లో ఒక్కపేసర్‌తోనే ఇంగ్లండ్ బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. ఉప్పల్‌టెస్టులో మార్క్‌వుడ్, వైజాగ్ టెస్టులో ఆండర్సన్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇపుడు మూడో టెస్టులో షోయబ్‌బషీర్‌స్థానంలో మార్క్‌వుడ్ వచ్చాడు. వీసా సమస్యలున్నా యువ స్పిన్నర్ రెహాన్ అహ్మాద్ తనస్థానం నిలుపుకున్నాడు. ఇక టామ్ హార్ట్‌లీతోపాటు జోరూట్ స్పిన్ బౌలర్లుగా వస్తున్నారు. రాజ్‌కోట్ టెస్టుతోనే ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కు వందవ టెస్టుమ్యాచ్ అవుతోంది. మూడో టెస్టులో విక్టరీ సాధించి దూసుకెళ్లాలని రెండుజట్లు భావిస్తున్నాయి. ఇంగ్లండ్ తుదిజట్టులో జాక్‌క్రాలే, బెన్‌డకెట్, ఓలీపోప్, జోరూట్, జానీ బెయిర్‌స్టో, బెన్‌స్టోక్స్, పెన్‌ఫోక్స్ రెహాన్‌అహ్మద్, టామ్ హర్ట్‌లీ, మార్క్‌వుడ్, జేమ్స్ ఆండర్సన్‌లున్నారు.

# ముగింపుదశకు చేరిన ఐఎల్‌టి20!

## ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించినమూడు జట్లు




**అబూదాబి:** నెలరోజులుగా యుఎఇ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ లీగ్ టి20 ముగింపుదశకు చేరింది. దుబాయ్‌కేపిటల్స్, అబూదాబి నైట్‌రైడర్స్‌తో జరిగినమ్యాచ్‌తో లీగ్‌దశ ముగిసింది. ఈ టోర్నీలో ఇంకా మూడు మ్యాచ్‌లు మాత్రమే మిగిలాయి. పాయింట్లపట్టికలో తొలి మూడు స్థానాల్లో ఉన్న ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్‌జెయింట్స్, దుబాయ్‌కేపిటల్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. నాకౌట్ దశలో భాగంగా ముంబయి ఎమిరేట్స్, గల్ఫ్ జెయింట్స్‌తో తలపడుతున్నది. రెండుజట్లమధ్య విజేత నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తే ఓడిన జట్టుతో దుబాయ్‌కేపిటల్స్ జట్టు రెండో క్వాలిఫయర్‌మ్యాచ్ ఆడుతుంది. గత ఏడాదే షురూ అయినీ లీగ్‌లో గల్ఫ్‌జెయింట్స్ జట్టు ఫైనల్‌లో డిసర్ట్ వైపర్స్‌ను ఓడించి ట్రోఫీని సాధించింది. ఈసీజన్‌లో డిసర్ట్ వైఫర్స్ ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కాలేదు. ప్రస్తుతం నాలుగుజట్లుకూడా భారత వ్యాపారూలవే. ముంబయి ఎమిరేట్స్ ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీదికాగా గౌతమ్ ఆదానికి చెందిన గల్ఫ్‌జెయింట్స్, ఢిల్లీకేపిటల్స్‌కు చెందిన దుబాయ్ కేపిటల్స్ జట్లు క్వాలిఫై అయ్యాయి. కొద్దిరోజులక్రితమే దక్షిణాఫ్రికా వేదికగా ఎస్ఎ20 ముగిస్తే మరో మూడురోజుల్లో ఐఎల్‌టి20 ముగుస్తుంది. ఆతర్వాత పాక్ వేదికగా ఫిబ్రవరి 17 నుంచి పాకిస్థాన్‌సూపర్‌లీగ్ ఆరంభించాలతి. మార్చి మాసాంతంలో ఐపిఎల్ ప్రారంభం అవుతుంది.

# వన్డేఫార్మాట్ ఆల్‌రౌండర్‌గా మహ్మద్ నబీ నంబర్‌వన్!

## రికార్డులుప్రకటించిన ఐసిసి

**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి కొత్తగాప్రకటించిన ర్యాంకుల్లో అఫ్ఘనిస్తాన్




స్టార్ ఆటగాడు మహ్మద్‌నబీ రికార్డు సాధించాడు. సుమారు 1739 రోజులపాటు టాప్ ర్యాంక్‌లో ఉన్న షకిబ్ ఆల్ హసన్‌ను అధిగమించి నబీ టాప్‌లోకి వచ్చాడు. వన్డే ఫార్మాట్‌ఆల్‌రౌండర్ల జాబితాలో నబీ నంబవర్‌వన్‌కు వచ్చాడు. శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో నబీ సెంచరీ సాధించాడు. పెద్ద వయసులో అగ్రస్థానం దక్కించుకున్న ఆటగాడిగాను రికార్డుసాధించాడు. ప్రస్తుతం నబీ 39 ఏళ్ల 43రోజుల వయసులో టాప్ ర్యాంక్‌ను సొంతంచేసుకున్నాడు. అంతకుముందు 2015లో తిలకరత్నె దిల్షాన్ 38 ఏళ్ల ఎనిమిదినెలలుపేరిట ఈరికార్డు ఉంది. గతంలో ఆఫ్ఘన్ ప్లేయర్లురషీద్ ఖాన్, ముజీబ్‌రహ్మాన్‌లుకూడా ఐసిసి ర్యాంకుల్లో అగ్రస్థానం సాధించినవారే. బౌలర్ల పరంగా కేశవ్‌మహరాజ్ 716తో అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున మహ్మద్‌షిరాజ్ 678, జస్‌ప్రీత్‌బుమ్రా 665,నాలుగైదు స్థానాల్లో ఉన్నారు. వన్డే బ్యాటర్ల విభాగంలో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజామ్ 824 టాప్‌ర్యాంక్‌లో ఉన్నాడు. శుభ్‌మన్‌గిల్ 801, విరాట్‌కోహ్లీ 768, రోహిత్‌శర్మ 746 పాయింట్లతో వరుసగా తర్వాతస్థానాల్లో నిలిచారు. టెస్టు బ్యాటింగ్ ర్యాంకుల్లో భారత్ నుంచి విరాట్‌కోహ్లీ 760మాత్రమే టాప్ టెన్‌లో ఉన్నాడు. ప్రస్తుతం ఏడోర్యాంకులో నిలిచాడు.

బౌలింగ్ జాబితాలో జస్‌ప్రీత్ బుమ్రా 881, అగ్రస్థానంలో ఉంటేఆల్‌రౌం డర్ల పరంగా భారత స్పిన్ ద్వయం రవీం ద్రజడేజా 416, రవిచంద్రన్ అశ్విన్326 పాయిం ట్లతో తొలిరెండు ర్యాంకుల్లో ఉన్నారు.

# రంజీ ఆడితేనే ఐపిఎల్, జాతీయ జట్టులోకి..

## కొత్తనిబంధన తెస్తున్న బిసిసిఐ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఐపిఎల్‌లో రాణించి నేరుగా జాతీయ జట్టులోకి యువ క్రికెటర్లు ఎంపికవుతూ దేశవాళీక్రికెట్‌ను పూర్తిగా విస్మరిస్తున్నారన్న వాదనలతో బిసిసిఐ ప్రక్షాళనకు ఉపక్రమించింది. ఇకనుంచి జాతీయ జట్టులోకి రావాలంటే విధిగా దేశవాళీ రంజీ క్రికెట్ ఆడాల్సిందేనన్న నిబంధనను విధించింది. టీమిండియానుంచి పలు కారణాలవల్ల సిరీస్‌లనుంచి తప్పుకుంటున్న ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టులోకి రావాలన్నా విధిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బిసిసిఐ నిర్ణయించింది. ఐపిఎల్‌లో రాణించి జాతీయ జట్టులోచోటు సాధించిన కొందరు యువ ప్లేయర్లు దేశవాళీక్రికెట్‌ను పక్కనపెడుతున్ననేపథ్యంలో బిసిసిఐ ఈమేరకు నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్‌తో పేరుతెచ్చుకనిభారత్ జట్టులో చోటు దక్కించుకుని చెలరేగుతున్న క్రికెటర్లు కూడా ఉన్నారు. జస్‌ప్రీత్‌బుమ్రా, హార్థిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ వీరంతా ఈ కోవలోకి వసానతరు. ఇటీవలికాలంలో రింకూసింగ్, దేవదత్ పడిక్కల్ వంటి ప్లేయర్లుసైతం



ఐపిఎల్‌నుంచి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఇకపై రంజీ టోర్నీలు ఆడితేనే ఐపిఎల్‌లోకి కూడా ఛాన్స్ ఇస్తారన్న నిబంధన కూడా అమలుకువస్తోంది. ఈ కొత్తనిబంధన అమలుకువస్తే విధిగా ఇక క్రికెటర్లు రంజీ టోర్నీలు ఆడి ఆ తర్వాత ఐపిఎల్‌కువెళ్లాల్సి ఉంటుంది. ఐపిఎల్, టీమిండియా తరపున ఆడుతూ ఖాళీ ఉన్నా దేశవాళీ టోర్నీలు ఆడకుండా ఉన్న క్రికెటర్లపై చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది. జాతీయ జట్టులోని ఆటగాళ్ళు, గాయాలబారినపడినవారుమినహా ఇతర ప్లేయర్లుకనీసం ఒక సీజన్‌లో మూడు,నాలుగు మ్యాచ్‌లు ఆడాల్న రూల్ తెస్తోంది. ఈ రూల్‌పాటించకపోతే ఐపిఎల్‌లోకూడా ఆడకుండా చర్యలకు బిసిసిఐ సిద్ధం అవుతోంది.



**SHOWROOMS: TELANGANA: HYDERABAD:** RENAULT Banjara Hills Mob: +91 7428892716, RENAULT Begumpet Mob: +91 9311733972, RENAULT Gachibowli Mob: +91 9289220863, RENAULT Hitech City Mob: +91 9311733970, RENAULT Kukatpally Mob: +91 7067322620, RENAULT LB Nagar Mob: +91 9311700671. **SIDDIPET:** RENAULT Siddipet Mob: +91 8527235114. **VIKARABAD:** RENAULT Vikarabad Mob: +91 9311733961. **ZAHIRABAD:** RENAULT Zahirabad Mob: +91 9311733977.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.